జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

లడఖ్‌కు త్వరలోనే ప్రత్యేక హోదా..

ఆర్టికల్ 371 సవరణకు కేంద్రం మొగ్గ

గత నాలుగేళ్లుగా లడఖ్ ప్రజలు చేస్తున్న డిమాండ్ నెరవేరే సూచనలు కనిపిస్తున్నాయి. లడఖ్ ప్రాంతానికి ఆర్టికల్ 371 కింద రాజ్యాంగ పరిరక్షణలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. అలాగే హిమాలయ ప్రాంతమైన లడఖ్ పాలన కోసం భారతదేశంలోనే మొదటిసారిగా 'సూయా జెనెరిస్' నమూనాలో ఒక ఎన్నికైన పాలక మండలిని ఏర్పాటు

మిగతా 2లో..

ఎబోలా కట్టడికి డబ్ల్యూహెచ్ఓ చారిత్రక నిర్ణయం..

క్లినికల్ ట్రయల్స్‌లో భారత్‌కు చెందిన వ్యాక్సిన్‌కు చోటు!

న్యూఢిల్లీ, నవంబర్ 06(ప్రజాజ్యోతి): ప్రపంచ దేశాలను వణికిస్తున్న ప్రాణాంతక ఎబోలా వైరస్‌ను అణచివేయడంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక కీలకమైన ముందడుగు వేసింది. డెమోక్రటిక్ రిపబ్లిక్

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 07 నవంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 251 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: ద్వాదశి - 10:32:13 వరకు నక్షత్రంహస్త - 28:43:33 వరకు కరణంతైతిల - 10:32:13 వరకు, గర - 22:38:01 వరకు పక్షంకృష్ణ యోగంవిష్కుమ్భ - 28:09:16 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



వరల్డ్ ఏఐ అప్లికేషన్ క్యాపిటల్‌గా ఇండియా

సెమీకండక్టర్ రంగంలో మరో ముందడుగు

వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

సెమికాన్ 2.0 పోర్టల్ ప్రారంభించిన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 06(ప్రజాజ్యోతి): భారతదేశాన్ని గ్లోబల్ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద రూ.1,27,500 కోట్ల భారీ బడ్జెట్‌తో కేంద్ర కేబినెట్ ఆమోదించిన సెమికాన్ 2.0 వెబ్ అప్లికేషన్ పోర్టల్‌ను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. దీంతో పాటు ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ స్కీమ్ కింద రూ.7,503 కోట్ల పెట్టుబడులతో కూడిన మరో 12 ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. గత కొన్నేళ్లలోనే ఇండియా సెమీకండక్టర్ మిషన్

మిగతా 2లో..

ఓటర్ల జాబితాలో పేరు రాని వారికి మరో ఛాన్స్

కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం..

ఏడు రాష్ట్రాలకే వర్తింపు చేస్తూ ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ, నవంబర్ 06(ప్రజాజ్యోతి):

ఓటర్ల జాబితాల నుంచి కోట్ల మంది పేర్లను తొలగించారనే తీవ్ర ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు కోల్పోయిన వారికి మరో అవకాశం కల్పించింది. ఎస్ఐఆర్‌లో భాగంగా గైర్హాజరు, ఇల్లు మారినవారు, మరణించినవారు, డూప్లికేట్ కేటగిరీల కింద గుర్తించిన వారికి అలాగే ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసినప్పటికీ తిరిగి సమర్పించని కారణంగా ముసాయిదా జాబితాలో పేర్లు కోల్పోయిన ఓటర్లకు తమ పేర్లను

మిగతా 12లో..



దినదిన గండమే..

రోజురోజుకు ఎల్‌నినో మరింత తీవ్రం

అడుగంటుతున్న భూగర్భ జలాలు

- **వ్యవసాయ ఉత్పాదకతపై ప్రభావం**
- **అన్నదాత సహా అందరికీ ముప్పే!**
- **రోజురోజుకీ పెరుగుతున్న ఆహార ధరలు**
- **ద్రవ్యోల్బణంపై తీవ్ర ప్రభావం..!?**
- **క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయనంలో వెల్లడి**
- **అడుగంటుతున్న భూగర్భ జలాలు..**
- **తాగునీటి లభ్యతపై తీవ్ర ఆందోళన!**
- **పెరిగిన వాటర్ ట్యాంకర్ల డిమాండ్**

రోజురోజుకు ఎల్‌నినో మరింత తీవ్రంగా మారుతోంది. ఇది వ్యవసాయ ఉత్పాదకతపై గణనీయంగా ప్రభావం చూపుతోందని క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయనం నివేదించింది. ఎల్ నినో ప్రభావంతో సంభవించిన వాతావరణ మార్పులు, నీటి ఎద్దడి, పర్యావరణ క్షీణత, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులతో సహా దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూ ఈ సంస్థ ఓ శ్వేతపత్రాన్ని విడుదల చేసింది.ఎల్‌నినో ప్రభావంతో వచ్చిన వాతావరణ మార్పులు రైతుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని క్లైమేట్ ట్రెండ్స్ తన శ్వేతపత్రంలో పేర్కొంది.

హైదరాబాద్, నవంబర్ 06(ప్రజాజ్యోతి): రోజురోజుకు ఎల్‌నినో మరింత తీవ్రంగా మారుతోంది. ఇది వ్యవసాయ ఉత్పాదకతపై గణనీయంగా ప్రభావం చూపుతోందని క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయనం నివేదించింది. ఎల్‌నినో ప్రభావంతో సంభవించిన వాతావరణ మార్పులు, నీటి ఎద్దడి, పర్యావరణ క్షీణత, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులతో సహా దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూ ఈ సంస్థ ఓ శ్వేతపత్రాన్ని విడుదల చేసింది.ఎల్‌నినో ప్రభావంతో వచ్చిన వాతావరణ మార్పులు రైతుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని క్లైమేట్ ట్రెండ్స్ తన శ్వేతపత్రంలో పేర్కొంది. ఆహార ధరలు పెరుగుతున్నాయని తెలిపింది. క్రమంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయంది. ఈ కరవు ప్రభావం ఇప్పుడు పట్టణాలపైనా కనిపిస్తోందని వెల్లడించింది. వాతావరణ మార్పులతో పొలం నుంచి మార్కెట్ దాకా ఉన్న పంట వ్యవస్థ అస్తవ్యస్తమైనట్లు పేర్కొంది. ఇది వ్యవసాయ రంగానికి మాత్రమే పరిమితం కాకుండా ఆహార ధరలు, గృహ బడ్జెట్లు , ద్రవ్యోల్బణంపై తీవ్ర ప్రభావం చూపునుందని క్లైమేట్ ట్రెండ్స్ హెచ్చరించింది.

మిగతా 2లో..

అంబిస్ మొబైల్ ఫేస్ సెర్చ్ టూల్

సీఐడీ చేతికి చిక్కిన సరికొత్త అస్త్రం

అత్యాధునిక టెక్నాలజీ వినియోగం

నేర ఛేదనలో కీలకం కానున్న టూల్

హైదరాబాద్, నవంబర్ 06(ప్రజాజ్యోతి): అత్యాధునిక టెక్నాలజీ వినియోగంలో ముందుంటున్న తెలంగాణ పోలీసుల చేతిలో మరో అధునాతన నేర పరిశోధన అస్త్రం వచ్చి చేరింది. ఫేస్ రికగ్నిషన్‌లో కీలకమైన అంబిస్ మొబైల్ ఫేస్ సెర్చ్ టూల్‌ను తాజాగా సమకూర్చుకున్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే దర్యాప్తు అధికారులు ఈ సెర్చ్‌టూల్‌ను వినియోగించే సదుపాయం గురువారం నుంచి అందుబాటులోకి వచ్చింది.పాత నేరస్థులు, అనుమానితుల గుర్తింపులో ఈ అంబిస్ మొబైల్ ఫేస్ సెర్చ్ టూల్ కీలకం కానుంది. ఉదాహరణకు జన సమర్థం ఎక్కువగా ఉండే ప్రాంతంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండటం అక్కడే ఉన్న ఓ పోలీస్ అధికారి కంటపడింది. అతడు కరడుగట్టిన పాత నేరస్థుడనే అనుమానంతో

మిగతా 2లో..

హైదరాబాద్ లో 'భారత్ సమ్మిట్'..

మరో అంతర్జాతీయ సదస్సుకు సన్నద్ధం

100 దేశాల నుంచి రానున్న ప్రతినిధులు!

ఈ నెల 12 నుంచి 3 రోజుల పాటు సమ్మిట్

హైదరాబాద్, నవంబర్ 06(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ స్థాయిలో మరో భారీ సదస్సుకు హైదరాబాద్ వేదిక కాబోతోంది. ప్రపంచ దేశాలతో భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేయడం, వివిధ రంగాల్లో అంతర్జాతీయ సహకారాన్ని విస్తరించడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ' భారత్ సమ్మిట్ ' నిర్వహించనున్నారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో

మిగతా 2లో..





4 లేన్ల భారీ స్టీల్ ఆర్ఓబీ

గుల్మోహర్ జంక్షన్ నుంచి బీహెచ్ఈఎల్ వరకు

సుమారు 2 కిలోమీటర్ల మేర ఆర్ఓబీ నిర్మాణం

ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా అధికారుల ప్రణాళిక

హైదరాబాద్ పశ్చిమ ప్రాంత వాసులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించే దిశగా మరో కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నాలుగు లేన్ల స్టీల్ రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మించేందుకు అధికారులు రెడీ అయ్యారు. గుల్మోహర్ జంక్షన్ నుంచి బీహెచ్ఈఎల్ వరకు సుమారు 2 కిలోమీటర్ల పాడవున ఈ బ్రిడ్జిని నిర్మించనున్నారు. జంక్షన్ల అభివృద్ధితో కలిపి ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.308 కోట్లుగా నిర్ణయించారు. ఈ నిర్మాణం పూర్తయితే ఐటీ కారిడార్‌తో పాటు తెల్లాపూర్, నల్లగండ్ల, గచ్చిబౌలి ప్రాంతాల ప్రజలకు భారీ ఊరట లభించనుంది.

హైదరాబాద్, నవంబర్ 06(ప్రజాజ్యోతి): తొలుత లింగంపల్లి రైల్వే ట్రాక్‌పై బౌస్ట్రింగ్ తరహా నిర్మాణాన్ని చేపట్టాలని ప్రతిపాదించారు. అయితే రైల్వే స్టేషన్‌లో భవిష్యత్తులో చేపట్టనున్న రైల్వే ట్రాక్‌ల డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులను దృష్టిలో ఉంచుకుని డిజైన్‌లో మార్పులు చేశారు. రైల్వే అధికారులు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) అధికారుల సంయుక్త పరిశీలన తర్వాత స్టీల్ సూపర్‌స్ట్రక్చర్‌తో ఆర్ఓబీ నిర్మించాలని నిర్ణయించారు. సాధారణ కాంక్రీట్ నిర్మాణంతో పోలిస్తే స్టీల్ నిర్మాణం ద్వారా పనులను వేగంగా పూర్తి చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. అంతేకాకుండా నిర్మాణ సమయంలో రైళ్ల రాకపోకలకు, స్థానిక రహదారులపై

మిగతా 12లో..

యెమెన్‌లోని మార్కెట్‌పై వైమానిక దాడి

20 మంది మృతిచెందినట్లు హూతీలు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 06(ప్రజాజ్యోతి): యెమెన్‌లోని ఒక మార్కెట్‌పై శుక్రవారం వైమానిక దాడి జరిగింది. ఈ ఘటనలో కనీసం 20 మంది మరణించారని హూతీ తిరుగుబాటుదారుల ప్రతినిధి ఒకరు తెలిపారు. హూతీలకు, సౌదీ అరేబియా మధ్య జరిగిన అత్యంత భయంకరమైన దాడుల్లో ఇది ఒకటిగా నిలిచింది. తైజ్ ప్రావిన్స్‌లోని అల్-వజియా ప్రాంతంలో ఈ ఘటన జరిగిందని స్థానిక మీడియా పేర్కొంది. ఈ దాడుల్లో మరో 15 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడులకు సౌదీ అరేబియానే కారణమని హూతీ తిరుగుబాటు వర్గం ఆరోపించింది.

కుప్పకూలిన అమెరికా మార్కెట్లు..

ఏకంగా 6 శాతానికి పైగా పతనం

ఎన్విడియా షేరు 9 శాతానికి పైగా క్షీణత

న్యూఢిల్లీ, నవంబర్ 06(ప్రజాజ్యోతి): అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ పతనం నమోదైంది. కృత్రిమ మేధ (ఏఐ) రంగంపై పెట్టుబడులు, వాటి నుంచి ఆశించిన లాభాలపై ఆందోళనలు మదుపర్లను కలవరపెట్టాయి. దీంతో టెక్నాలజీ కంపెనీల షేర్లు కుప్పకూలాయి. ముఖ్యంగా నాస్‌డాక్ సూచీ భారీగా పడిపోయింది. 2020లో కరోనా

మిగతా 2లో..



సోకులకు నిధులుంటాయి..

తులకు ఇవ్వడానికి ఉండవా రేవంత్ ?

ఎండిపోయిన పంటకు నష్టపరిహారం ఇవ్వాల్సిందే

రైతులు తీవ్రంగా నష్టపోతున్నా పట్టించుకోవట్లేదు

పాజేక్తుల నుండి 60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు..

ప్రభుత్వం తీసుకుంది 18 టీఎంసీలే ఎత్తింది

రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం



హైదరాబాద్, నవంబర్ 06(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్‌రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దేవునిగుట్ట తండా లో ఎండిపోయిన వరి పంట పొలాలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మూసి సుందరికరణ, ఫ్యూచర్ సిటీ, ఫుట్ బాల్ పోకులకి డబ్బులు ఉంటాయి . కానీ రైతులకు ఇవ్వడానికి నిధులు లేవా? రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా అంటూ

మిగతా 12లో..

సంపాదకీయం

భాగ్యనగరాకి సరికొత్త మణిహారం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సరికొత్త హంగులతో ముస్తాబవుతోంది. విమానాశ్రయాలను మించి అత్యాధునిక సౌకర్యాలతో కనీవినీ ఎరుగని రీతిలో రూపుదిద్దుకొంతోంది ఈ స్టేషన్ వచ్చే ఏడాది అందుబాటులోకి వస్తుంది. మొత్తం రూ.715 కోట్లతో ఆధునీకీకరణ పనులు చేపట్టిన రైల్వేలు అధునాతన అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రైల్వేస్టేషన్ నిర్మిస్తున్నారు. ఉన్న స్టేషన్నే మరింత ఆధునీకరణ దిశగా రూపకల్పన చేస్తుండటం గమనార్హం. తెలంగాణ రాజధాని ప్రాంతంలో కీలకమైన సికిందరాబాద్ రైల్వే స్టేషన్ ను ఎన్ఎస్జీ1 (నాన్సబర్బన్ గ్రేడ్ 1) స్టేషన్గా వర్గీకరించారు. రోజుకు సగటున 180 రైళ్లు ఈ స్టేషన్ మీదుగా రాకపోకలు సాగిస్తుండగా, సుమారు 1.5 లక్షల మంది ప్రయాణికులు తమ గమ్యాన్ని చేరుకుంటారు. ఎలివేటర్లు.. ఎస్కలేటర్లు.. ఎయిర్ కాంకోర్స్.. లిఫ్టు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు.. ట్రావెలేటర్లు ఉండే అందమైన ప్రపంచంలోకి అడుగుపెడ్తున్నాం. సికిందరాబాద్ రైల్వే స్టేషన్లో అడుగు పెడితే అనుభూతి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. ఈ ప్రయాణ ప్రాంగణాన్ని పరకాయిస్తే 21వ శతాబ్దపు ఆధునిక ప్రపంచంలో విహరించబోతున్నాం. అందుకే ఇక్కడికి వచ్చామని అనుకోవడం విశేషం. ఓ కాల్పానిక జగత్తులోకి అడుగుపెట్టిన వేళ.. నిజానికిది తెలుగు రాష్ట్రాలకే తలమానికంగా గోచరిస్తుంది. దశాబ్దాల రద్దీ, కిటకిటలాడే ప్లాట్ ఫార్మ్ లు, హడావుడిగా సాగే ప్రయాణాలు.... ఇదీ ఇప్పటివరకు మన మనసుల్లో ముద్రపడిన సికిందరాబాద్ రైల్వే స్టేషన్ ముఖచిత్రం! కానీ, ఆ పాత జ్ఞాపకాల స్థానంలో ఇప్పుడు ఒక అద్భుతమైన ఆధునిక దృశ్యం ఆవిష్కృత మవుతోంది. భారీ వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ నూతన పునరాగమనం ప్రకృతిని సైతం పరవశింపచేస్తోంది. సికిందరాబాద్ స్టేషన్ ను ఒక మామూలు రవాణా కేంద్రం నుంచి అంతర్జాతీయ స్థాయి ఎయిర్ పోర్టును తలపించే మహత్తర రవాణా హబ్ మారుస్తోంది. విశాలమైన ఎయిర్ కాన్కోర్స్, మల్టీలెవల్ పార్కింగ్, స్టేషన్ స్కైవాక్ లు, సరికొత్త టెక్నాలజీతో రూపుదిద్దుకుంటున్న ఈ ఐకానిక్ హబ్, భాగ్యనగర ప్రగతికి సరికొత్త మణిహారంగా నిలవనుంది.దక్షిణ భారతావనికే తలమానికంగా ఉన్న సికిందరాబాద్ రైల్వేస్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో స్టేషన్ను పునర్నిర్మిస్తున్న దక్షిణ మధ్య రైల్వే పనులను వేగవంతం చేసింది. ఈ ఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా చేపట్టిన ఈ భారీ పునర్నిర్మాణ ప్రాజెక్టు పూర్తయితే సికిందరాబాద్ స్టేషన్ నగరంలోనే అత్యాధునిక రవాణా కేంద్రంగా మారనుంది. దేశవ్యాప్తంగా అమృత్ భారత్ పథకం కింద స్టేషన్లను ఆధునికీకరిస్తూ ప్రయాణికుల సౌకర్యాలు, రాకపోకలు, పార్కింగ్, బహుళ రవాణా అనుసంధానానికి ప్రాధాన్యతనిస్తున్నారు. సికిందరాబాద్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు. 2023 ఏప్రిల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ప్రపంచ స్థాయి ప్రయాణికుల సౌకర్యాలతో పాటు స్టేషన్ ను నగరంలోని ఇతర రవాణా వ్యవస్థలతో అనుసంధానించేలా ప్రణాళిక రూపొందించారు. కేంద్రం వెల్లడించిన అమృత్ భారత్ స్టేషన్ పథకం లక్ష్యాల్లో కూడా స్టేషన్కు ఇరువైపులా నగర అనుసంధానం, మెరుగైన స్టేషన్ భవనాలు, వెయిటింగ్ హాళ్లు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, పార్కింగ్, ఎయిర్ కాంకోర్స్ వంటి సదుపాయాలు ఉన్నాయి. అధునాతన నిర్మాణాలతో సికిందరాబాద్ స్టేషన్ అంటే గుర్తొచ్చే ఒకనాటి ఐకానిక్ భవనం ఇక గతకాలపు జ్ఞాపకమే. 2025 ఫిబ్రవరిలో పాత భవనాన్ని తొలగించారు. దాని స్థానంలో జీ+3 అంతస్తులతో ఆధునిక భవనాల నిర్మాణం జరుగుతోంది. ప్లాట్ఫామ్ 1 వైపు ఒక భవనం, ప్లాట్ఫామ్ 10 వైపు మరో భవనం ఏర్పాటు చేస్తున్నారు. ప్లాట్ఫామ్ 10 వైపు నిర్మాణం దాదాపు పూర్తి కాగా, ప్లాట్ఫామ్ 1 వైపు పనులు కొనసాగుతున్నాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సులభంగా చేరుకునేలా కొత్త రాకపోకల వ్యవస్థను ఏర్పాటవుతోంది. రెండు అంతస్తుల్లో ఎయిర్ కాంకోర్స్ ఏర్పాటు స్టేషన్లో అత్యంత కీలకమైన మార్పుల్లో ఎయిర్ కాంకోర్స్ ఒకటి. ప్రయాణికులు స్టేషన్లోకి వచ్చిన తర్వాత వివిధ ప్లాట్ఫారాలకు సులభంగా చేరుకునేలా రెండు అంతస్తుల్లో ఈ కాంకోర్స్ నిర్మిస్తున్నారు. మొదటి అంతస్తులో వేలాది మంది ప్రయాణికులు వేచి ఉండే వెయిటింగ్ హాళ్లు, లాంజ్లు ఏర్పాటు. చేయనున్నారు. రెండో అంతస్తులో ఫుడ్కోర్టులు, కెఫేటీరియాలు, రెస్టారెంట్లు అందుబాటులోకి రానున్నాయి. తద్వారా రైలు కోసం వేచి ఉండే ప్రయాణికులకు ఒకే ప్రాంతంలో సకల సౌకర్యాలు లభించనున్నాయి. సికిందరాబాద్ స్టేషన్లో ప్రయాణికుల రాకపోకలను మరింత క్రమబద్ధీకరించేందుకు విమానాశ్రయతరహాలో అరైవల్, డిపార్చర్ ప్రాంతాలను వేర్వేరుగా ఏర్పాటు చేస్తున్నారు. ప్లాట్ఫామ్ 1, ప్లాట్ఫామ్ 10 వైపులా ప్రత్యేక ప్రవేశ, నిష్క్రమణ ఏర్పాట్లు ఉంటాయి. రద్దీని తగ్గించడం, ప్రయాణికుల కదలికలను సులభతరం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, వృద్ధులు, దివ్యాంగులు, పిల్లలు, సామానుతో ప్రయాణించే వారికి ఇబ్బందులు లేకుండా స్టేషన్లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, రెండు ట్రావెలేటర్లు ఏర్పాటు చేస్తున్నారు. స్టేషన్ ఆధునీకరణలో అందుబాటులోకి వస్తున్న ప్రధాన ప్రయాణికుల సౌకర్యాల్లో ఇవి కీలకంగా మారనున్నాయి. పార్కింగ్కు భారీ ఏర్పాట్లు రద్దీ సమయంలో స్టేషన్ చుట్టుపక్కల ఎదురయ్యే పార్కింగ్ సమస్యకు పరిష్కారంగా రెండు వైపులా ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నారు. ప్లాట్ఫామ్ 10 వైపు భూగర్భ పార్కింగ్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది. 1వ ప్లాట్ఫామ్ వైపు ఆరు అంతస్తుల మల్టీలెవల్ పార్కింగ్ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో సుమారు 600-700 కార్లను నిలిపే వసతి సౌకర్యాల కల్పన జరుగుతోంది. 150 యేళ్ల చరిత్రకు కొత్త అధ్యాయం సికిందరాబాద్ రైల్వేస్టేషన్. సుదీర్ఘ చరిత్ర ఉంది. తొలినాడే 1874లో స్టేషన్ ఏర్పాటైంది. అనంతరం 1948లో నిర్మించిన 'ఐకానిక్ భవనం' దశాబ్దాల పాటు సికిందరాబాద్కు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. ప్రస్తుతం ఆ భవనం స్థానంలో అత్యాధునిక నిర్మాణం రూపుదిద్దుకుంటోంది. నిత్యం సుమారు 200 రైళ్లు, లక్షన్నర మంది ప్రయాణికుల రాకపోకలకు కేంద్రంగా ఉన్న ఈ స్టేషనుకు కొత్త రూపం సంతరించుకుంటే నగర రవాణా వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. మూడేళ్లుగా కొనసాగుతున్న నిర్మాణ పనుల కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, సౌకర్యాల గురించి తెలుసుకుంటూ అబ్బురపడుతున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ప్లాట్ఫారాలకు చేరుకునే దారుల్లో అసౌకర్యం నెలకొంటోంది. అయితే పనులు పూర్తయిన తర్వాత ప్రస్తుతం ఎదురవుతున్న అనేక సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన, సౌకర్యవంత సుఖ ప్రయాణ అనుభవం అందనుంది.

కుప్పకూలిన అమెరికా మార్కెట్లు..

మొదటిపేజీ తరువాయి..

సంక్షోభం తర్వాత ఇంతటి పతనం ఇదే తొలిసారి. అమెరికాలో నెలకొన్న ప్రభావం ఆసియా మార్కెట్లకూ పాకింది. గురువారం ట్రేడింగ్లో నాస్డాక్-100 సూచీ 6 శాతానికి పైగా పతనమైంది. ఎస్అండ్పీ 500 సూచీ 4.4 శాతం నష్టపోయింది. చిప్ కంపెనీల షేర్లను ప్రతిబింబించే ఫిలడెల్ఫియా సెమీకండక్టర్ సూచీ ఏకంగా 12 శాతం పడిపోయింది. డోజోన్స్లోని మొత్తం 30 కంపెనీల షేర్లు నష్టాలతో ముగిశాయి. ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా ఉన్న ఎన్విడియా షేరు 9 శాతానికి పైగా పడిపోయింది. దీంతో ఈ ఏడాది ఇప్పటివరకు ఆ కంపెనీకి వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. ఏఐ రంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్న టెక్నాలజీ సంస్థల భవిష్యత్తుపై మదుపర్లు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. డేటా సెంటర్ల నిర్మాణానికి వందల బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన స్థాయిలో ఆదాయం వస్తుందా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్ల విజయం కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. డేటా సెంటర్ల నిర్మాణం, విద్యుత్ వినియోగంపై కొత్త ప్రభుత్వం కఠిన నిబంధనలు తీసుకురావచ్చని మదుపర్లు భావిస్తున్నారు. దీంతో ఏఐ రంగంలో పెట్టుబడుల వేగం తగ్గే అవకాశం ఉందన్న ఆందోళనలు పెరిగాయి. అమెరికా మార్కెట్ల పతనం ఆసియానూ తాకింది. దక్షిణ కొరియా కోస్పి సూచీ భారీగా పడిపోవడంతో ట్రేడింగ్ను తాత్కాలికంగా నిలిపివేశారు. జపాన్ నిక్కీ కూడా గణనీయంగా నష్టపోయింది. మరోవైపు మదుపర్లు సురక్షిత పెట్టుబడిగా భావించే అమెరికా ప్రభుత్వ బాండ్ల వైపు మొగ్గుచూపారు.

దినదిన గండమే..

మొదటిపేజీ తరువాయి..

ఎల్నినో కారణంగా దేశ ఆహార సరఫరా వ్యవస్థ దెబ్బతిందని, ఇప్పటికే ఆరు రాష్ట్రాలు కరవును ప్రకటించాయని క్లైమేట్ ట్రెండ్స్ నివేదించింది. అయితే ఇతర రాష్ట్రాలను కరవు ప్రభావితం చేయలేదని దీని అర్థం కాదని, అలా ప్రకటిస్తే పెట్టుబడులు రావని వివరించింది. అందుకే కొన్ని రాష్ట్రాలు అధికారికంగా కరవు ప్రకటించడానికి వెనకాడుతున్నాయని తన శ్వేతపత్రంలో పేర్కొంది. ఎల్నినో ప్రభావం వల్ల, భూగర్భ జలాలు రోజురోజుకీ అడుగంటిపోతున్నాయి. కొన్ని చోట్ల, బోర్ల నుంచి నీటిని పొందడంలో ఇళ్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నీటి వినియోగంలో నిర్లక్ష్యం కారణంగా ప్రతిరోజూ వందలాది లీటర్ల నీరు వృథా అవుతోంది. ఇటువంటి విపత్కర పరిస్థితులలో మనం కొంచెం ఆలోచించి ముందుకు సాగితే నీటి వృథాను నివారించే అవకాశం ఉంది. ఇళ్లలో నీటిని ఆదా చేయడానికి నిపుణులు కొన్ని నియమాలను పాటించాలని సూచిస్తున్నారు.చాలా ఇళ్లలో ఆర్వో ప్లాంట్ల నుంచి వచ్చే నీటిని తాగడం అలవాటుగా మారింది. ఒక లీటరు తాగునీటిని అందించడానికి, యంత్రం 3 లీటర్ల నీటిని పంప్ చేస్తుంది. దీనివల్ల తాగడానికి ఉపయోగపడే దానికంటే ఎక్కువ నీరు వృథా అవుతుంది.సూచన: వ్యర్థ నీటిని ఒక బకెట్లో సేకరించాలి. దానిని బట్టలు ఉతకడానికి, ఇల్లు తుడుచుకోవడానికి ఉపయోగించాలి. దీనివల్ల నెలకు వేల లీటర్ల నీరు ఆదా అవుతుంది. వర్షం పడినప్పుడు, ఆ నీటిని సింక్లోకి మళ్లించాలి. దీనివల్ల వేసవిలో బోరుబావులు అడుగంటిపోకుండా ఉంటాయి. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి చేస్తే చాలా బాగుంటుంది.చాలామంది వంటగదిలో కుళాయి కింద కూరగాయలు కడుగుతారు. అలా చేయడం వల్ల ప్రతిసారీ 15-20 లీటర్ల నీరు వృథా అవుతుంది. పళ్లు తోముకునేటప్పుడు లేదా గడ్డం చేసుకునేటప్పుడు కుళాయిని తెరిచి ఉంచవద్దు. దాన్ని మూసివేస్తే, రోజుకు 15 లీటర్ల నీటిని ఆదా చేసినవారవుతారు. సూచన : ఒక బేసిన్లో నీళ్లు తీసుకుని అందులోనే స్నానం చేయాలి. బియ్యం కడిగిన నీటిని పారవేయకుండా మొక్కలకు ఉపయోగించాలి.

మరోవైపు భాగ్యనగరానికి నీటి గండం పొంచి ఉంది. హైదరాబాద్, దాని చుట్టుపక్కల మున్సిపల్ ప్రాంతాల్లో భూగర్భ జల మట్టాలు ప్రమాదకర స్థాయిలో పడిపోతున్నాయి. వర్షాభావ పరిస్థితులు, బోరుబావులపై ఆధారపడటం పెరగడంతో రాబోయే నెలల్లో తాగునీటి లభ్యతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. తెలంగాణ భూగర్భ జల శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, 2026 సెప్టెంబర్, అక్టోబర్ నెలల మధ్య కేవలం ఒక్క నెలలోనే నగరంలో సగటు భూగర్భ జల మట్టం 1.01 మీటర్ల మేర పడిపోయింది. భూగర్భ జల శాఖ అక్టోబర్ నివేదిక ప్రకారం, (గ్రేటర్ హైదరాబాద్ , సైబరాబాద్), మల్కాజ్గిరి కార్పొరేషన్ల పరిధిలో సెప్టెంబర్లో భూమికి 11.58 మీటర్ల లోతులో ఉన్న నీటి మట్టం, అక్టోబర్ నాటికి 12.59 మీటర్లకు పడిపోయింది. గతేడాది అక్టోబర్ 2025లో ఇదే ప్రాంతంలో సగటు నీటి మట్టం కేవలం 5.42 మీటర్ల లోతులోనే ఉండగా, ఈ ఏడాది ఏకంగా 7.17 మీటర్లు పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నగరంలోని 46 మండలాల్లో 107 పీజోమీటర్ల ద్వారా ఈ వివరాలను సేకరించినట్లు 'ది హిందూ' తన కథనంలో పేర్కొంది. నగరంలోని పలు ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. కూకట్పల్లిలో అత్యధికంగా 22.88 మీటర్ల లోతుకు నీటి మట్టం పడిపోగా, శంకర్పల్లిలో 21.81 మీటర్లు, మేడిపల్లిలో 20.31 మీటర్ల లోతులో నమోదైంది. అమీర్పేట, కుత్బుల్లాపూర్, సరూర్నగర్, పటాన్చెరు, ఉప్పల్ వంటి ప్రాంతాల్లోనూ నీటి మట్టాలు 15 మీటర్లకు పైగా లోతుకు చేరాయి. ఈ దుస్థితికి ప్రధాన కారణం వర్షాభావమే. జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు హైదరాబాద్ పట్టణ ప్రాంతంలో సాధారణ వర్షపాతం 729 మి.మీ. కాగా, కేవలం 484 మి.మీ. వర్షం మాత్రమే కురిసింది. ఇది సుమారు 34% లోటు. భూగర్భ జలాలు అడుగంటడంతో ప్రజలు వాటర్ ట్యాంకర్లపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (ఎవీబొూదీ) అక్టోబర్ 2025లో 87,056 ట్యాంకర్లను సరఫరా చేయగా, ఈ ఏడాది అక్టోబర్లో ఆ సంఖ్య 2,20,887కి చేరింది. ఇది సుమారు 153.7% పెరుగుదల. ఈ నేపథ్యంలో, అక్రమ బోరుబావులపై హైడ్రా చర్యలు చేపట్టింది. మరోవైపు, నీటి వృథాను అరికట్టేందుకు ఎవీబొూదీ 'పానీ' (గాూాచీ×) అనే మొబైల్ యాప్ను ప్రవేశపెట్టింది. "ప్రతి ఒక్కరూ రోజుకు 20 నుంచి 25 లీటర్ల నీటిని ఆదా చేస్తే, మన కార్యకలాపాలకు ఆటంకం లేకుండా నీటిని పొదుపు చేయవచ్చు" అని ఎవీబొూదీ మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి సూచించారు. వర్షపు నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ వంటి చర్యలు చేపట్టాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అంబిస్ మొబైల్ ఫేస్ సెర్చ్ టూల్

మొదటిపేజీ తరువాయి..

వెంటనే అతడి ఫొటో తీసి దాన్ని తన స్మార్ట్ఫోన్లో ఉన్న ఓ యాప్లో అప్లోడ్ చేశారు. 15 సెకన్లలోనే అతడి క్రైమ్ హిస్టరీ సెల్ఫోన్ తెరపై ప్రత్యక్షమైంది. ఇంటర్ స్టేట్ నేరస్థుడైన అతడిపై గతంలో 10 కేసులతో పాటు నాన్ బెయిలబుల్ వారంట్లు పెండింగ్లో ఉన్నట్లుగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి విచారించడంతో భారీ చోరీకి పథకం రచించి హైదరాబాద్ నగరం వచ్చినట్లు తేలింది. ఈ సరికొత్త టూల్ ఇలాంటి నేరాలు ఎన్నింటినో కట్టడి చేసేందుకు పోలీసులకు ఉపకరిస్తుంది. తెలంగాణ సీఐడీ డేటాబేస్లో ఉన్న దాదాపు 9.8 లక్షల మంది పాత నేరస్థుల ముఖాలతో పాటు నేర రికార్డులను ఈ టూల్ ద్వారా అనుసంధానించారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన పాత నేరస్థులతో పాటు ఇప్పటికే తెలంగాణ పోలీస్ రికార్డుల్లో ఉన్న కరడుగట్టిన అంతర్రాష్ట్ర నేరస్థుల ఫొటోలు, వివరాలు ఈ జాబితాలో ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఎవరైనా అనుమానితుడు పోలీసుల కంట పడినట్లయితే అక్కడికక్కడే క్షణాల్లో అతడిపై ఏమైనా నేరచరిత్ర ఉందా అని తెలుసుకోవడం సులభతరం అవుతుంది. గతంలో అయితే అలాంటి అనుమానితుడిని ఫొటో తీసి సీఐడీ హెడ్ క్వార్టర్కు పంపేవారు. అక్కడి సిబ్బంది తమ డేటాబేస్లోని ఫొటోలతో సరిపోల్చి చెప్పాల్సి వచ్చేది. దీనివల్ల కాలయాపన జరిగేది. తాజాగా అందుబాటులోకి వచ్చిన టూల్తో ఈ సమస్య ఉండదు. సీసీటీఎన్ఎస్(క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్), దర్పణ్ సహా నేర పరిశోధనకు అందుబాటులో ఉన్న వనరుల నుంచి సేకరించిన సుమారు 9.8 లక్షల ఫొటోలు, వివరాలతో కూడిన డేటాబేస్ను ఈ టూల్ శోధిస్తుంది. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే పోలీసులు, ఫొటోలు మాత్రమే కాకుండా వీడియో క్లిప్లను సైతం పంపించొచ్చు. వాటినీ యాప్ ఫేషియల్ డేటాబేస్లో వేగంగా శోధించగలుగుతుంది. ఈ యాప్ను వినియోగించిన సమయం, తేదీ, లొకేషన్తో పాటు శోధన కార్యకలాపాల వివరాలు నిక్షిప్తమవుతాయి. టూల్ వినియోగంలో జవాబుదారీతనం పెంచేందుకు జియోట్యాగ్డ్ ఆడిట్ ట్రయల్ను నిర్వహించనున్నారు.

హైదరాబాద్ లో 'భారత్ సమ్మిట్'..

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్లోని హైటెక్స్ ప్రాంగణంలో 3 రోజుల పాటు ఈ అంతర్జాతీయ సదస్సు జరగనుంది. కేంద్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 దేశాలకు చెందిన ప్రతినిధులకు ఆహ్వానాలు పంపించారు. మొత్తం 450 మంది ప్రముఖ అతిథులు ఈ సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భారత్ సమ్మిట్ను అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. దాదాపు 100 దేశాల నుంచి దౌత్యవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఇందుకోసం సుమారు 450 మంది విశిష్ట అతిథులకు ప్రత్యేక ఆహ్వానాలు పంపించారు. తెలంగాణ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.



వివిధ దేశాల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ సదస్సును విజయవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు పలువురు కేంద్రమంత్రులు, ఎంపీలు, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ జాతీయ నాయకుడు, ఎంపీ శశిథరూర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది. దౌత్య, రాజకీయ, పారిశ్రామిక రంగాలకు చెందిన ప్రముఖులు ఒకే వేదికపైకి రావడం ఈ సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వివిధ దేశాల ప్రతినిధులతో భారత నాయకులు నేరుగా చర్చలు జరిపేందుకు ఈ సమావేశం అవకాశం కల్పించనుంది. మూడు రోజుల పాటు జరిగే భారత్ సమ్మిట్లో ప్రపంచ దేశాల మధ్య సత్సంబంధాలు, ఆర్థిక అభివృద్ధి, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, వివిధ రంగాల్లో పరస్పర సహకారం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. భారత్తో ఇతర దేశాలకు ఉన్న సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు కొత్త భాగస్వామ్యాలకు అవకాశాలు అన్వేషించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్ అంతర్జాతీయ సదస్సులు, పెట్టుబడుల సమావేశాలకు వేదికగా నిలుస్తోంది. తాజాగా 100 దేశాల ప్రతినిధులు పాల్గొనే భారత్ సమ్మిట్ నిర్వహణతో నగరానికి అంతర్జాతీయ గుర్తింపు మరింత పెరగనుంది. ప్రపంచ దేశాల ప్రముఖులకు ఆతిథ్యం ఇవ్వడానికి హైటెక్స్ వేదికగా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాలు, సంబంధాలు ఏర్పడతాయని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోంది.

వరల్డ్ ఏఐ అప్లికేషన్ క్యాపిటల్గా ఇండియా

మొదటిపేజీ తరువాయి..

దేశంలో బలమైన పునాదిని నిర్మించింది. తొలి దశలో భాగంగా ఆరు రాష్ట్రాల్లో రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడులతో 12 ప్రాజెక్టులకు ఆమోదం తెలపగా, వాటిలో ఇప్పటికే ఐదు ప్రాజెక్టులు వాణిజ్యపరమైన ఉత్పత్తిని ప్రారంభించాయి. అలాగే స్టార్టప్లకు ఈడీఏ టూల్స్, నిధుల సాయం అందించడంతో పాటు చిప్స్ టు స్టార్టప్ ప్రోగ్రామ్ ద్వారా 332 విద్యాసంస్థల్లో సుమారు 70,000 మంది విద్యార్థులకు అధునాతన శిక్షణ ఇచ్చారు. ఈ విజయాల స్ఫూర్తితో ప్రారంభమైన సెమికాన్ 2.0 ఆరు వ్యూహాత్మక స్తంభాలపై ప్రత్యేక దృష్టి సారించింది. తాజాగా ప్రారంభించిన పోర్టల్ ద్వారా పిల్లర్ 2, పిల్లర్ 3, పిల్లర్ 4 విభాగాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. గతంలో రూ.69,548 కోట్ల పెట్టుబడితో ఆమోదించిన 106 ప్రాజెక్టులకు కొనసాగింపుగా, కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ తాజాగా మరో 12 ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది.ఈ 12 ప్రాజెక్టుల ద్వారా రూ.7,503 కోట్ల పెట్టుబడులు రానుండగా, సుమారు రూ.39,045 కోట్ల విలువైన ఉత్పత్తులు జరగనున్నాయి. వీటి ద్వారా ప్రత్యక్షంగా 7,127 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్లతో సహా ఏడు రాష్ట్రాలలో ఈ యూనిట్లు



ఏర్పాటవుతున్నాయి. దేశంలో తొలిసారిగా కాపర్ ఫాయిల్, క్యాథోడ్ యాక్టివ్ మెటీరియల్, స్పెషాలిటీ సిరామిక్స్ తయారీకి ఈసీఎంఎస్ కింద అనుమతులు లభించాయి. మల్టీ-లేయర్ పీసీబీలకు నెస్ట్ ఐసీఈఎల్ఆర్, రిలేల తయారీకి టీడీకనెక్స్, హీట్ సింక్లకు మోదరన్ ఆటోమోటివ్స్, స్పెషాలిటీ సిరామిక్స్కు వోల్టిక్స్ సెమికాన్లకు ఆమోదం లభించింది. అలాగే లిథియం అయాన్ బ్యాటరీల్లో వాడే కాపర్ ఫాయిల్, యానోడ్ మెటీరియల్, క్యాథోడ్ మెటీరియల్ వంటి సప్లై చైన్ ఉత్పత్తుల తయారీకి మార్గం సుగమమైంది. మొత్తంగా ఈసీఎంఎస్ పథకం కింద ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో 34 ఉత్పత్తులకు సంబంధించి 118 దరఖాస్తులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.77,051 కోట్ల పెట్టుబడులు, రూ.5.73 లక్షల కోట్ల ఉత్పత్తితో పాటు 81,755 మందికి ప్రత్యక్ష ఉపాధి దక్కనుంది. కార్యక్రమంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. భారత ఎలక్ట్రానిక్స్ రంగ ప్రయాణం కేవలం వస్తువుల అసెంబ్లింగ్ స్థాయిని దాటి, కాంపోనెంట్లు, పరికరాలు, అధునాతన సాంకేతికతల తయారీ దశకు చేరుకుందని స్పష్టం చేశారు. ఈ పథకం కింద ఆమోదం పొందిన వాటిలో దాదాపు 50 శాతం ఎంఎస్ఎంఈ రంగానికి చెందినవే ఉండటం దేశీయ సరఫరా గొలుసు బలాన్ని తెలియజేస్తోందన్నారు. కనీసం మూడు ప్రధాన ఎక్విప్మెంట్ తయారీ సంస్థలు, ఐదు గ్లోబల్ కెమికల్-గ్యాసెస్ కంపెనీలను భారత్కు తీసుకురావడమే సెమికాన్ 2.0 ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో సాంకేతిక నాణ్యత, ప్రపంచస్థాయి పోటీతత్వమే భారత్ను ముందుంచుతాయని మంత్రి ఉద్ఘాటించారు.

లడఖ్కు త్వరలోనే ప్రత్యేక హోదా..

మొదటిపేజీ తరువాయి..

చేయనున్నారు. ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో లడఖ్ చీఫ్ సెక్రటరీ ఆశిష్ కుంద్రా మాట్లాడుతూ.. లడఖ్కు తగిన రాజ్యాంగ పరిరక్షణలు కల్పించేందుకు పార్లమెంట్ ఆర్టికల్ 371ని సవరిస్తుందని తెలిపారు. లడఖ్కు రాజ్యాంగ పరిరక్షణలు కల్పించడం, ఎన్నికైన మండలిని ఏర్పాటు చేసే ప్రక్రియను కేంద్ర హోం శాఖ ఇప్పటికే ప్రారంభించిందని ఆయన చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 నిర్దిష్ట రాష్ట్రాల ప్రత్యేక ప్రాంతీయ, సామాజిక అవసరాలను తీర్చడానికి తాత్కాలిక, పరివర్తన, ప్రత్యేక అధికారాలను అందిస్తుంది. "మేము ఒక ప్రత్యేకమైన పాలనా నమూనాపై పనిచేస్తున్నాం... ఇది 'సూయీ జెనెరిస్' మోడల్. లడఖ్లో ఎన్నికైన పాలక మండలి ఉంటుంది, కానీ ఇది శాసనసభ ఉన్న కేంద్రపాలిత ప్రాంతంగానీ లేదా రాష్ట్రంగానీ కాదు" అని కుంద్రా వివరించారు. 'సూయీ జెనెరిస్' అనేది ఒక ప్రత్యేక పరిస్థితిని నిర్వహించడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన చట్టపరమైన వ్యవస్థ. ఈ లాటిన్ పదానికి 'తనదైన శైలి' లేదా 'ప్రత్యేకమైనది' అని అర్థం. లడఖ్ నాయకులతో చర్చలు జరుపుతున్న కేంద్ర ప్రభుత్వ బృందంలో ఆశిష్ కుంద్రా భాగస్వామిగా ఉన్నారు. మంగళవారం ఢిల్లీలో ఇరు వర్గాల మధ్య చర్చలు జరిగాయి. ఆర్టికల్ 370 రద్దుచేసిన కేంద్రం జమ్మూ కశ్మీర్, లడఖ్గా విభజించి ప్రత్యేక కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రారంభంలో లడఖ్లోని ఒక వర్గం కేంద్ర నిర్ణయాన్ని స్వాగతించినప్పటికీ, కాలక్రమేణా అధికారుల పాలనకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. వారు రాష్ట్ర హోదాతో పాటు రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద ప్రత్యేక హోదా కావాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఆరో షెడ్యూల్ ప్రకారం భూమి, అడవులు, నీరు, వ్యవసాయంపై చట్టాలు చేసే అధికారంతో స్థానిక కౌన్సిళ్లను ఏర్పాటు చేయవచ్చు. ఇది ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిలో స్థానిక సమాజాలకు ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని అందిస్తుంది. గతేడాది లేహ్లో భద్రతా బలగాలు, పౌరుల మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు. ఈ హింస తర్వాత సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ సహా పదుల సంఖ్యలో ప్రజలను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మెజారిటీ ప్రజలపై కేసులను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. చార్జ్షీట్ దాఖలైన కేసులపై లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని కుంద్రా తెలిపారు.

ఎబోలా కట్టడికి డబ్ల్యూహెచ్ఓ చారిత్రక నిర్ణయం..

మొదటిపేజీ తరువాయి..

ఆఫ్ కాంగో దేశంలో తీవ్రరూపం దాల్చుతున్న ఎబోలా మహమ్మారి, ముఖ్యంగా బుండిబుగ్యో వైరస్ కట్టడి కోసం జరుగుతున్న క్లినికల్ ట్రయల్స్లో మరో రెండు సరికొత్త వ్యాక్సిన్లను చేర్చాలని నిపుణుల బృందం సిఫార్సు చేసింది. ఈ తాజా పరిణామంలో భారతదేశానికి చెందిన ప్రముఖ సంస్థ ద్వారా తయారవుతున్న వ్యాక్సిన్ కూడా ఉండటం గమనార్హం. ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ట్రయల్స్లో చేర్చిన రెండు వ్యాక్సిన్లలో ఒకటి ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం మరియు భారతదేశపు ప్రముఖ సీరమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా అభివృద్ధి చేసిన జష్ఠూాయిూ౹-1 దీణదీఎ వ్యాక్సిన్ కాగా, రెండోది ప్రముఖ ఫార్మా దిగ్గజం మోడర్నాకు చెందిన ఎ=చూ-1469 వ్యాక్సిన్. ప్రత్యేకించి బుండిబుగ్యో వైరస్ స్ట్రెయిన్ను ఎదుర్కొనేలా పూర్తిగా రూపకల్పన చేసిన తొలి వ్యాక్సిన్లు ఇవే కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

దేవాదాయ ధర్మాదాయశాఖ
శ్రీ ఉమాపార్థివ కోటిలింగేశ్వర స్వామి క్షేత్రం
ప్రశాంత్ నగర్, పట్టణము మరియు జిల్లా సిద్దిపేట.

ప్రకటన తేది : 02.11.2026

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! ఈ దిగువ తెలిపిన వేలములు తేదీ: 11.11.2026 బుధవారము రోజున ఉదయము 11.00 గం॥లకు సదరు దేవాలయ ఆవరణలో నిర్వహించబడును. ఆసక్తి గలవారు డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలములో పాల్గొనగలరు.

క్ర. సం.	వేలము వివరములు	ధరవత్తు (డిపాజిట్ పెట్టవలసిన రూపాయలు)	కాలపరిమితి
1	కొబ్బరికాయలు, పూజద్రవ్యాలు, లడ్డు, పులిహోర అమ్ముకొను హక్కు	రూ॥ 50,000.00	తేది: 01.01.2027 నుండి 31.12.2027 (ఒక సంవత్సరము)

వేలము పాట షరతులు మరియు ఇతర వివరములకు ఆలయ కార్యాలయము నందు సంప్రదించగలరు.
R.O. No. : 13273-PP/CL/ADVT/2026-27, Date: 06-11-2026 సం/- కార్యనిర్వాహణాధికారి

తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration)
రూఢీ ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

NO. G2/998/2026 తేది: 03.10.2026.
Gaz. No. 169/2026

నాగర్కర్నూల్ జిల్లా తాడూరు మండలములోని పొల్మూర్ గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 డిస్ట్రిబ్యూటరీ 26 యొక్క మైనర్ 22ఎల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ.0.21 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ 26 యొక్క మైనర్ 22 ఎల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు.0.21 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరీ 26 యొక్క మైనర్ 22ఎల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము : పొల్మూర్ మండలం : తాడూరు జిల్లా : నాగర్కర్నూల్

క్ర. సం.	సర్వే నెం./ ఎస్.డి. నెం.	పట్టా/ ఇనాం etc.	భూవర్గీకరణ మెట్ట /తరితి /తరి	భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు	పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	సరిహద్దులు ఉ	ద	తూ	ప	చెట్లు పేర్లు	చెట్లు సంఖ్య	నిర్మాణము వర్ణము	నిర్మాణము విస్తీర్ణము
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	203	పట్టా	మెట్ట	0.17	కొలను వెంకటరెడ్డి తండ్రి జానారెడ్డి (0.17) కొలను నర్సింహ్మారెడ్డి తండ్రి జానారెడ్డి కొంటె నారమ్మ భర్త బాలయ్య కొలను రేణుపాలరెడ్డి తండ్రి నరసింహ్మారెడ్డి వెంట వినిత భర్త వెంకటయ్య	202	VB	196	204	లేవు	లేవు	లేవు	లేవు
2	202	పట్టా	మెట్ట	0.04	పెరుమాళ కృష్ణయ్య తండ్రి బాలోరాం (0.04) కొలను సురేందర్ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి చిందం మల్లయ్య తండ్రి పర్వతాలు చిందం వెంకటయ్య తండ్రి పర్వతాలు చిందం మల్లమ్మ భర్త సలెయ్య	199	203	200	204	లేవు	లేవు	లేవు	లేవు
		మొత్తం		0.21									

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్కర్నూల్ | సం/- అదనపు కలెక్టర్, నాగర్కర్నూల్ | సం/-. జిల్లా కలెక్టర్ నాగర్కర్నూల్

DIPR RO.NO: 1113/LA/PP/Advt/Pub/2026-27

దాతల చేయూతతో పాఠశాల ఆటస్థలం అభివృద్ధి..

రూ.80 వేలతో క్రీడా ప్రాంగణానికి కొత్త రూపు..




ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి) : విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, వారిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు బేలా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. దాతల ఉదార సహకారంతో రూ.80 వేల వ్యయంతో పాఠశాల ఆవరణలో శుక్రవారం మొరం పోయించి ఆటస్థలాన్ని అభివృద్ధి చేశారు. దీంతో విద్యార్థులకు క్రీడా కార్యకలాపాలకు అనువైన ప్రాంగణం అందుబాటులోకి వచ్చింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమ్ము కృష్ణకుమార్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో ఈ అభివృద్ధి పనులు చేపట్టారు. పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యం కల్పించాలనే ఉద్దేశంతో దాతల సహకారాన్ని సమీకరించి ఆటస్థలాన్ని మెరుగుపరిచారు. ఈ ప్రాంగణం ద్వారా విద్యార్థులు వివిధ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనేందుకు, తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం కలగనుంది. అంతేకాకుండా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే లక్షణాలు పెంపొందించుకోవడానికి దోహదపడనుంది. పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించిన దాతలందరికీ ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రోత్సాహం, సహకారం అందించిన జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ వారిని ప్రోత్సహిస్తూ పాఠశాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై ఉదయ్ కిరణ్

- ఏఆర్ఎస్ డిగ్రీ కాలేజీలో సైబర్ మోసాలపై అవగాహన



జన్నారం, నవంబర్ 6 (ప్రజాజ్యోతి) : జన్నారం మండల కేంద్రంలోని ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా వాడకం పెరిగిపోవడంతో విద్యార్థులు సైబర్ నేరాలకు సులభంగా గురవుతున్నారని తెలిపారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులు, మెసేజ్‌లు, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలు, ఓటిపి, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ జాబ్ ఆఫర్లు, లోన్ యాప్‌లు, సోషల్ మీడియాలో అపరిచితులతో పరిచయాలు, ఫోటోలు, వీడియోల వల్ల జరిగే నష్టాల గురించి వివరంగా వివరించారు. సైబర్ నేరానికి గురైతే భయపడకుండా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలని, సోషల్ మీడియాను మంచి కోసమే వాడుకోవాలని, తల్లిదండ్రులకు తెలియకుండా ఎలాంటి ఆన్‌లైన్ లావాదేవీలు చేయవద్దని సూచించారు. భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే ఇప్పటి నుండే జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ముత్యం సతీష్, లెక్చరర్లు మోహన్, సత్తన్న, రాజం, రవి, శ్రావ్య, ప్రవళిక, సరిత, జోష్ణ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన స్లేట్ విద్యార్థినిలు



జన్నారం, నవంబర్ 6 (ప్రజాజ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో నిర్వహించిన జోనల్ స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు స్లేట్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

బాస్కెట్ బాల్ అండర్-14 బాలికల విభాగంలో స్లేట్ సీ.బీ.ఎస్.సి కి చెందిన 7వ తరగతి విద్యార్థిని రాఠిడ్ శృతిక మరియు స్లేట్ హైస్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని పెంచాల అవంతిక లు ఉత్తమ ఆటతీరును ప్రదర్శించి జోనల్ స్థాయి నుండి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. జోనల్ స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిలను స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే సమగ్ర వికాసం సాధ్యమవుతుందని, రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ రజిత రెడ్డి, ప్రిన్సిపాల్స్ షిరీన్ ఖాన్ ప్రియ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు బానోత్ సంతోష్, మంతెన నాగేష్, జ్యోత్స్న, వినోద్, నాగరాజ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిలను అభినందించారు.

కోతుల కోరల నుంచి ప్రజలకు ఉపశమనం



మంచిర్యాలరూరల్ నవంబర్ 06 (ప్రజాజ్యోతి) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15 డివిజన్ లో ప్రజలు కోతుల బెడదను భరించలేక నరకయాతన అనుభవిస్తున్న విషయం 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్ కు చేరడంతో ఆయన మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ సహకారంతో 15వ డివిజన్లోని కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టారు.15వ డివిజన్లోని ఇళ్లలో చొరబడి హంగామా చేస్తున్న కోతులను పట్టించి డివిజన్ ప్రజలను ఊపిరి పీల్చుకునేలా చేసారు.ఈ సందర్భంగా 15 డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని పేర్కొన్నారు

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో నిర్మల్ జిల్లా పనితీరు మెరుగుపరచాలి





- అధికారులతో సమన్వయం చేసుకుంటూ పథకాల అమలును వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 6, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. విద్య, ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, చేయూత పింఛన్ల పరిశీలన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు.

శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్‌తో కలిసి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, నిర్దేశిత లక్ష్యాల పురోగతిపై ప్రధాన కార్యదర్శి సమీక్షించారు.

సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద మంజూరైన నిధులను జనవరి మొదటి వారంలోగా గరిష్ట స్థాయిలో వినియోగించాలని సీఎస్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులను చేపట్టాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు యూనిఫారాలు, కిట్లు అందేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

వేసవి కాలం ముగిసే వరకు ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడమే ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో తాగునీటి కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి వారం సరఫరా పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. నవంబర్ 15లోగా చేతిపంపులు, బోర్లు, బహిరంగ బావులకు సంబంధించిన మరమ్మతులు పూర్తి చేయాలని, నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైపులైన్లలో లీకేజీలు, ప్రెజర్ వాల్వ్‌లను నిరంతరం పర్యవేక్షించాలని, అక్రమ కనెక్షన్లు, నీటి వృథాను అరికట్టాలని తెలిపారు.

వివిజి రామ్ జి పథకం కింద చేపట్టే పనులను నాణ్యతతో అమలు చేస్తూ మార్చి నెలాఖరు నాటికి 12 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని సీఎస్ సూచించారు. గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి కూలీలకు విస్తృతంగా ఉపాధి కల్పించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని సీఎస్ ఆదేశించారు. పూర్తయిన ఇళ్లకు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక లోగో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించేలా 'మన ఇసుక -- మన వాహనం' యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. అలాగే లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ.230కే అందించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ రాయితీలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ప్రతి జిల్లా మెరుగైన ఫలితాలు సాధించాలని, ముఖ్యమంత్రి డాష్‌బోర్డులో నమోదైన అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి వినియోగదారులకు పోలీసుల కౌన్సెలింగ్

- వ్యసన విముక్తికి రిహాబిలిటేషన్ కేంద్రాల్లో చేర్పించి సహకారం
- గతాన్ని పాఠంగా తీసుకొని భవిష్యత్తును సన్మార్గంలో తీర్చిదిద్దుకోవాలి: ఎస్పీ నితికా పంత్
- డ్రగ్స్ రహిత జిల్లాగా ఆసిఫాబాద్ నిర్మించడమే లక్ష్యం



ఆసిఫాబాద్ నవంబర్ 6 ప్రజాజ్యోతి : గంజాయి వినియోగానికి అలవాటుపడిన వారిలో మార్పు తీసుకువచ్చి, వారిని వ్యసన విముక్తులుగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈగల్ ఫోర్స్ తెలంగాణ సహకారంతో శుక్రవారం ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో గంజాయి వినియోగదారులు, విక్రయాలకు సంబంధం ఉన్న వ్యక్తులకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నేరుగా వారితో మాట్లాడి గంజాయి వినియోగానికి గల కారణాలు, కుటుంబ నేపథ్యం, ఆర్థిక పరిస్థితులు, జీవన విధానం, కుటుంబ పోషణ బాధ్యతల గురించి వివరాలు తెలుసుకున్నారు. గంజాయి వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక అనారోగ్య సమస్యలు, కుటుంబ సంబంధాలపై పడే ప్రభావం, ఆర్థిక ఇబ్బందులను వివరించారు. వ్యసనా నికి బానిస కావడం వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబ సభ్యులు, పిల్లల భవిష్యత్తు కూడా ప్రభావితమవుతుందని అవగాహన కల్పించారు. గంజాయి కేసుల్లో నమోదైన వారు గతాన్ని పాఠంగా తీసుకొని ఇకపై మంచి మార్గంలో నడవాలని ఎస్పీ సూచించారు. వ్యసనానికి అలవాటుపడిన వారిని కేవలం నేరస్థులుగా చూడకుండా, వారిలో మార్పు తీసుకువచ్చి సాధారణ జీవనంలోకి తీసుకురావడం కూడా పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తోందన్నారు. గంజాయిని విడిచిపెట్టాలనుకునే వారికి అవసరమైన సహకారం అందిస్తామని, పరిస్థితిని బట్టి రిహాబిలిటేషన్ కేంద్రాల్లో చేర్పించి వైద్య నిపుణుల పర్యవేక్షణలో వ్యసన విముక్తి పొందేలా తోడ్పడతామని భరోసా ఇచ్చారు. జిల్లాలోని కాగజ్ నగర్, ఈస్గాం మండలాలతో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, చంద్రాపూర్, రాజురా తదితర ప్రాంతాల నుంచి గంజాయి అక్రమ రవాణా జరిగే అవకాశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా, విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు లేదా అక్రమ రవాణా సమాచారం తెలిస్తే 1908 హెల్ప్‌లైన్ నంబర్ లేదా 8712671111 వాట్సాప్ నంబర్‌కు తెలియజేయాలని కోరారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని, డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, టౌన్ సీఐ రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దీపావళి వేడుకల్లో అప్రమత్తతే ముఖ్యం

- బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

- ప్రమాదాలు జరిగితే వెంటనే 108కు కాల్ చేయాలి : ఈఎంఆర్ఐ 108 స్టేట్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ బి. సుధాకర్



ఆసిఫాబాద్ నవంబర్ 6 ప్రజాజ్యోతి : దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా జరుపుకోవాలని ఈఎంఆర్ఐ జీవీకే--108 అత్యవసర సేవల సంస్థ ప్రజలకు సూచించింది. బాణసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, చిన్నపిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరింది. ఈ మేరకు ప్రమాదాల నివారణకు పలు సూచనలు జారీ చేసింది.

బాణసంచా కాల్చడం వల్ల అగ్నిప్రమాదాలు, కాలిన గాయాలు, కంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని సంస్థ పేర్కొంది. 2025 గణాంకాల ప్రకారం సాధారణ రోజుల్లో అగ్నిప్రమాదాల కారణంగా 1,766 మంది గాయపడగా, దీపావళి రోజున బాణసంచా ప్రమాదాల వల్ల 1,699 మంది ప్రభావితమైనట్లు తెలిపింది. ఈ గణాంకాలు పండుగ సమయంలో అప్రమత్తత అవసరాన్ని తెలియజేస్తున్నాయని వివరించింది.

ఈ సందర్భంగా ఈఎంఆర్ఐ - జీవీకే స్టేట్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ బి. సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని, 24 గంటల పాటు అత్యవసర సేవలు అందిస్తున్నామని తెలిపారు. అగ్నిప్రమాదాలు, కాలిన గాయాలు వంటి ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే 108కు సమాచారం అందించాలని సూచించారు.

బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు : బాణసంచాను ఇళ్లలో కాకుండా విశాలమైన బహిరంగ ప్రదేశాల్లోనే కాల్చాలి. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో ఉండాలి. వదులుగా ఉండే దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు ధరించాలి. బాణసంచాను చేతిలో పట్టుకొని పేల్చకూడదు. పేలని టపాసులను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయరాదు. ముందస్తు జాగ్రత్తగా నీరు లేదా ఇసుక బకెట్‌ను అందుబాటులో ఉంచుకోవాలి.


కాలిన గాయాలైతే ఏం చేయాలి? : కాలిన ప్రాంతాన్ని సుమారు 20 నిమిషాల పాటు సాధారణ చల్లని నీటితో చల్లబరచాలి. ఐస్, టూత్‌పేస్ట్, ఇంకు, క్రీములు వంటివి రాయకూడదు. గాయంపై బొబ్బలను పగలగొట్టకుండా శుభ్రమైన వస్త్రంతో కప్పాలి. చర్మానికి అంటుకున్న దుస్తులను బలవంతంగా తొలగించకూడదు. అవసరమైనప్పుడు వెంటనే వైద్య సహాయం పొందాలి.

ప్రజలు చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, మరొకరి ప్రాణాలను కాపాడవచ్చనివ ఈఎంఆర్ఐ - జీవీకే --108 సంస్థ పేర్కొంది. బాధ్యతాయుతంగా, సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని విజ్ఞప్తి వారు చేశారు

కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

- పెండింగ్‌లో ఉన్న 250 మంది డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందించాలి

- మెడికల్ బోర్డు నిర్వహించి 100 శాతం ఇన్వాలిడేషన్ చేయాలి - టిబిజికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి



మంచిర్యాల, 6, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు నిర్లక్ష్య వైఖరిని వీడాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని సీహెచ్‌పీ వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాయి బాట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు నాణ్యమైన పనిముట్లతో పాటు, విధి నిర్వహణలో వారి భద్రతకు అవసరమైన పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్ (పి.పి.ఈ) కిట్లను వెంటనే సమకూర్చాలని కోరారు. కార్మికుల ఆరోగ్యం, భద్రత విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేయకూడదన్నారు. సింగరేణి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని, 100 శాతం ఇన్వాలిడేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చాయని గుర్తుచేశారు. అయితే ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం కార్మికుల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తోందని విమర్శించారు. గత నెలలో మెడికల్ బోర్డు నిర్వహించకపోవడంతో హయ్యర్ రిఫరల్‌కు వెళ్లిన కార్మికులతో పాటు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, మెడికల్ సిక్‌లో ఉన్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి 100 శాతం ఇన్వాలిడేషన్ ప్రక్రియ చేపట్టి బాధిత కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న సుమారు 250 మంది డిపెండెంట్లకు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందించాలని, ఆ ప్రక్రియను స్థానికంగానే పూర్తి చేయాలని కోరారు.

కార్మిక కుటుంబాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జాయింట్ సెక్రటరీ పొగాకు రమేష్, బ్రాంచ్ కార్యదర్శి బుస్సా రమేష్, ఫిట్ సెక్రటరీ అందే రాజకుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కాసారపు లక్ష్మణ్, అసిస్టెంట్ కార్యదర్శి శ్రీనివాస్ చారి, నాయకులు శ్రీనివాస్, ఓదేలు, సుమలత, గండి సమ్మయ్య, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాడూరులో ఉచిత డీవార్మింగ్ క్యాంప్



నేరడిగొండ నవంబర్ 06 (ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని వాడూరు గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ డాక్టర్ రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో నట్టల నివారణ (డీవార్మింగ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అడెపు శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై లేగ దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ.. పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లేగ దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు తాగించడం వల్ల అవి ఆరోగ్యంగా పెరుగుతాయని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమను లాభసాటిగా మలుచుకోవాలని కోరారు.

పశువైద్య సిబ్బంది మాట్లాడుతూ.. పశువుల్లో వచ్చే వివిధ రకాల వ్యాధుల నివారణకు క్రమం తప్పకుండా టీకాలు, మందులు వేయించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు పశువైద్య శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామ నాయకులు, స్థానిక పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ యువ గర్జనకు యువత కదలిరావాలి

బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు




నేరడిగొండ, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) : ఈ నెల 11వ తేదీన నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కల్వకుంట్ల తారక రామారావు 'యువ గర్జన' బహిరంగ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాదవ్ పిలుపునిచ్చారు. సభ ఏర్పాట్లు, యువకుల భాగస్వామ్యంపై శుక్రవారం నేరడిగొండ మండల బి ఆర్ ఎస్ /యువజన విభాగ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... నేరడిగొండ మండలం నుంచి భారీ సంఖ్యలో యువకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు నిర్మల్ సభకు తరలిరావాలని కోరారు. యువతరం ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు భవిష్యత్ కార్యాచరణపై కేటీఆర్ ఈ సభలో స్పష్టమైన దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. ప్రతి గ్రామం నుండి ఉత్సాహంగా యువకులు తరలివచ్చేలా నాయకులు సమన్వయం చేసుకోవాలని, వాహనాలు మరియు ఇతర ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



జన్నారం, నవంబర్ 6 (ప్రజాజ్యోతి) : బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు కడెం కెనాల్ నుండి చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయంలో కడం కెనాల్ నుండి సాగునీరు విడుదలను ఆపివేస్తామని అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని కావున కడెం కెనాల్ నుంచి తక్షణమే నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సాగునీటి సమస్య పరిష్కారమయ్యే వరకు ఊరుకునేది లేదని రైతులకు అండగా బిఆర్ఎస్ ఉంటుందని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ ఉదయ్ కిరణ్ అక్కడికి చేరుకొని వారిని సముదాయించి, వారికి నచ్చజెప్పడంతో రాస్తారోకో అభివృద్ధి చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్, మండల నాయకులు ఫజల్ ఖాన్, సుతారి వినయ్,సిటిమల భరత్,బాణావత్ రాములు నాయక్, సందీప్ రావు, జాడి గంగాధర్, కల్లెం శ్రీనివాస్ రెడ్డి,కానగంటి దేవయ్య, ఉప్పు శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ప్రేమ్ సాగర్, ఇప్ప రాకేష్, ఆనందం పటేల్, బాధవత్ సాయికిరణ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.



ఏళ్ల నిరీక్షణకు తెర.. రైతులకు పరిహారం

- ఏదుల రిజర్వాయర్ భూ నిర్వాసితులకు రూ.1.21 కోట్ల పరిహారం పంపిణీ

- 22 మంది రైతులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):
ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ఎట్టకేలకు నష్టపరిహారం అందింది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1.21 కోట్ల పరిహారాన్ని శుక్రవారం పంపిణీ చేశారు. వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏదుల గ్రామానికి



చెందిన 22 మంది రైతులకు 9.28 ఎకరాల భూమికి సంబంధించిన పరిహారం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఏళ్ల తరబడి పరిహారం కోసం ఎదురుచూస్తున్న తమకు నేడు నష్టపరిహారం అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కష్టాలను అర్థం చేసుకుని వారికి అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించడానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏదుల మండల అధ్యక్షుడు సుఖేందర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు సత్యశీలారెడ్డి, జిల్లా నాయకులు వాడల పర్వతాలు, జయపాల్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ ఉమ్మడి గోపాల్‌పేట అధ్యక్షుడు జానకిరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణయ్య, గొల్లపల్లి సర్పంచ్ సంతోష, భాస్కరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ మఖ్తల్ బీమా ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

-కంటి ఆపరేషన్ కొరకు 49 మందిని జిల్లా ఆసుపత్రికి తరలింపు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 06 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక లయన్స్ క్లబ్ భవనం నందు డిస్ట్రిక్ విజన్ చైర్మెన్ లయన్ అనుగొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆస్పత్రి ఎనుగొండ మహబూబ్ నగర్ వారి సహకారంతో ఉచిత కంటి శస్త్ర చికిత్స పరీక్ష



శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరంలో కంటి వైద్య నిపుణులు జ్యోతి 120 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 49 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కొరకు మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి ఉచిత బస్సులో పంపించడం జరిగింది. కంటి చికిత్స కోసం వచ్చినటువంటి వారికి ఉచిత భోజన వసతి సదుపాయాలతో పాటు ఆపరేషన్ చేసి ఉచితంగా బస్సులో నవంబర్ 8న మఖ్తల్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి ఉచిత కంటి వైద్య శిబిరంలో క్లబ్ అధ్యక్షులు టి.నాగ రాజు,కార్యదర్శి ఎస్ రమేష్ రావు, ఎం జె ఎఫ్ కోశాధికారి బి.అంబాదాసు రావు, రెడ్ క్రాస్ నారాయణపేట జిల్లా కోశాధికారి డాక్టర్ అనిల్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ శ్రీరామ్,లయన్స్ సభ్యులు
సత్య ఆంజనేయులు,అంజన్ ప్రసాద్,కట్ట వెంకటేష్ పాల్గొన్నారు.

ఐక్యతకు చిరునామాగా వనపర్తి ప్రెస్‌క్లబ్

- 13న సురవరం ప్రతాపరెడ్డి సాక్షిగా భూమిపూజకు సన్నాహాలు

- రాష్ట్రంలోనే ఆదర్శ ప్రెస్‌క్లబ్‌గా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, నవంబరు 6 (ప్రజాజ్యోతి):
జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా వనపర్తి ప్రెస్‌క్లబ్ నిర్మాణం చేపట్టేందుకు జిల్లాలోని వివిధ జర్నలిస్టు సంఘాలు సమిష్టిగా ముందడుగు వేశాయి. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ప్రెస్‌క్లబ్ నిర్మాణ కల సాకారమయ్యే దిశగా ఈ నెల 13న సురవరం ప్రతాపరెడ్డి సాక్షిగా భూమిపూజ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి వివిధ జర్నలిస్టు సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు, జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమిపూజ, భవన నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ప్రెస్‌క్లబ్ నిర్మాణం అందరి భాగస్వామ్యంతో పారదర్శకంగా జరగాలని,




గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా చట్టబద్ధమైన విధానాలను అనుసరించాలని పలువురు సూచించారు. న్యాయపరమైన, పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ప్రెస్‌క్లబ్ అనేది కేవలం భవనం మాత్రమే కాదని, జర్నలిస్టుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. యూనియన్లకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి నిర్మాణాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు.
ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు అనంతరం జర్నలిస్టులంతా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆయనను కలిశారు. ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా వనపర్తి ప్రెస్‌క్లబ్‌ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణం త్వరిత గతిన కార్యరూపం దాల్చేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎమ్మెల్యే సానుకూలతపై జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లమోని రమేష్, బక్షి శ్రీధర్ రావు, మాధవరావు, నోముల రవీందర్ రెడ్డి, రాజు, జ్ఞేనేశ్వర్, రాములు, శ్రీనివాస్ గౌడ్, జానీ, యూసుఫ్, తైలం అరుణ్ రాజ్, భాస్కర్, భాను ప్రకాష్, నవీన్ గౌడ్, రాము, ఆంజనేయులు, నరసింహారాజు, విజయ్, దినేష్, మన్యం, రాజు, శ్రీనాథ్, మహమ్మద్ ఖలీల్, వహీద్, యాదిరెడ్డి, తరుణ్, గోవర్ధన్, విష్ణు, సురేష్, రమేష్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి:అదనపు కలెక్టర్ మధుమోహన్

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమష్టి కార్యాచరణ

గద్వాల నవంబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి)
:ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ రామ్ జీ పథకం కింద ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతు కూలీలకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.ఈ ఏడాది ఇటీవల అత్యధికంగా 5.38 లక్షల మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించడం సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగరావు,సంబంధిత జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ మధుమోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ





సూచించారు.అలాగే సాగునీటి ప్రాజెక్టులు,ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా పీఎం శ్రీ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.చేతిపంపుల మరమ్మతులు,పైపులైన్ల లీకేజీల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వీబీ జీ గర్వకారణమన్నారు.జలసిరి పనులను విస్తృతంగా చేపట్టడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణకు కృషి చేయాలని తెలిపారు.ఆసరా పెన్షన్ల దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, గృహప్రవేశాలు చేసుకున్న లబ్ధిదారులతో కలిసి ప్రజాప్రతినిధులు,అధికారులు దీపావళి వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టులు, ఇతర అవసరాలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ సమావేశ మందిరం నుంచి స్థానిక ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు.భూసేకరణలో భాగంగా అవార్డు పాస్ అయిన రైతులకు పరిహారం సొమ్మును సత్వరమే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసిన నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణతో చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రబీ సీజన్‌లో రైతులు తమ బోరుబావుల్లో నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,ఆర్డీఓ శ్రీనివాసరావు,కలెక్టరేట్ ఏఓ మంజుల,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు గురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయాలి:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

గద్వాల నవంబర్ 06 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వేధింపులకు లేదా ఇతరత్రా ఇబ్బందులకు గురైతే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు సూచించారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు.విద్యార్థినులు,మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్‌కు గురైనా,పని చేసే ప్రదేశాల్లో మహిళలకు వేధింపులు ఎదురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే షీ టీమ్స్‌ను ఆశ్రయించాలని సూచించారు.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అక్టోబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో 24 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు.మహిళలు ఫేస్‌బుక్,వాట్సాప్,ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వినియోగించే



సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఫొటోలు,వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు.గత నెలలో జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్ 14 పెట్టీ కేసులు నమోదు చేశాయని,14 మంది వ్యక్తులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.అలాగే 104 హాట్‌స్పాట్ ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసి,14 మంది ఆకతాయిలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు వెల్లడించారు.బాధితులు నేరుగా పోలీసులను సంప్రదించలేని పరిస్థితుల్లో 8712670312 నంబర్‌కు లేదా డయల్ 112కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.ఒంటరిగా ప్రయాణించే మహిళలు, యువతులు తమ భద్రత కోసం టీ–సేఫ్ యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు.మహిళలు,బాలికలను వేధించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా సంజీవ్ ముదిరాజ్‌కు అవకాశం కల్పించాలి!

- బీసీ ఉద్యమాలకు, సామాజిక న్యాయానికి పెద్దల సభలో గొంతుక కావాలి

- పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం డిమాండ్

మహబూబ్‌నగర్ నవంబర్ 06 (ప్రజా జ్యోతి బ్యూరో):
గవర్నర్ కోటాలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ స్థానాన్ని స్థానిక బీసీ సమాజంలో బలమైన నాయకుడిగా, ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌కు కేటాయించాలని పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 ప్రకారం సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, కళలు, సహకార ఉద్యమం, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష అనుభవం, సేవలందించిన వ్యక్తులకు శాసన మండలిలో గవర్నర్ నామినేటెడ్ సభ్యులుగా అవకాశం కల్పించే నిబంధన ఉందని తాయప్ప పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి, బీసీ సామాజిక ఉద్యమాలకు కృషి చేస్తున్న సంజీవ్ ముదిరాజ్ పేరును పరిశీలించాలని కోరారు. సంజీవ్ ముదిరాజ్ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు మండల, నియోజకవర్గ, బూత్ స్థాయిల్లో పార్టీ నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించడం, యువత, మహిళలకు ప్రాధాన్యత కల్పించడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. అదేవిధంగా విద్యార్థి ఉద్యమాలు, మహిళా సాధికారత ఉద్యమాలు, ముఖ్యంగా బీసీ హక్కుల సాధన ఉద్యమాల్లో సంజీవ్ ముదిరాజ్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో మహబూబ్‌నగర్ ప్రాంతం నుంచి నాయకత్వ బాధ్యతలు నిర్వహించి యాత్ర విజయవంతానికి తనవంతు కృషి చేశారని గుర్తుచేశారు. బీసీల సమస్యలకు పెద్దల సభలో ప్రాతినిధ్యం అవసరం సంజీవ్ ముదిరాజ్‌కు గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు అవకాశాలు, మహిళల ప్రాతినిధ్యం, నిరుద్యోగ సమస్యలు, ముదిరాజ్ సామాజిక వర్గానికి సంబంధించిన బీసీ డీ నుంచి బీసీ ఏ వర్గీకరణకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలను శాసన మండలిలో బలంగా వినిపించే అవకాశం ఉంటుందని తాయప్ప అభిప్రాయపడ్డారు. బీసీ సమాజానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత



తులాభార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

- సత్యమ్మ – నర్సింహులు దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి

మహబూబ్‌నగర్ నవంబర్ 06 (ప్రజా జ్యోతి బ్యూరో):
జిల్లా హన్వాడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ దాసరి పెంటయ్య తల్లిదండ్రులు సత్యమ్మ – నర్సింహులు దంపతులకు నిర్వహించిన తులాభార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ .విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యమ్మ – నర్సింహులు దంపతులను ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించి కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి –78వ కార్మిక కోడ్ అమలు చేయాలి

ఆలంపూర్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడుని ఎన్ హెచ్ ఎం జేఏసీ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు
ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్ ఎన్. హెచ్ .ఎం పరిధిలో గత 20 ఏళ్లుగా 78 కేటగిరీల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. అదేవిధంగా కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 78వ కార్మిక కోడ్ అమలు, ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాల చెల్లింపు, 5 శాతం



ఇంక్రిమెంట్, 8 శాతం లాయల్టీ బోనస్, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించాలని ప్రధాన డిమాండ్లను ఎమ్మెల్యే విజయుడు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యే విజయుడు సానుకూలంగా స్పందించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. అదేవిధంగాగత రెండు దశాబ్దాలుగా వైద్య ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఎం జేఏసీ ప్రతినిధులు కోరారు.

పర్యావరణహిత దీపావళితో కాలుష్యానికి చెక్!

- సహజ పదార్థాలతో ప్రమిదల తయారీపై విద్యార్థినులకు అవగాహన

- ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ‘ఎకో ఫ్రెండ్లీ దీపావళి’ వర్క్‌షాప్

మహబూబ్‌నగర్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి బ్యూరో):
పండుగల సంబరాలు పర్యావరణానికి హాని కలిగించకుండా జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్ అన్నారు. స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), మహబూబ్‌నగర్‌లో శుక్రవారం ఉదయం వృక్షశాస్త్ర విభాగానికి చెందిన ఎకో క్లబ్ ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకొని ‘ఎకో ఫ్రెండ్లీ దీపావళి’ అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బంకమట్టి, గోధుమపిండి, నారింజ, నిమ్మ పండ్ల తొక్కలు, ఉసిరి ఫలాలతో



రూపొందించిన వినూత్నమైన ప్రమిదలను ప్రదర్శించారు. సహజ పదార్థాలతో తయారుచేసిన ఈ ప్రమిదలు పర్యావరణానికి అనుకూలంగా ఉండటమే కాకుండా కాలుష్యాన్ని తగ్గించడంలో ఉపయోగపడతాయని నిర్వాహకులు వివరించారు. అనంతరం నీటితో నింపిన బీకర్ల ఉపరితలంపై గానుగ నూనెను ఉపయోగించి దీపాలను వెలిగిస్తూ వినూత్న ప్రయోగాన్ని ప్రదర్శించారు. సంప్రదాయ పద్ధతులకు పర్యావరణహిత ఆలోచనలను జోడించి దీపావళిని ఎలా జరుపుకోవచ్చో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ.. దీపావళి హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టమైన పండుగని, అలాంటి పండుగలను పర్యావరణానికి హాని కలిగించని సహజ పదార్థాలతో తయారుచేసిన ప్రమిదలను ఉపయోగించి జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఎకో క్లబ్ సభ్యులు డా. జె. శ్రీదేవి, డా. కె. సుధీర్, డా. ఐ. శ్రీవాణి, డా. కె. శ్వేతారాణి, డా. ఎస్. త్రివేణి, డా. బి. మధుసూదన్ తదితర అధ్యాపకులు, వివిధ తరగతులకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థుల సృజనాత్మకతకు సైన్స్ ఫెయిర్‌లు వేదికలు: మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి బ్యూరో):
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్‌ల వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల పట్టణంలోని శ్లోక స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించి, వాటి పనితీరు, ఉపయోగాలు, రూపకల్పనకు సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ ఆలోచనలకు సృజనాత్మకతను జోడించి రూపొందించిన ప్రాజెక్టులను చూసి ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచనలు పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా సరికొత్త ఆవిష్కరణలకు విద్యార్థులు శ్రీకారం చుట్టాలని సూచించారు. భవిష్యత్తులో సమాజానికి, దేశానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేసే స్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యాలు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని డా. సి. లక్ష్మారెడ్డి సూచించారు.



కాంగ్రెస్ నేతలపై అసత్య ప్రచారం హాస్యాస్పదం

- అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సయ్యద్ ఇఫ్తాకర్ డిమాండ్



ఆత్మకూరు, నవంబర్ 6 (ప్రజాజ్యోతి) : ఆత్మకూర్ మండలం హౌస్ బుజర్గ్ గ్రామంలోని చెరువు శిఖం భూములకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నాయకులపై కొందరు చేస్తున్న అసత్య ప్రచారం పూర్తిగా హాస్యాస్పదమని హౌస్ బుజర్గ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సయ్యద్ ఇఫ్తకర్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చెరువు శిఖం భూమిని సొంత పట్టా భూమిగా రికార్డులు సృష్టించి, కాంగ్రెస్ నేతలు భూకబ్జాకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సర్వే నంబర్ 124లో ఉన్న చెరువు శిఖం భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి వాటిని తమ సొంత భూములుగా మార్చుకొని లబ్ధి పొందుతున్నారని ఆయన ఆరోపించారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని సయ్యద్ ఇఫ్తకర్ డిమాండ్ చేశారు. చెరువు శిఖం భూములను ఆక్రమించిన కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు బాధ్యత వహించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఆయన కోరారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (నవంబర్ 06) : ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని, సిసి కెమెరాల పనితీరును స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఎల్‌నినోపై ఆదర్శ విద్యార్థుల జనచైతన్యం

- ప్లకార్డులతో అవగాహన ర్యాలీ..

పాటలు, నృత్యాలతో ఆకట్టుకున్న విద్యార్థులు



కాటారం, నవంబర్ 06, ప్రజా జ్యోతి : పుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను భుజానికెత్తుకున్న విద్యార్థులు.. ప్రకృతి పరిరక్షణే లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం నింపారు. ఎల్‌నినో ప్రభావాలతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, వాటి వల్ల వ్యవసాయం, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరిస్తూ మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం వినూత్న అవగాహన ర్యాలీ నిర్వహించారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా పాటలు, నృత్యాలు, విభిన్న వేషధారణలతో ప్రజలకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతుల్లో వివిధ సందేశాలతో కూడిన ప్లకార్డులు పట్టుకొని ర్యాలీగా ముందుకు సాగారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎల్‌నినో ప్రభావాలను వివరిస్తూ ఆకట్టుకునే ప్రదర్శనలు చేశారు. ఎల్‌నినో కారణంగా వాతావరణంలో మార్పులు, వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం, కరువు పరిస్థితులు ఏర్పడటం, వ్యవసాయ రంగంపై పడే ప్రతికూల ప్రభావాలను తమ ప్రదర్శనల ద్వారా వివరించారు. ప్రకృతిలోని వివిధ రూపాలను ప్రతిబింబించేలా విద్యార్థులు విభిన్న వేషధారణలతో అలరించారు. పాటలు, నృత్యాల ద్వారా పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సమతుల్యత ప్రాధాన్యతను చాటిచెప్పారు. నీటిని పొదుపు చేద్దాం.. విద్యుత్‌ను ఆదా చేద్దాం.. చెట్లను నాటుదాం.. పచ్చదనాన్ని పెంచుదాం.. నీటి వనరులను రక్షిద్దాం.. రైతులకు అండగా నిలుద్దాం.. అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రకృతి వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోపాటు నీరు, విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సందేశమిచ్చారు. విద్యార్థులను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా సమాజంలో జరుగుతున్న పరిణామాలు, పర్యావరణ సమస్యలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఇలాంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు తెలిపారు. చదువుతోపాటు సామాజిక బాధ్యతను గుర్తించి, తమకు తెలిసిన విషయాలను సమాజానికి ఉపయోగపడేలా తెలియజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల వినూత్న ప్రదర్శనలు ప్రజల్లో ఆలోచన రేకెత్తించేలా ఉన్నాయని పలువురు అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి

- జనవరి మొదటి వారంలోగా విద్యాశాఖ నిధుల వినియోగం పంద శాతానికి చేరాలి - మార్చి నెలాఖరులోగా 12 కోట్ల పనిదినాల కల్పన లక్ష్యం

- వేసవి ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం - అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు ఆదేశాలు





హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరును మరింత మెరుగుపర్చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు కలెక్టర్లను ఆదేశించారు. విద్య, ఉపాధి హామీ పథకం, చేయూత పింఛన్ల పరిశీలన, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన దృశ్యమాధ్యమ సమావేశంలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనపై సమీక్షించారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పాల్గొన్నారు.సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని జనవరి మొదటి వారంలోగా వంద శాతానికి చేర్చాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పీఎం శ్రీ పథకం కింద రూ.538 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు పది శాతం కూడా ఖర్చు చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన 794 పాఠశాలల్లో నిధుల వినియోగంతోపాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ఫలితాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ కింద రూ.1,763 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు రూ.79 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠశాల సామగ్రి అందించేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలన్నారు. మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాల అమలు, విద్యార్థుల హాజరుపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

తాగునీటి సరఫరాకు ప్రత్యేక ప్రాధాన్యం : వేసవి కాలం ముగిసే వరకు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంజయ్ జాజ్జు సూచించారు. అవసరమైన చోట ప్రైవేటు బోరుబావులను వినియోగించుకోవడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం, కొత్త బోర్లు వేయడం వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. నవంబరు 15లోగా చేతిపంపులు, బోర్లు, బహిరంగ బావులకు మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో తాగునీటి కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి వారం సమీక్షించాలని, నవంబరు 15 నుంచి డిసెంబరు 31 వరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. మిషన్ భగీరథ పైపులైన్లలో నీటి లీకేజీలు, అక్రమ కనెక్షన్లు, నీటి వృథాను అరికట్టాలని సూచించారు.

12 కోట్ల పనిదినాల కల్పనే లక్ష్యం : గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మార్చి నెలాఖరులోగా 12 కోట్ల పనిదినాల కల్పన లక్ష్యాన్ని సాధించాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లతో పోలిస్తే ఉపాధి కల్పనలో గణనీయమైన పురోగతి సాధించామన్నారు. ఈ పథకం ద్వారా చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రాయితీలు అందించాలి : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఇళ్ల మంజూరు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సంజయ్ జాజ్జు సూచించారు. రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, మొదటి విడతలో మరో లక్ష ఇళ్ల మంజూరు ప్రక్రియ పెండింగ్‌లో ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుని అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలన్నారు. లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా అందించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం 'మన ఇసుక--మన వాహనం' అనువర్తనాన్ని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సిమెంట్ బస్తాను రూ.230కే అందిస్తూ ఒక్కో బస్తాపై రూ.100 రాయితీ ప్రయోజనం లబ్ధిదారులకు చేరేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రతి జిల్లా పనితీరును ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నందున అధికారులు నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రవి, ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శేషాద్రి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, పంచాయతీరాజ్, పురపాలక, విద్య, విద్యుత్, గృహ నిర్మాణ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కల్లెడ ఆకేరు వాగులో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు..!

- ఒకవైపు నీటి పాడుపుపై ప్రభుత్వ ప్రచారం.. - మరోవైపు భూగర్భజలాలకు ముప్పు కలిగిస్తున్న ఇసుక దందా..!





పర్వతగిరి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పరివాహక ప్రాంతమైన కల్లెడ ఆకేరు వాగులో ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాగులో ఇష్టారాజ్యంగా ఇసుకను తవ్వి తరలిస్తుండటంతో పర్యావరణానికి, భూగర్భజలాలకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచిస్తోంది. ప్రతి ఇంటి వద్ద, వ్యవసాయ భూముల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేసి భూగర్భజలాలను పెంపొందించాలని అవగాహన కల్పిస్తోంది. మరోవైపు అదే భూగర్భజలాలకు ఆధారమైన ఆకేరు వాగులో ఇసుక తవ్వకాలు జరుగుతుండటం ప్రభుత్వ లక్ష్యాలకు విరుద్ధంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక తవ్వకాల వల్ల వాగు సహజ స్వరూపం దెబ్బతినడంతో పాటు పరిసర ప్రాంతాల్లో భూగర్భజలాల నిల్వలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులు స్పందించి కల్లెడ ఆకేరు వాగులో జరుగుతున్న ఇసుక తవ్వకాలపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలి. తవ్వకాలు జరుగుతున్నట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాగు సహజ వనరులను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీలు

- పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- రికార్డులు, అనుమతి పత్రాల పరిశీలన





హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06, (ప్రజాజ్యోతి) : పీసీపీఎన్‌డీటీ చట్ట నిబంధనలను ప్రతి స్కానింగ్ కేంద్రం తప్పనిసరిగా పకడ్బందీగా అమలు చేయాలని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజిత సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు శుక్రవారం హనుమకొండ పట్టణంలోని పలు స్కానింగ్ కేంద్రాలను ఆమె సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో చట్టం అమలవుతున్న తీరును పరిశీలించడంతో పాటు రికార్డులు, రిజిస్టర్లు, స్కానింగ్ వివరాలు, అనుమతి పత్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, లింగ నిర్ధారణ వివరాలను వెల్లడించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. స్కానింగ్‌కు సంబంధించిన ఫారమ్-ఎఫ్‌తో పాటు ఇతర రికార్డులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, ప్రతిరోజూ ఫారమ్-ఎఫ్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. చెల్లుబాటయ్యే అనుమతులతోనే స్కానింగ్ కేంద్రాలు నిర్వహించాలని, ప్రతి కేంద్రంలో పీసీపీఎన్‌డీటీ చట్టానికి సంబంధించిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.చట్ట నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడపిల్లల జనన నిష్పత్తిని కాపాడటం, లింగ వివక్షను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకురాలు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

తీర్మానాలు లేవు..నిబంధనలు లేవు

సంగెం మండలంలో సర్పంచుల ఏకపక్ష నిర్ణయాలపై ఉపసర్పంచులు వార్డు సభ్యుల ఆగ్రహం..?

- నిబంధనలు తుంగలో..ఏకపక్ష నిర్ణయాలు!

- తీర్మానాలు లేవు.. గ్రామసభలు లేవు!

- సొంత ఇండ్లలో బతుకమ్మలు.. పంచాయతీ నిధుల దుర్వినియోగం!

- సంతకాలు పెట్టేది లేదు.. పాలకవర్గాల హెచ్చరిక!

- కలెక్టర్‌కు ఫిర్యాదుకు సిద్ధం!

సంగెం, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) : మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో సర్పంచుల ఏకపక్ష నిర్ణయాలపై ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..? గ్రామ పంచాయతీ రాజ్ చట్ట నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి కనీస తీర్మానాలు లేకుండా, గ్రామసభలు నిర్వహించకుండా సర్పంచులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పాలకవర్గ సభ్యులు మండిపడుతున్నారు.



ఇండ్లలో బతుకమ్మలు-పంచాయతీ నిధులు : మండలంలోని కొన్ని గ్రామాలలో సర్పంచులు తమ సొంత ఇండ్లలో బతుకమ్మలను పేర్చి, ఆ ఖర్చులను గ్రామ పంచాయతీ ప్రభుత్వ నిధుల ఖాతాలో చూపిస్తూ నిధులు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ అభివృద్ధికి వాడాల్సిన నిధులను నిబంధనలకు విరుద్ధంగా సొంత పనులకు వాడుకుంటున్నారని వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





సంతకాలు పెట్టేది లేదు-పాలకవర్గాల హెచ్చరిక : సర్పంచుల ఏకపక్ష ధోరణిని నిరసిస్తూ, గ్రామ పంచాయతీకి సంబంధించిన ఎలాంటి చెక్కులపై గానీ, నిధుల విడుదలకు సంబంధించిన పత్రాలపై గానీ తాము సంతకాలు చేసేది లేదని ఉపసర్పంచులు, పాలకవర్గ సభ్యులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదుకు సిద్ధం : నియమ నిబంధనలు పాటించకుండా, వార్డు సభ్యులను సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్న సర్పంచుల తీరుపై జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేసేందుకు మండలంలోని ఉపసర్పంచులు, వార్డు సభ్యులు సిద్ధమవుతున్నారు. తమకు న్యాయం జరిగే వరకు పంచాయతీ నిధులపై పారదర్శకత వచ్చే వరకు పోరాడుతామని వారు హెచ్చరించారు.

జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గ్రామ సర్పంచ్ షీలా హేమలత రత్నాకర్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 6 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామపురం గ్రామంలో శుక్రవారం జలసిరిలో భాగంగా కమ్యూనిటీ ఇంకుడు గుంతలు మరియు బోర్ వాటర్ రీఛార్జ్ లకు ఎంపీడీవో, ఎంపీఓ సలహాలతో ముగ్గులు పోయించి పనులు ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ శీల హేమలత రత్నాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాక శ్రీనివాస్ ఎంపీఓ కూచన ప్రకాష్ మిషన్ భగీరథ ఏ ఈ నోముల రాజేందర్, ఈసీ ప్రవీణ్, పంచాయతీ సెక్రటరీ మొహీసుద్దీన్, ఉప సర్పంచ్ భూక్య లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత, చెడుపాక యాకయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ ఎంఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక



వెంకటాపూర్ నవంబర్ 06(ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నూతన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్)మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వెంకటాపూర్ మండల అధికార ప్రతినిధి గడ్డమీది అశోక్ మాదిగ అధ్యక్షత నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ములుగు జిల్లా కో ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల హక్కుల సాధన,విద్యా రంగంలో సమాన అవకాశాల కల్పన, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా ఎమ్మెస్ఎఫ్ ఉద్యమాన్ని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వారి హక్కుల సాధనకు నూతన మండల కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన ఎంఎస్ఎఫ్ మండల కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో విద్యార్థుల గొంతుకగా నిలిచి అనేక విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎంఎస్ఎఫ్ మండల కమిటి అధ్యక్షుడిగా బోయిని శివ మాదిగ, ఉపాధ్యక్షుడిగా మైస హరి ప్రసాద్ మాదిగ,అధికారప్రతినిధి కాడపాక తనుష్ మాదిగ,కోశాధికారి చందు మాదిగ,కార్యదర్శి సిరిపెల్లి లక్కీ మాదిగ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గడ్డమీది దేవేందర్ మాదిగ,రాసపల్లి రిశ్వంత్ మాదిగ,సామర్ల ప్రశాంత్ మాదిగ,రామ్ చరణ్ మాదిగ, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

కొండపర్తి పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

రికార్డులు, మందుల నిల్వల పరిశీలన..



హనుమకొండ జిల్లా ప్రతి నిధి, నవంబర్ 06, (ప్రజా జ్యోతి): జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కొండపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సంద ర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ఫార్మసీ విభా గాన్ని సందర్శించి మందుల నిల్వలు, పంపిణీ రికార్డులను తనిఖీ చేశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉం దేలా చూడాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

అనంతరం కేంద్రంలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. మాతా శిశు ఆరోగ్య సేవలు, సాధారణ టీకాల కార్యక్రమం, హెచ్‌పీవీ టీకాలు, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, టీబీ ముక్త్ భారత్, హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నివారణ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని వైద్యాధికారి, సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా అందుబాటులో ఉండాలని సూచించారు.



ఆల్ ఇండియా కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల జయప్రదం చేయాలి

ఆలేరు మండల కేంద్రంలో సిపిఎం బైక్ ర్యాలీ
నవంబర్ ,15న లక్ష మందిరైతులుతో బహిరంగ సభ
దూపటి వెంకటేశ్ సిపిఎం మండల కార్యదర్శి

ఆలేరు నవంబర్ 6 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శుక్ర వారం రోజున ఏఐకే ఎస్ 36 మహాసభలను జయప్రదం కోరుతూ,, సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన సభలో పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల పురిటి గడ్డ అయిన నల్లగొండ పట్టణంలో నవంబర్ 15 నుండి 18 వరకు జరిగే అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు నిర్వహిస్తూ మన్నారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందని దీనికి వేలాది మంది రైతులు వ్యవసాయ కూలీలు పేదలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, జాతీయోద్యమ స్ఫూర్తితో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా 1936లో ఏర్పడిన అఖిల భారత కిసాన్ సభ నేటికీ 90 ఏళ్ల పూర్తి చేసుకుందని ఈ కాలంలో అనేక రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించి తెలంగాణలో మహత్తర సాయుధ రైతాంగ పోరాటాన్ని, బెంగాల్లో తేభాగా, కేరళలో పున్న ప్రవాయిలార్ , మహారాష్ట్రలో వరలి ఆదివాసుల పోరాటం, ఇటీవల నాసిక్ మహారాష్ట్ర రైతాంగ ఉద్యమాలు, రాజస్థాన్లో, తమిళనాడు ఢిల్లీలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 750 మంది రైతుల బలిదానం చేసి పోరాడి నల్ల చట్టాలను వెనక్కి కొట్టి నటువంటి ఘనమైన చరిత్ర కలిగిన రైతు సంఘం మహాసభలు చారిత్రాత్మకమైన తెలంగాణ



లోని నల్లగొండలో జరుగుతున్నాయని తెలిపారు. కనీస మద్దతు ధరలు చట్టం చేయాలని రైతులకు రుణ విమోచన చట్టం చేయాలని, రైతు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని , మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విద్య సవరణ చట్టాన్నిఉపసంహరించుకోవాలని, 50 ఏళ్ల నిండిన వ్యవసాయ కూలీలకు, పేద, మధ్యతరగతి రైతులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పత్తి వంట నూనెల దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించాలని, సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయాలని, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని , కనీస మద్దతు ధరల చట్టం చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని మహాసభలో 29 రాష్ట్రాలకు సంబంధించిన రైతు ఉద్యమంలో అనేక అనుభవాలు పండిన కాకలు తీరిన రైతు ఉద్యమ నాయకులు పాల్గొని భవిష్యత్తు కార్యాచరణను దశ దిశను నిర్దేశించనున్నాయని పేర్కొన్నారు. స్థానిక పార్టీ. కార్యాలయం నుండి ప్రారంభమైనటువంటి బైక్ ర్యాలీ దుర్గమ్మ గుడి వరకు, బస్టాండ్ మీదుగా గేట్ వరకు అక్కడి నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద బైక్ ర్యాలీ ముగింపు సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సూదగాని సత్య రాజయ్య,నల్ల మాస తులసయ్య, పిక్క గణేష్, సంగీరాజు, చౌడ బోయిన యాదగిరి, పాక్స్ డైరెక్టర్ బొమ్మ కంటి లక్ష్మి నారాయణ, మిట్ట శంకరయ్య,పొన్నాల లక్ష్మయ్య, కొండం సుధాకర రెడ్డి , కాల్వ శ్రీనివాస్ రెడ్డి గ్యార భాస్కర్, మధ్య బోయిన ఉప్పలయ్య, నిడిగొండ వాలి, బ్రహ్మ చారి, దండు ఐలయ్య, ఎరుకల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

దూడలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

ఆలేరు నవంబర్ 6 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో శుక్రవారం పశువైద్యాధికారి డాక్టర్ చైతన్య , గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు , దూడలకు



ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 65 దూడలకు నట్టాల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక పశు గణాంక అధికారి క్రాంతి రేఖ, ఉప సర్పంచ్ ఇస్తారీ, వడ్ల స్వామి, చౌడబోయిన ఉపేందర్ ,నాగరాజు ,ఆంజనేయులు ,కనకయ్య, దేవయ్య ,రాజు , గోపాల మిత్రులు స్వామి అశోక్ సుధాకర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు విద్యుత్ ఏఈగా మణికంఠ

ఆలేరు నవంబర్ 6 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి విద్యుత్ ఏ ఈ గా మణికంఠ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు పట్టణంతో



పాటు గ్రామాలలో ఏ విద్యుత్ సమస్య ఉన్న తమకు తెలియజేయాలన్నారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్య రాకుండా చూసుకుంటానన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలంటూ... రోడ్డెక్కిన రైతన్న

కోదాడ –జడ్చర్ల రహదారి పై నిరసన

మిర్యాలగూడ, నవంబర్ 06,(ప్రజాజ్యోతి):
ఆరుగాలం శ్రమించి..ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి మిల్లలకు తీసుకొచ్చిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించక పోవడం తో ఆగ్రహించిన రైతంగం రోడ్డెక్కి నిరసన చేపట్టిన కార్యక్రమం శుక్రవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ వద్ద





జరిగింది. ఎల్ నినో ప్రభావంతో సక్రమంగా సాగునీరు లేకపోయినా, పరిస్థితులు అనుకూలించకపోయినా రైతులు ఎంతో శ్రమకోర్చి సన్నధాన్యం పండించి తీసుకువస్తే క్వింటాకు 3,500 మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపిస్తూ పలు గ్రామాలకు చెందిన రైతులు కోదాడ – జడ్చర్ల హైవేపై నిరసనకు దిగారు. బహిరంగ మార్కెట్లో ఎల్ నినో సాకుతో బియ్యానికి అమాంతం రేట్లు పెంచిన మిల్లర్లు, మొదట క్వింటాకు 4,000లకు పైగా ధర చెల్లించారని, ధాన్యం ఎక్కువ రావడం తో మిల్లర్లు సిండికేట్ గా మారి రైతుల ధాన్యానికి మాత్రం గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. తమ ధాన్యానికి క్వింటా కు 4 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల ధర్నాతో కోదాడ – జడ్చర్ల రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు నిలిచి పోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రైతులకు నచ్చ చెప్పారు. మిల్లర్లు మద్దతు ధర కల్పించేందుకు సానుకూలంగా స్పందించడంతో రైతులు ఆందోళన విరమించారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

సూర్యనారాయణ రెడ్డి

భువనగిరి,నవంబర్ 6(ప్రజాజ్యోతి):
భువనగిరి పట్టణం లోని జీనియస్ పాఠశాల లొ 14, నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాగృతి విద్య సంస్థ ల అధినేత జీనియస్ పాఠశాల కరెస్పండెంట్ ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలనిడా,బి సూర్య నారాయణ రెడ్డి అన్నారు14 నవంబర్ బాలల దినోత్సవం పురస్క రించుకొని శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన క్రీడా పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో మానసిక ప్రశాంతతతో పాటు ఏకాగ్రత పెంపుం దుతుందని అన్నారు.ప్రతి విద్యార్థి ప్రతిరోజు ఏదో ఒక క్రీడల్లో పాల్గొనడం వల్ల మనసుకు ఉల్లాసంతో పాటు,శారీరక అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి సుచరిత ఏవో జి,రవి పీఈటీలు,కే,శ్రీకాంత్ కే కృష్ణ కే,మౌనిష జి,వనజ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



పెసర, మినుము సాగుతో రైతులకు మేలు

శాస్త్రవేత్తలు చంద్రశేఖర్,శివ ప్రసాద్

గరిడేపల్లి,నవంబర్ 06 (ప్రజా జ్యోతి):
పెసర,మినుము వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు తక్కువ నీటి వనరులతో అధిక దిగుబడులు,లాభాలు





పొందవచ్చని వ్యవసాయ శాస్త్ర వేత్తలు చంద్రశేఖర్,శివప్ర సాద్ సూచించారు.శుక్ర వారం సూర్యా పేట జిల్లా గరిడేపల్లి రైతు వేదిక లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగా ణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వ ర్యంలో హుజూర్నగర్ వ్యవసాయ కళా శాల,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు 'రైతు పొలాల్లో ఆవిష్కరణ లు' కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పెసర,మినుము విత్తన కిట్లతో పాటు నత్రజనిని స్థిరీకరించే సూక్ష్మజీవు ల మిశ్రమాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ సూక్ష్మజీవుల మిశ్రమాన్ని వినియోగించ డం వల్ల నేలలో నత్రజని స్థిరీకరణ జరిగి యూరియా వంటి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని,భూసారం మెరుగు పడుతుందని వివరించారు. పంట మార్పిడి విధానాన్ని పాటించడం వల్ల తదుపరి పంటలో కలుపు మొక్కలు చీడ పీడల ఉధృతి తగ్గుతుందని తెలిపారు.రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించి పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచిం చారు.ప్రస్తుత ఎల్ నినో పరిస్థితులకు అనుగుణంగా నీటి ఎద్దడిని తట్టుకునే పంటలను సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.ప్రీతమ్ కుమార్,క్లస్టర్ వ్యవ సాయ విస్తరణ అధికారులు శిరీష, సంధ్య,రైతులు నలబోలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే సొంతింటి కల సాకారం

నిరుపేద కుటుంబాల్లో ఆనందం నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):
ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కళ కాంగ్రెస్ పాలనలోనే నెరవేరుతోందని ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. సొంతిల్లు అనేది ప్రతి పేద కుటుంబం ఎన్నో ఏళ్లుగా కంటున్న కల అని,ఆ కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకం వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతోందని పేర్కొన్నారు.శుక్రవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు జంగాల కాలనీకి చెందిన కొండపల్లి శివ–సరిత దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని ప్రారంభించి,గృహ యజమానులైన శివ–సరిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ,ఆర్థిక ఇబ్బందులతో సొంతింటి నిర్మాణానికి నోచుకోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారు డికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.సొంతింటి కల నెరవేరినప్పుడు ఆ కుటుంబంలో కలిగే ఆనందం వెలకట్టలేనిదని, పేదల సంక్షేమం,వారి జీవన



ప్రమాణాల మెరుగుదలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,బంధు వులు పాల్గొన్నారు.

నిర్దేశిత రేట్లకు విక్రయించే 'ప్రభుత్వ సన్న బియ్యం ఔట్ లెట్ ' ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే లు

మిర్యాలగూడ, నవంబర్ 06,(ప్రజాజ్యోతి):
ఎల్ నినో నేపథ్యంలో నిత్యావసర సరుకుల ధరలు ప్రత్యేకించి



బియ్యం ధరలను నియంత్రించి అమ్మాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా, మిర్యాలగూడలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు బియ్యం అమ్మేందుకు ఔట్ లెట్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం అయన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్)తో కలిసి మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనం లో ఏర్పాటు చేసిన ప్రభుత్వం నిర్దేశించిన ధరల బియ్యం ఔట్ లెట్ ను ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బియ్యం ధరల నియంత్రణలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రభుత్వం సూచించిన ధరలకే ప్రజలకు బియ్యాన్నిఅందుబాటులో తెచ్చేందుకు ముందుకు రావడం పట్ల అభినందించారు . నిర్దేశించిన ధరలతో ఏర్పాటుచేసిన బియ్యం అవుట్లెట్లు ఎల్ నినో ముగిసే వరకు కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి పేదవాడికి బియ్యం అందుబాటులో ఉండాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం బియ్యం ధరలనునిర్దేశించిందని , ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు కేజీ 66 రూపాయలకు బియ్యం అమ్మే విధంగా ఔట్లెట్లు ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనేమొదటిసారిగా మిర్యాలగూ



డలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు బియ్యం అవుట్ లెట్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. పేద ప్రజలను ఆదుకునేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన దగ్గరకు రావాలని తెలిపారు.రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే పేద, మధ్యతరగతి, ఉన్నత తరగతులకు టుంబాలకు బియ్యం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఎవరు ఎంత బియ్యం కోరిన, ఎన్ని లారీలు కావాలన్నా సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.
రైస్ మిల్లర్ల సంఘం కార్యదర్శి బాబి మాట్లాడారు.వారి వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణారెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం క్షేమం కోసం మృత్యుంజయ హోమం

నల్లగొండ నవంబర్ 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం రెండు వేర్వేరు ప్రమాదాల నుంచి సురక్షితంగా బయటపడటంతో ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ కేతేపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేతేపల్లి మండలం ఉప్పలపహాడ్ సమీపంలోని ప్రసిద్ధ



బంగారు మైసమ్మ ఆలయంలో మృత్యుంజయ హోమం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కిషన్ కు సిఐటియు నాయకుల సంతాపం

చిట్యాల నవంబర్ 6 ప్రజాజ్యోతి:
చిట్యాల మున్సిపల్ వర్కర్ గా పనిచేస్తున్న మీసాల కిషన్ (52) అకాల మరణం పట్ల సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం తమ పని ముగించుకుని ఇంటికి వెళ్ళిన కిషన్ ఆకస్మాత్తుగా కింద పడిపోగా హుటాహుటిన నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తీసుకుపోయినా మృతి చెందడం బాధాకరం అని అన్నారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ నెల



పదిహేను రోజుల వ్యవధిలోనే ముగ్గురు మున్సిపల్ కార్మికులలు వివిధ కారణాలతో చనిపోవడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.కిషన్ కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు అని తెలిపారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పాల లక్ష్మయ్య,జన్నపాల జ్యోతి, బాకీ అందాలు, మేడి శోభ,జిట్ట నరేష్, రుద్రవరం నర్సింహా, మల్లేష్, అందాలు,పద్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వీబీజీరామ్జీ పథకం పనులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు

వాయిలసింగవరం గ్రామంలో వీబీజీరామ్జీ పథకం పనుల పరిశీలన

అనంతగిరి, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):
అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో వీబీజీరామ్జీ పథకం పనులను శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకారం పనులు చేయాలని సగటు కూలీ 308 రూపాయలు పొందాలని ఆయన కూలీలకు సూచించారు. ఎల్ నినో ప్రభావం వలన అనంతగిరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినందువలన పని దినాలను 100 రోజులనుండి 125 రోజులకు పెంచడం జరిగిందని తెలిపారు. అలాగే వీబీజీరామ్జీ పథకంలో పశువులకు పశుగ్రాసం పెంచుకొనుటకు ఆసక్తి ఉన్న రైతులు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. అలాగే ఉమ్మడి జాబ్ కార్డులో ఉండి వివాహం అయిన వారు కొత్త జాబ్ కార్డుల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ వీబీజీరామ్జీ పథకం సీనియర్ మేట్ చింతా సునిత, మాజీ 6వ వార్డు సభ్యురాలు కొల్లు స్వప్న ,మేట్లు కొల్లు సుబ్బారావు, గడ్డం వీరబాబు చవ్వా త్రివేణి మరియు కూలీలు పాల్గొన్నారు



విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ స్పష్టత నివ్వాలి

★ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమ నేత సాలూర ఇల్తెపు గంగారం



బోధన్ (ప్రజాజ్యోతి) నవంబర్. 6: ఎలినో ప్రభావంతో వర్ష బావ పరిస్థితుల వలన ప్రభుత్వం మరియు అధికారులు వరికి బదులుగా ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను వేసుకోవాలని అవగాహన కల్పిస్తున్న సందర్భంగా విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టతను ఇవ్వాలని అప్పుడే రైతు ఎన్ని ఎకరాలు సాగు చేయాలో ఒక నిర్ణయానికి వచ్చే అవకాశాలు ఉంటాయని సాలూర మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఉద్యమ నేత ఇల్తెపు గంగారం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రైతు వారిగా మండల కేంద్రంలోని రైతు వేదికలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులే రైతుకు విద్యుత్ సరఫరా చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమయ్యారని విమర్శలు చేస్తూ వచ్చిన వీడియోలు సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు.ఈ సందర్భం విద్యుత్ సరఫరా విషయంపై రైతులు ప్రభుత్వాన్ని ఏ విధంగా నమ్మాలో అర్థం కావడం లేదని విమర్శలు చేశారు.ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారుల ఇండ్లలో ఏసీలు, ఫ్రిజ్జులు, ఇతరత్రా విద్యుత్ సామాగ్రిని బందు చేసుకొని రైతులకు కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు సాగు చేసే విషయంలో ఆంక్షలు విధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవా చేశారు.చిన్న సన్నకారు రైతుల ధాన్యం రోడ్లపైనే మగ్గుతుందని,దళారులు పెద్ద రైతుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్న సందర్భం కళ్లకు కట్టుతుందన్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఆర్భాటాలకు కాకుండా చిన్న సన్నకారు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి బోనస్ అందించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చట్ట చేపట్టడానికి వెనుకాడబోమని ప్రభుత్వాన్ని నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలో సాలుర గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చందూర్ సాయరెడ్డి,నాయకులు ముత్యాల దత్తాద్రి,కన్నె పోశెట్టి,ఎల్మ దతాద్రి లు ఉన్నారు.

పదేళ్ల పోరాటానికి ఫలితం

స్టేషన్ తండాకు అదనపు గదుల ప్రతిపాదన

★ నరేంద్ర మోదీ నాయకత్వంలోనే గ్రామ అభివృద్ధి సాధ్యమైంది: సర్పంచ్ భారతి జగత్ సింగ్



ఇందల్వాయి (ప్రజాజ్యోతి) నవంబర్. 6 ఇందల్వాయి: మండలంలోని స్టేషన్ తండా గ్రామపంచాయతీ పరిధిలో అదనపు గదులు, కాంపౌండ్ వాల్, హాల్, కిచెన్ షెడ్, వాష్‌రూమ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు రావడం పదేళ్ల గ్రామస్తుల పోరాటానికి ఫలితమని గ్రామ సర్పంచ్ భారతి జగత్ సింగ్ అన్నారు. 2016 నుంచి 2026 వరకు అదనపు గదుల నిర్మాణం కోసం ఎంపీడీవో, విద్యాశాఖ అధికారులు, ఎమ్మెల్యేలతో పాటు పలువురు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా తమ సమస్యను ఎవరూ పట్టించుకోలేదని ఆమె తెలిపారు. ఎన్నో ఏళ్లుగా చేసిన ప్రయత్నాలు ఫలించని పరిస్థితిలో, ప్రస్తుతం కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలో వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా తమ గ్రామానికి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు రావడం సంతోషంగా ఉందన్నారు.ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్, మండల అధ్యక్షుడు శ్రీనన్న, మాజీ మండల అధ్యక్షుడు నాయుడు రాజన్నలకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో అదనపు గదులతో పాటు సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు కూడా కృషి చేస్తామని భారతి జగత్ సింగ్ తెలిపారు. ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆలోచించి తమ అడుగులు వేయాలని ఆమె కోరారు.



కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 6 ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన స్వర్గీయ పొట్టోళ్ల రాజయ్య కుటుంబానికి చెందిన, పుష్పలత చిన్న కుమార్తె, అరగొండ గ్రామానికి చెందిన యువ నాయకుడు నరేందర్ సోదరి ఎంగేజ్‌మెంట్ వేడుకకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు,తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గారితో పాటు స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



మృతుడు కుటుంబానికి

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ప్రజా జ్యోతి, లింగంపేట్ నవంబర్ 6 లింగంపేట్ మండలం పోతాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, స్థానిక డైరెక్టర్ ఆకుల లక్ష్మీనారాయణ ఇటీవల మృతి చెందారు.ఈ నేపథ్యంలో శుక్రవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పోతాయిపల్లిలోని వారి నివాసానికి వెళ్లి, ఆకుల లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

నవంబర్ 5న తెలంగాణ రాష్ట్ర

పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు

★ క్రీడాకారులకు వసతి సౌకర్యాల ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

బోధన్ (ప్రజాజ్యోతి) నవంబర్. 6 నవంబర్ 5 న తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 ముగింపు వేడుకల నేపథ్యంలో నిజామాబాద్‌కు విచ్చేయనున్న వివిధ జిల్లాలు , యూనిట్లకు చెందిన పోలీస్ క్రీడాకారులకు అవసరమైన వసతి సౌకర్యాల ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య, ఐ.పి.యస్, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జానకంపేటలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించి , క్రీడాకారుల బస కోసం చేపడుతున్న ఏర్పాట్లను నేడు ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతి గదులు , తాగునీరు , పారిశుద్ధ్యం , విద్యుత్ , మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఆతిథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని , ప్రతి విభాగానికి ప్రత్యేక బాధ్యతలు కేటాయించి సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. 5న తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026ను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సమగ్ర ఏర్పాట్లు చేస్తోందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీ శ్రీనివాస్ , సి.టి.సి ఎ.సి.పి రాజశేఖర్ , బోధన్ రూరల్ సీఐ విజయబాబు , రుద్రూర్ సీఐ శ్రీ కృష్ణ , బోధన్ ఎస్సైఓ వెంకట నారాయణ , ఏడపల్లి ఎస్సై శ్రీమతి రమ తదితరులు పాల్గొన్నారు.



పీఏసీఎస్ పాలకవర్గం తొలి కార్యాచరణ సమావేశం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 6 లింగంపేట: మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రూజూ) ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం చైర్మన్ మణిగిరి నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం అభివృద్ధి కార్యక్రమాలు, రైతులకు అందించే సేవల విస్తరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సీఈఓ తదితరులు పాల్గొన్నారు. సంఘం బలపడేందుకు, సభ్యులకు మెరుగైన సేవలు అందించడానికి భవిష్యత్తులో చేపట్టాల్సిన వివిధ సంస్కరణలపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.



ఎల్ నినో ప్రభావంతో తలెత్తే పరిస్థితులను

ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలి

★ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

★ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

★ కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులతో దీపావళి వేడుకలు నిర్వహించాలి

★ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :- ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడి, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, గృహ నిర్మాణం, వీబీ-జీ రామ్ జీ, చేయూత పింఛన్లు, భూసేకరణ, సివిల్ వర్క్స్ పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేతిపంపుల మరమ్మతులు చేపట్టడంతో పాటు, పైప్‌లైన్ లీకేజీలను వెంటనే అరికట్టాలని ఆదేశించారు. నీటి సంరక్షణలో భాగంగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, బోరుబావుల వద్ద సోక్‌పిట్లు, బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టి భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని సూచించారు. వీబీ-జీ రామ్ జీ పథకం కింద ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. జలసిరి పనులను విస్తృతంగా చేపట్టడం ద్వారా నీటి సంరక్షణకు మరింత దోహదపడాలని సూచించారు. చేయూత పథకం కింద కొత్తగా అందిన పింఛన్ దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా, పారదర్శకంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని సూచించారు. నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు ఈ దీపావళి పండుగను జరుపుకునేలా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే, పీఎం శ్రీ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులతో పాటు ఇతర ప్రభుత్వ అవసరాలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు టి.ఎల్. సంగీత, ఆర్. పాండు, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, డీఆర్‌డీఏ శాఖల అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు, ప్రజలకు తీరని నష్టం

★ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం ★ రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలి



జహీరాబాద్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి న్యూస్) ఎల్‌నినో ప్రభావంతో ఈ వర్షాకాలం లో సరైన వర్షాలు కురవకపోవడంతో జహీరాబాద్ నియోజక వర్గంతో పాటు సంగారెడ్డి జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సాధారణ వర్షపాతంతో పోలిస్తే వాస్తవ వర్షపాతం గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా చెరువులు, కుంటల్లో నీరు లేక అనేక చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. భూగర్భ జలమట్టం కూడా భారీగా పడి పోయింది. ఈ పరిస్థితులన్నీ ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక,నీటి నిర్వహణలో నిర్లక్ష్యం మండలాల వారీగా వర్షపాతం వివరాలు చుస్తే జహీరాబాద్ నియోజక వర్గంలోని ఐదు మండలాల్లో సాధారణ వర్షపాతం, వాస్తవ వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. న్యాల్కల్ మండలంలో సాదారణ వర్షం పాతం 611.8 మీ మీ -వాస్తవ వర్షపాతం 377.4మీ.మీ, జహీరాబాద్ మండలంలో సా.వర్షపాతం 684.4 మీ. మీ-వా.వర్షా పాతం 272.5 మీ.మీ, మొగుడంపల్లి మండలంలో సా.వర్షపాతం 699.1మీ. మీ-వా.వర్షపాతం 482.7, కోహీర్ మండలంలో సా.వర్షపాతం 611.4-వా. వర్షపాతం 309.6, ఝరాసంగం మండలంలో సా.వర్షపాతం 597.9 -వా. వర్షపాత 383.4, సంగారెడ్డి జిల్లా సాధారణ సగటు వర్షపాతం 772.2 మి.మీ. కాగా, వాస్తవంగా కురిసింది కేవలం 569.3 మి.మీ. మాత్రమే. అంటే 202.9 మి.మీ. వర్షపాతం లోటు, సుమారు 26.3 శాతం నమోదైంది.వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు లేకుండా పోవడంతో భూగర్భ జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంగారెడ్డి జిల్లాలో గతంలో సగటున 6.26 మీటర్ల లోతులో లభించిన భూగర్భ జలాలు ప్రస్తుతం 12.96 మీటర్ల లోతుకు వెళ్లాయి. దీంతో బోరు బావులపై ఆధారపడే రైతులకు సాగునీటి సమస్య తీవ్రంగా మారింది. జహీరాబాద్ ప్రాంతంలో ప్రధానంగా సాగు చేసే చెరుకు, పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆలుగడ్డ,పంటలకు నీటి కొరత ఏర్పడటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడులు తగ్గిపోతాయనే ఆందోళనలో ఉన్నారు. ముఖ్యంగా చెరుకు వంటి దీర్ఘకాలిక పంటలకు నీటి కొరత ఏర్పడి రైతులకు భారీ ఆర్థిక నష్టం తప్పడం లేదు. సింగూర్ లో మరమ్మత్తుల పేరుతొ ఉన్న నీటిని ఖాళీ చేయడంతో 30 టీఎంసీల సామర్థ్యం ఉన్న సింగూరులో మిగిలింది 2.5 టీఎంసీలే!ఇది ప్రభుత్వ అన్నాలోచిత నిర్ణయానికి నిదర్శనం సంగారెడ్డి జిల్లాకు తాగునీరు, సాగునీటి భద్రత కల్పించడంలో కీలకమైన సింగూరు ప్రాజెక్టు పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. సుమారు 30 టీఎంసీల పూర్తి నిల్వ సామర్థ్యం ఉన్న సింగూరు ప్రాజెక్టులో ప్రస్తుతం కేవలం 2.5 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలుస్తోంది. ఇందులో సుమారు 0.8 టీఎంసీలు డెడ్ స్టోరేజీగా ఉంటే, వినియోగానికి అందు బాటులో ఉండేది కేవలం 1.7 టీఎంసీలు మాత్రమే. వర్షాభావ పరిస్థితులు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిసినప్పుడు సింగూరు ప్రాజెక్టు గేట్లు, కాలువలు, పంపులు తదితర వ్యవస్థల మరమ్మతులను ముందు గానే చేపట్టి ఉండాల్సింది. గోదావరి నదిలో అందు బాటులో ఉన్న నీటిని ప్రభుత్వం రాజకీయ కారణాలతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే భావనతో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించు కోకుండా వదిలేశారు, ప్రభుత్వ అసమర్థత వల్ల నీటి వనరులు తగ్గిపోయాయి కాబట్టి రైతులు ప్రజలు బాగా ఆలోచించి అధిక నీటి అవసర మున్న పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ప్రోత్సా హించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియో గించుకోవాలి. ముందస్తు ప్రణాళిక లేకుండా చివరి నిమిషంలో స్పందించడం వల్ల రైతులకు,ప్రజలకు జరిగే నష్టాన్ని నివారించ లేమని అన్నారు,ప్రభుత్వం స్పందించి నష్ట పోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందివ్వాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు శివకుమార్, యం.మల్లేశం, పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితుడుకి ఏడాది జైలు శిక్ష

★ మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి కోర్టు తుది తీర్పు



కొండాపూర్ ప్రజా జ్యోతి మునిదేవునిపల్లి గ్రామంలో చోటుచేసుకున్న దాడి ఘటనకు సంబంధించి నమోదైన కేసులో న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడు పడమటి అశోక్ రెడ్డికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. వివరాల్లోకి వెళితే.. 2021 సంవత్సరంలో మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన మాల అంజయ్య తన వ్యవసాయ పొలంలో మొక్కజొన్న పంట వేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన పడమటి అశోక్ రెడ్డి కర్రతో అక్కడికి వచ్చి అంజయ్యతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో కర్రతో అంజయ్య తలపై కొట్టడంతో ఆయనకు గాయమైంది.ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 12/2021 కింద కేసు నమోదు చేశారు. అనంతరం కేసు న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. విచారణ పూర్తయిన నేపథ్యంలో ఈరోజు తుది తీర్పు వెలువడగా, నిందితుడు పడమటి అశోక్ రెడ్డికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఎస్ఐ సోమేశ్వరి పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

♦ మెరుగైన వసతులతో ప్రత్యేక లైబ్రరీకి కృషి చేస్తా
♦ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం





సిద్దిపేట అర్బన్, నవంబర్6 (ప్రజాజ్యోతి):- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా హాస్టల్‌లో ప్రత్యేక లైబ్రరీ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మార్తా, వైస్ ప్రిన్సిపాల్ మమత, కాంగ్రెస్ నాయకులు నిజాముద్దీన్ సామెల్ బయ్యారం యాదగిరి కొమ్ము యాదగిరి వంగపల్లి అశోక్ బాబు నవీన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ



నంగునూరు నవంబర్6(ప్రజా జ్యోతి):- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని , రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ అన్నారు. శుక్రవారం నాడు మండల పరిధి లోని రాజగోపాల్‌పేట, వెంకటాపూర్, అంక్షాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయడం సంతోషకరమన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు . ధాన్యంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలపై రైతులకు ముందుగానే అవగాహన కల్పించాలని అన్నారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పూజల గోపికృష్ణ స్పష్టం చేశారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, వ్యవసాయ రంగానికి అవసరమైన సహకారం అందిస్తూ రైతులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ రంగు అశోక్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు ఎండీ ఇమ్రాన్, జిన్నా శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి,జీవన్ నాయక్, ప్రభాకర్, రాజగోపాల్‌పేట సర్పంచ్ చేర్యాల వాణి రాధాకృష్ణ, అంక్షాపూర్ సర్పంచ్ పద్మ బుచ్చి వీరయ్య, ఉపసర్పంచ్ మల్లయ్య, వెంకటాపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్స్ చిన్న అజ్మత్, జనార్ధన్,అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాటన్ కనకయ్య, నరసింహారెడ్డి, విక్రమ్ రెడ్డి మండల వ్యవసాయ అధికారులు ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్స్ గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

♦ సుస్థిర అభివృద్ధికి చట్టపరమైన నిబంధనలు కీలకం ♦ వినాయక లా కాలేజీలో జాతీయ న్యాయ సదస్సులో ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి



కొండపాక, నవంబర్ 6 (ప్రజాజ్యోతి): పర్యావరణాన్ని మనం రక్షిస్తేనే అది మనల్ని కాపాడుతుందని, పర్యావరణ పరిరక్షణ సమాజంలోని ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్టారెడ్డి అన్నారు. వినాయక లా కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ న్యాయ సదస్సు శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. 'సుస్థిర అభివృద్ధి -- చట్టపరమైన దృక్పథం, కోణాలు' అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. సుస్థిర అభివృద్ధి సాధనలో చట్టపరమైన నిబంధనలు, పర్యావరణ పరిరక్షణ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పర్యావరణాన్ని ధ్వంసం చేసిన వారే దానిని పునరుద్ధరించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పులు ఇచ్చిందని గుర్తుచేశారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచ పర్యావరణం తీవ్ర ముప్పును ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గాలి, నీటితో పాటు సహజ వనరులు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు, న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు కూడా పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ విభాగం డీన్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వినాయక లా కాలేజీ చైర్మన్ డాక్టర్ రాజు, డైరెక్టర్ డాక్టర్ శేషురాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ రవీందర్ ప్రసాద్, సహాయ ఆచార్యులు బి. శారద, బి. సువర్ణ, జి. లింగం, సతీష్, పలువురు పరిశోధక విద్యార్థులు, న్యాయ విద్యార్థులు ఎముల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతోనే అధిక లాభాలు



చిన్నకోడూరు,నవంబర్6, (ప్రజాజ్యోతి):- రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ నూనెగింజల పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలనిభారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ జీ.డి. సతీష్ కుమార్ అన్నారు. జనజాతీయ గౌరవ దివస్--2026ను పురస్కరించుకుని శుక్రవారం చిన్నకోడూరు రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సమావేశం నిర్వహించారు. రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, నూనెగింజల పంటల సాగు తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీఓ చైర్మన్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, భద్రయ్య, కిష్టారెడ్డి, సీఈఓలు మల్లారెడ్డి, కృష్ణ, క్రాఫ్ సింక్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన
దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి







దౌల్తాబాద్,నవంబర్ 6 (ప్రజా జ్యోతి) ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని శౌరిపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా అనారోగ్య కారణాలతో మృతి చెందిన నక్క విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన తుమ్మ బాలరెడ్డి కుటుంబాన్ని కూడా ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు అండగా ఉంటామని, కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, మండల ఉపాధ్యక్షుడు దాకోల్ల ఆంజనేయులు గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్ద రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల మల్లేశం, తిర్మలాపూర్ సర్పంచ్ బండారు లాలూ, నాయకులు రైతన్న, తలారి యేసు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని కలిసిన మాచిన్‌పల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు



దౌల్తాబాద్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి) జిల్లా న్యాయ సేవాధికారి సమస్త నీ కలిసిన సర్పంచ్ బొక్కల నాగరాజు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మాచిన్‌పల్లి గ్రామ సర్పంచ్ బొక్కల నాగరాజు సిద్దిపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామస్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రజలకు అందాల్సిన న్యాయపరమైన సేవలు, చట్టాలపై అవగాహన తదితర అంశాలను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా సామాన్య ప్రజలకు న్యాయ సేవలు చేరువ కావాల్సిన ఆవశ్యకతపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి సౌజన్య గ్రామ సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రజలకు న్యాయపరమైన అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందని వివరించారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

♦ సర్పంచ్ పంజా స్వామి



దౌల్తాబాద్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి) రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సర్పంచ్ పంజా స్వామి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంజ స్వామి మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత సిబ్బంది సహకరించాలని కోరారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్,ఫాక్స్ కార్యదర్శి మల్లేశం, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, కర్ణాకర్ రెడ్డి, దుర్గారెడ్డి, ప్రతాపరెడ్డి, అజయ్, సాయికుమార్, నర్సింలు, నవీన్, రాజ్ కుమార్, గంగులు, గుట్టయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల ఆత్మగౌరవంతో చెలగాటమా...?

♦ కార్మికులను కింద కూర్చోబెట్టడంపై తీవ్ర ఆగ్రహం
♦ సిద్దిపేట డీఎం వ్యవహారశైలిపై మంత్రి పొన్నం సీరియస్
♦ లోతైన విచారణకు ఆర్టీసీ ఎండీకి మంత్రి ఆదేశాలు





హుస్నాబాద్, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):- ఆర్టీసీ కార్మికుల పట్ల దురుసుగా, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ప్రజా పాలనలో కార్మికుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తేల్చిచెప్పారు. సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం) కార్మికుల పట్ల వ్యవహరించిన తీరుపై శుక్రవారం ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిద్దిపేట డీఎం స్థాయి అధికారి తన కార్యాలయంలో దర్జాగా కుర్చీలో కూర్చుని, కార్మికులను కింద నేలపై కూర్చోబెట్టి మాట్లాడుతున్నట్లుగా వచ్చిన ఫోటోలు, సోషల్ మీడియా ప్రచారంపై మంత్రి తక్షణమే స్పందించారు. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీతో ఫోన్లో మాట్లాడిన మంత్రి పొన్నం.. పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆదేశించారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకం. వారిని గౌరవంగా చూడాల్సిన కనీస బాధ్యత ప్రతి అధికారిపై ఉంది. కార్మికుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదన్నారు. విచారణ నివేదిక ఆధారంగా ఘటనకు బాధ్యులుగా తేలిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అధికారులు కార్మికులతో గౌరవప్రదంగా, బాధ్యతాయుతంగా మెలగాలని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

♦ బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల నుండి బీజేపీలో చేరిక
♦ బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్



సిద్దిపేట అర్బన్, నవంబర్6 (ప్రజాజ్యోతి):- రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట బిజెపి జిల్లా కార్యాలయంలో ఎలుకతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్,కాంగ్రెస్ ల నుండి బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు.అందరూ పార్టీ కోసం కలిసి పనిచేయాలన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పాలన ప్రజలకు నచ్చడం లేదని రోజు రోజుకు అసంతృప్తి పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎన్నికలు ఎప్పుడైనా బిజెపి విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు రాంగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పచ్చిరొట్ట
పంటల సాగుపై అవగాహన

♦ నేల ఆరోగ్య పరిరక్షణతోనే అధిక దిగుబడులు సాధ్యం
♦ బస్వాపూర్‌లో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం





జగదేవ్‌పూర్,నవంబర్ 06 (ప్రజా జ్యోతి): రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు మేలని మండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు.నేల ఆరోగ్యాన్ని పరిరక్షించి పంటల దిగుబడులు పెంచడమే లక్ష్యంగా శుక్రవారం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ,గ్రామ సర్పంచ్ కవితలోలకర్ రెడ్డి అధ్యక్షతన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ,భూసార పరీక్షలు, నేల ఆరోగ్య పరిరక్షణ, వివిధ పంటల్లో సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, నీటి సంరక్షణపై రైతులకు వివరించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట సమన్వయకర్త, శాస్త్రవేత్త డాక్టర్ సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని నేలలు తేలికపాటి స్వభావం కలిగి ఉన్నాయని తెలిపారు. రైతులు వరి తర్వాత వరి సాగు చేయడం వల్ల భూమిలో పోషక విలువలు తగ్గడంతో పాటు పురుగులు, తెగుళ్ల ఉధృతి పెరిగి పంట దిగుబడులపై ప్రభావం పడుతోందని వివరించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు జీలుగ, జనుము, పిల్లిపెసర, అలసంద, ఉలవ, పెసర వంటి పచ్చిరొట్ట పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ పంటలు 50 శాతం పూత దశకు వచ్చినప్పుడు లేదా పూతకు ముందు భూమిలో కలియదున్నడం వల్ల నేల సారవంతం పెరుగుతుందని, భూమి భౌతిక స్థితిగతులు మెరుగుపడటంతో పాటు దీర్ఘకాలికంగా పంటల ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. జీలుగ, జనుము విత్తనాలు సకాలంలో అందుబాటులో లేకపోతే వాటి కోసం ఎదురుచూడకుండా పెసర పంటను సాగు చేసుకోవాలని సూచించారు. పెసర సాగు ద్వారా అదనంగా మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల దిగుబడి పొందడంతో పాటు, పచ్చిరొట్ట పంటగా కూడా ఉపయోగించుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట,నాబార్డు ఆధ్వర్యంలో విత్తనోత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు కేవిఎం-1638 రకం వరి విత్తనాలను అందజేశారు. నాణ్యమైన వరి విత్తనాలను ఉత్పత్తి చేసి ఇతర రైతులకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఎంపిక చేసిన రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించి పంట పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్, వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమ విద్యార్థులు,గ్రామానికి చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

నడుస్తున్న బస్సులో విద్యార్థుల కొట్లాట!

- భయాందోళనకు గురైన మహిళా కండక్టర్, డ్రైవర్
- ఎన్టీఆర్ కాలనీలో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు
- పట్టణ పోలీసులకు ఫిర్యాదు
- ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ, పోలీస్ సిబ్బంది



తాండూరు నవంబర్ 6 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు ఆర్టీసీ డీపోకు చెందిన బస్సు తాండూరు నుంచి తురుమామిడికి వెళ్లే ఆర్టీసీ బస్సులో తాండూరు పట్టణంలోని ఓ కళాశాలకు



చెందిన పలువురు విద్యార్థుల ఫైటింగ్ తో ఆ బస్సులో ఉన్న ప్రయాణికులు తోటి విద్యార్థినీలు ఆందోళనకు గురయ్యారు. దీంతో చేసేది లేక బస్సు డ్రైవర్ శేఖర్, మహిళ కండక్టర్ రాణి బస్సును పట్టణ శివారులోని ఎన్టీఆర్ సమీపంలో నిలిపివేయడంతో ప్రనికులు తోటి విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సులో తన్నులాటిన విద్యార్థుల తీరు చూస్తుంటే కిటికీలోంచి తోసి వేస్తారేమో అనే విధంగా తోపులాట జరగడంతో ఒకరిపై ఒకరు దూసుకునే ఆందోళనకరమైన పరిస్థితి వచ్చింది. స్థానికులు ఆర్టీసీ సిబ్బంది పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై నూమన్ అలీ, పోలీసు సిబ్బంది విద్యార్థులను సముదాయించి పంపివేశారు. దీంతో సదరు మహిళా కండక్టర్ ఊపిరి పీల్చుకున్నారు.

హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో చౌదర్పల్లిలో పాడి రైతులకు స్టీల్ పాల క్యాన్ల పంపిణీ

- పాడి రైతులకు ఉచితంగా రూ.2లక్షల ప్రమాద బీమా కల్పిస్తామని హామీ
- లీటరుకు రూ.50 పైసల బోనస్ తో పాటు డైరీ లోన్లు అందిస్తామని వెల్లడి
- ముఖ్య అతిథిలుగా పాల్గొన్న హెడ్ ప్రొక్యూర్మెంట్ రామ్మోహనరావు,రీజియన్ హెడ్ నర్సింగ్ రావు





తలకొండపల్లి,నవంబర్ 06 (ప్రజాజ్యోతి) : హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో పాడి రైతులకు స్టీల్ పాల క్యాన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెరిటేజ్ డైరీ హెడ్ ప్రొక్యూర్మెంట్ రామ్మోహనరావు,హైదరాబాద్ రీజియన్ హెడ్ నర్సింగ్ రావు,ఏరియా మేనేజర్ భాష హాజరయ్యారు. తలకొండపల్లి సీసీ పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో హెరిటేజ్‌లో పాలు పోసే పాడి రైతులకు స్టీల్ పాల క్యాన్లు పంపిణీ చేశారు. చాలా మంది రైతులు ఇప్పటివరకు ప్లాస్టిక్ క్యాన్లలోనే పాలు పోస్తున్నారని, దానివల్ల పాలు త్వరగా చెడిపోయి,వెన్న శాతం తగ్గి రైతులకు నష్టం వస్తుందని అధికారులు తెలిపారు.ప్లాస్టిక్ క్యాన్లతో పాలు చెడిపోయే ప్రమాదం ఉండగా,స్టీల్ క్యాన్లతో పాలు నాణ్యంగా,పరిశుభ్రంగా ఉంటాయని,పాలలో వెన్న శాతం కూడా తగ్గకుండా ఉంటుందని వివరించారు.అందుకే రైతులకు స్టీల్ క్యాన్లు అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు.స్టీల్ క్యాన్లను శుభ్రం చేయడం కూడా సులభమని,పాలు ఎక్కువ సేపు తాజాగా ఉంటాయని తెలిపారు.పాడి రైతులు రోజూ ఉదయం,సాయంత్రం పాలు పోస్తారని,పాలు నాణ్యంగా ఉంటేనే మంచి రేటు వస్తుందని అధికారులు గుర్తు చేశారు.ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ... హెరిటేజ్ డైరీలో పాలు పోసే ప్రతి పాడి రైతుకు ఉచితంగా రూ.2లక్షల ప్రమాద బీమా కల్పిస్తామన్నారు.రైతు కుటుంబానికి ఇది ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు.ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఈ బీమా అండగా నిలుస్తుందన్నారు.అదేవిధంగా సబ్సిడీ ద్వారా దాణా,కాల్షియం,మినరల్ మిక్చర్స్, నట్టల మందులు పంపిణీ చేస్తున్నామన్నారు.దీంతో పశువులు ఆరోగ్యంగా ఉండి,పాల దిగుబడి పెరుగుతుందన్నారు.పశువులకు సరైన పోషణ ఉంటేనే పాల దిగుబడి పెరుగుతుందని,రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలని,నట్టల మందులు వేసుకోవాలని రైతులకు సూచించారు.పశువులు అనారోగ్యం పాలైతే వెంటనే వెటర్నరీ డాక్టర్ ను సంప్రదించాలని,సొంత వైద్యం చేయవద్దని తెలిపారు.పాడి రైతులకు లీటరుకు రూ.50 పైసల చొప్పున బోనస్ అందిస్తున్నామన్నారు.పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి తోడుపాటుగా డైరీ లోన్లు అందించడం జరుగుతుందని తెలిపారు.కొత్తగా ఆవులు,గేదెలు కొనుగోలు చేయాలనుకునే రైతులకు,షెడ్ల నిర్మాణానికి లోన్లు అందిస్తామన్నారు.పాడి రైతులు కేవలం పాలు పోయడంతోనే సరిపెట్టుకోకుండా,పశువుల సంఖ్య పెంచుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు.హెరిటేజ్ డైరీ ఎప్పుడూ రైతుల వెన్నంటే ఉంటుందని భరోసా ఇచ్చారు.హెరిటేజ్ డైరీలో పాలు పోసే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పరిశుభ్రమైన పాలు పోస్తేనే మంచి రేటు,మంచి బోనస్ వస్తుందని రైతులకు సూచించారు.క్యాన్లు,పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలని,సమయానికి పాలు పోయాలని తెలిపారు.క్యాన్లు అందుకున్న రైతులు హెరిటేజ్ డైరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.స్టీల్ క్యాన్లతో తమకు ఎంతో మేలు జరుగుతుందని,పాల నాణ్యత పెరిగి మంచి ధర వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.బీమా,బోనస్,లోన్ల సౌకర్యం తమ కుటుంబాలకు ఎంతో అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సీసీ ప్లాంట్ మేనేజర్ స్వామి గౌడ్,సూపర్ వైజర్ శివ,డాక్టర్ ప్రభాకర్,పవన్ వెట్ అసిస్టెంట్,పాల సేకరణ ప్రతినిధి రవి,సర్పంచ్ భారతమ్మ గోపాల్,గ్రామ పెద్దలు మరియు పాడి రైతులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల సొంతింటి కల సాకారం

మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్





పరిగి, నవంబర్ 06 (ప్రజా జ్యోతి) : నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతగానో దోహదపడుతుందని పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ అన్నారు. శుక్రవారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకు చెందిన మాల యాదమ్మ నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి కృషితో పరిగి నియోజకవర్గంలో 3 వేలకుపైగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ఈ పథకం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, కౌన్సిలర్లు చంద్రయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రాములు, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని ఇందిరమ్మ, రాజీవ్ కాలనీలు..!

- దశాబ్దాలు గడిచిన అభివృద్ధి చెందలేదు
- అధ్వానంగా మారిన అంతర్గత రోడ్లు..!
- పేదల ఇండ్ల మధ్య పారుతున్న మురుగునీరు
- పొలాలు బంగ్లాల మధ్య మెరుస్తున్న సిసి రోడ్లు...
- పట్టించుకోని పాలకులు





తాండూరు,నవంబర్ 6, ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ సమీపంలోని ఇందిరమ్మ, రాజీవ్ కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్సార్ ఇండ్లు లేని నిరుపేదలకు సొంత గృహాలు నిర్మించాలనే సదుద్దేశంతో అప్పట్లో ఇందిరమ్మ, రాజీవ్ కాలనీలను నిర్మించారు. దీంతో తదుపరి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడంతో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్మించిన ఇందిరమ్మ, రాజీవ్ కాలనీలా వైపు కన్నెత్తి కూడా చూడలేదు. దీంతో ఆ రెండు కాలనీలలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. ఇట్టి వ్యవహారాన్ని ప్రస్తుత పాలకులు అదే దారిన వెలుతున్న కూడ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజలను కేవలం ఓటరుగా మాత్రమే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి ఖర్చు పెట్టినా కూడ పేదలు నివాసం ఉండే కాలనీలు అంతర్గత రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దశాబ్దాలు గడిచిన కూడా కాలనీలను అభివృద్ధి చేయాలన్న సోయి కూడా లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.


బురదమయమైన కాలనీ రోడ్లు : ఇందిరమ్మ, రాజీవ్ కాలనీలో ఇండ్ల మధ్య అంతర్గత రోడ్లు నిర్మించకపోవడంతో ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. కాస్త వర్షం పడితే చాలు, రోడ్లు మొత్తం బురదమయమై, మురుగునీరు ఇండ్ల ముందు నిలిచిపోతుంది. పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి ఉంటుందని చెప్తున్నారు. ఇక్కడి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు అంతా రోడ్లపైనే పారుతోంది.దీంతో పందులు చేరి మురుగునీటిని కదిలించడంతో దుర్వాసన వెదజల్లడం పాటు, దోమలు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పొలాల మధ్య మెరుస్తున్న సిసి రోడ్లు : దీనికి భిన్నంగా ఏమాత్రం జనావాసాలు లేని నూతన కాలనీలు పొలాల మధ్య, కొందరు ప్రముఖుల బంగ్లాల వద్ద, ఉన్న దారుల్లో కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి అందమైన సిసి రోడ్లు నిర్మించడంతో ఆ ప్రాంతంలో విలువైన వాహనాలు ద్విచక్ర వాహనాలు తిరిగి ఎందుకు మెరుస్తున్న రోడ్లు నిర్మించారు. ఎవరూ తిరగని దారిలో కొత్త రోడ్డు వేసి, అదే అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పుకుంటున్న నాయకుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. పేదలు నివాసాలు ఉండే కాలనీకి రోడ్డు వేయడానికి నిధులు లేవు అంటారు, కానీ పలుకుబడి ఉన్న వారి పొలాలకు మాత్రం కోట్ల రూపాయలతో రోడ్లు ఎలా వస్తున్నాయి?" అని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.

ప్రజల డిమాండ్ :

రాజకీయ పలుకుబడి, ఆస్తులు, అంతస్తులు ఉన్నవారి కోసం కాకుండా, నిజంగా అవసరం ఉన్న పేదల కాలనీలకు ముందుగా నిధులు కేటాయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే ఇందిరమ్మ, రాజీవ్ కాలనీల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించకపోతే రానున్న రోజుల్లో ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.అభివృద్ధి అంటే పొలాల మధ్య రోడ్లు కాదు, పేదల ఇండ్ల ముందు రోడ్లు అని నాయకులు ఎప్పుడు గ్రహిస్తారో అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

కామని చెరువు ఖతం





- కామని చెరువుకు కబ్జా గ్రహణం
- 40.39 ఎకరాలు హాంఫట్
- ప్రభుత్వ భూమికి పట్టిన దౌర్భాగ్యం
- సర్వే నంబర్ 908లో భూముల బాగోతం
- తెర వెనుక అసలు సూత్రధారులెవరు?
- కాంగ్రెస్--బీఆర్ఎస్ నేతలది రాజకీయ వైరం
- భూముల దగ్గర రహస్య దోస్తీనా?
- చెరువు గర్భంలో కాంక్రీట్ రాజ్యం
- అధికారులది కుంభకర్ణ నిద్ర
- కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నదెవరు?
- కాపలాదారులే కంచె దాటుతున్నారా?
- చెరువును మింగేస్తుంటే అధికారులు మీసం మెలేస్తున్నారా?
- ప్రభుత్వ భూమి గల్లంతు
- రెవెన్యూ రికార్డులు గాఢనిద్రలో ఉన్నాయా?
- కబ్జాదారుల అడుగులకు హద్దులున్నాయి
- అధికారుల చర్యలకు మాత్రం హద్దులే లేవా?


కూకట్ పల్లి నవంబర్ 5(ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కామని చెరువు క్రమంగా కనుమరుగవుతోందన్న ఆరోపణలు కలకలం సృష్టిస్తున్నాయి. ఎకరాల ప్రభుత్వ భూమి మాయమైందన్న అనుమానాలు.చెరువు పరిధిలో భారీ నిర్మాణాల కలకలం. ఇదీ కామని చెరువు చుట్టూ వినిపిస్తున్న భూవ్యవహారాల కథ. సర్వే నంబర్ 908లోని 40.39 ఎకరాల భూమి వ్యవహారం చూస్తుంటే ప్రభుత్వ ఆస్తులకు కాపలా దారులు ఉన్నారా? లేక కాగితాల మీదే కాపలా కొనసాగుతోందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెరువులను కాపాడతామని గొప్పలు చెప్పే పాలకులకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు కనిపించడం లేదా? కబ్జాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నా యంత్రాంగం ఎందుకు కదలడం లేదు? చెరువు భూములకు ఎసరు పెడుతున్నారన్న విమర్శలకు సమాధానం చెప్పేవారే కరువయ్యారా?

40 ఎకరాల భూమి గాలిలో కలిసిందా? : సర్వే నంబర్ 908 పరిధిలోని 40.39 ఎకరాల భూమి లెక్క తేల్చడం అధికారులకు అంత కష్టమా? భూమి రికార్డుల్లో ఉందా? క్షేత్రస్థాయిలో ఉందా? లేక రికార్డులకూ వాస్తవాలకూ మధ్య ఎవరో చక్కటి తెర వేశారా? సామాన్యుడి ఇంటి ముందు చిన్న నిర్మాణం కనిపిస్తే కొలతలతో సహా వచ్చి వాలే అధికారులు. ఎకరాల ప్రభుత్వ భూమి వ్యవహారంలో మాత్రం ఎందుకు నత్తనడకన సాగుతున్నారు? చిన్నవారికి చట్టం సింహంలా పెద్దవారికి పిల్లిలా మారుతోందా?

రాజకీయాల్లో కత్తులు.. భూముల దగ్గర కొగిలింతలా? : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన కొందరు నాయకుల మధ్య కుమ్మక్కు ఉందన్న ఆరోపణలు ఇప్పుడు చర్చకు వస్తున్నాయి. వేదికలపై రాజకీయ యుద్ధాలు.తెరవెనుక భూముల వ్యవహారాల్లో సయోధ్యా? ప్రజల ముందు ప్రత్యర్థులు. ప్రయోజనాల దగ్గర భాగస్వా ములా? ఇదేనా రాజకీయ నీతి? ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? తెరవెనుక ఉన్న సంబంధాలేమిటి? విచారణలో తేలాల్సిందే. పార్టీల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలకు తెరపడాలి.

బఫర్ జోన్ అంటే బిల్డర్లకు బంపర్ జోనా? : చెరువు గర్భంలో భారీ భవనాలు.బఫర్ జోన్‌లో నిర్మాణాల ఆరోపణలు! నిబంధనలు పుస్తకాలకే పరిమితమయ్యాయా? చెరువు పరిధిలో నిర్మాణాలు కనిపిస్తున్నా అధికారుల కళ్లు ఎందుకు తెరుచుకోవడం లేదు? అనుమతులు ఎవరిచ్చారు? ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారు? అనుమతులు లేకుంటే అడ్డుకున్నదెవరు? సామాన్యుడికి అనుమతి కోసం పంద ప్రశ్నలు. భారీ నిర్మాణాల విషయంలో మాత్రం ఒక్క ప్రశ్న కూడా లేదా? నిబంధనలకు కూడా పలుకుబడి చూసి పని చేసే అలవాటు వచ్చిందా?

కబ్జాదారులకు దన్ను ఎవరిది? కాపలాదారుల మౌనం ఎందుకు? : ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం ఎక్కడ? క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన సిబ్బంది ఏం చేస్తున్నారు? ఆక్రమణలు జరుగుతున్నప్పుడు కనిపించవు.. నిర్మాణాలు పూర్తయ్యాక నోటీసుల హడావుడి! ముందే అడ్డుకోవాల్సిన అధికారులు తర్వాత వచ్చి ఫొటోలు దిగితే ప్రభుత్వ భూమి తిరిగి వస్తుందా? నోటీసుల నాటకంతో బాధ్యత ముగిసిపోతుందా? కబ్జా ఆరోపణలపై చర్యలు తీసుకోలేని అధికారుల అవసరం ప్రజలకు ఏమిటి?



చెరువు మింగేసి.. అభివృద్ధి పేరుతో సమర్థించు కుంటారా? : చెరువుల విస్తీర్ణం తగ్గితే నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుంది. వర్షాలు కురిసినప్పుడు నీరు వెళ్లే దారులు మూసుకుపోతే ముంపు ముప్పు ప్రజల నెత్తిన పడుతుంది. కబ్జాల ఆరోపణల మధ్య కొందరికి కాంక్రీట్ సామ్రాజ్యాలు. సామాన్యులకు మాత్రం వర్షాకాలంలో నీటి కష్టాలా? చెరువులను కాపాడలేని అభివృద్ధి ఎవరి కోసం? ఇకనైనా మేల్కొనండి.. లేదంటే మౌనమే ముద్దాయిగా మిగులుతుంది. సర్వే నంబర్ 908లోని 40.39 ఎకరాలపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించాలి. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ హద్దులను అధికారికంగా ప్రకటించాలి. నిర్మాణ అనుమతులు, భూ బదలాయింపులు, రిజిస్ట్రేషన్లను పరిశీలించాలి. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రాజకీయ ప్రమేయం ఉందన్న ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరపాలి.



తాగుడుకు బానిసై వ్యక్తి మృతి

దుర్వాసనతో బయటపడ్డ మృతుని శవం వివరాలు



కోటపల్లి నవంబర్ 6(ప్రజాజ్యోతి) : కోటపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన జంగిలి బాబు తండ్రి లక్ష్మయ్య వయసు 50 సంవత్సరాలు వృత్తిరీత్యా వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడిపేవాడు గత కొంతకాలంగా రాంపూర్‌లో ఒంటరిగా ఉంటున్నాడు తన భార్య వెంకటమ్మ, కొడుకులు మనోజ్, ప్రశాంత్ ముగ్గురు హైదరాబాద్‌లో ఉంటున్నారు అయితే మొన్న అనగా నవంబర్ 5న 2026 నాడు చిరంజీవి అనే వ్యక్తి మృతుడు ఇంటి దగ్గరికి నీళ్లు పట్టుకోవడానికి వెళ్లగా ఇంటి నుండి దుర్వాసన రావడంతో అట్టి విషయం మృతుని భార్య వెంకటమ్మకు ఫోన్ చేసి తెలుపగా ఆమె వెంటనే తన కొడుకులతో పాటు రాంపూర్ కు వచ్చి చూడగా తన భర్త చనిపోయి ఉన్నాడు దాంతో ఆమె నా భర్తకు తాగుడు అలవాటు ఉండటం వలన చనిపోయాడని అట్టి విషయంలో ఎవరిపైన అనుమానం లేదని ఫిర్యాదు చేయడం జరిగింది దానిపై కేసు నమోదు చేసి విచారణ చేయడం జరుగుతుంది స్థానిక ఎస్సై మీనాక్షి తెలిపారు.

బీజేపీ లేబర్ సెల్ ఐటీ విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా మొరపాక అర్చన



ఎల్బీనగర్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి) : బీజేపీ లేబర్ సెల్ ఐటీ విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా మొరపాక అర్చన నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో లేబర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ పట్ల అంకితభావం, క్రమశిక్షణ, సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్మిక విభాగం కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలరాజు యాదవ్ అరెస్టు అప్రజాస్వామికం

ఉయ్యాల ప్రశాంత్ గౌడ్



ఎల్బీనగర్ నవంబర్ 6 ప్రజా జ్యోతి : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బల్మూరి వెంకట్ చేసిన వ్యాఖ్యలను ప్రశ్నించినందుకు మాజీ కార్పొరేషన్ చైర్మన్ దుదిమెట్ల బాలరాజు యాదవ్‌ను అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ యువజన నాయకుడు ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. బాలరాజు యాదవ్‌పై అక్రమ కేసులు నమోదు చేయకుండా వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ట్రూ అప్ ఛార్జీల భారం తగ్గించాలి - గద్దె విజయ్ నేత



ఎల్బీనగర్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి) : విద్యుత్ వినియోగదారులపై ట్రూ అప్ ఛార్జీల పేరుతో అదనపు భారం మోపడం సరికాదని మల్కాజిగిరి టీడీపీ అడహక్ కమిటీ సభ్యుడు, బీఎన్ రెడ్డి టీడీపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత అన్నారు. ఇప్పటికే నిత్యావసర ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు విద్యుత్ ఛార్జీలు మరింత భారం మోపుతాయని పేర్కొన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, కశ్యప్, చంద్రశేఖర్ నేత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పండుగల వేళ మిఠాయిలతో దంతాల ఆరోగ్యంపై జాగ్రత్త



హైదరాబాద్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి) : పండుగల సమయంలో మిఠాయిలను తరచుగా తీసుకోవడం వల్ల దంతాల ఎనామెల్ దెబ్బతిని, పుచ్చులు ఏర్పడే ప్రమాదం ఉందని ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ సోనియా దత్తా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తీపి పదార్థాలను మితంగా తీసుకోవాలని, భోజనంతో పాటు తీసుకోవడం, నీటితో నోరు పుక్కిలించడం, పడుకునే ముందు బ్రష్ చేయడం వంటి అలవాట్లు పాటించాలని సూచించారు. రోజువారీ నోటి సంరక్షణకు తోడ్పడేలా తోమర్ బీజ్(జాంతోక్స్ తైలమ్ అలటమ్), పుదీనా సత్వ కలిగిన డాబర్ రెడ్ పేస్ట్‌ను ప్రస్తావించారు. దీనికి ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడిఏ) ఆమోదం ఉందని పేర్కొన్నారు. పండుగల ఆనందంతో పాటు నోటి ఆరోగ్యానికీ ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు.

అర్బన్ కాలనీ అభివృద్ధికి ఎంపీ నిధుల అండ!

- 7వ వార్డు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.3 లక్షలు మంజూరు
- నిధుల మంజూరులో కీలకంగా వ్యవహరించిన బీజేపీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ అనూప్ రావు
- ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారంతో అభివృద్ధి పనులకు ముందడుగు

కోరుట్ల, నవంబర్ 6 ప్రజాజ్యోతి

కోరుట్ల పట్టణంలోని 7వ వార్డు అర్బన్ కాలనీ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చే దిశగా మరో ముందడుగు పడింది. అర్బన్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుంచి రూ.3 లక్షలు మంజూరు చేశారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి, కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యత తనిస్తూ నిధుల మంజూరుకు కృషి చేయడం విశేషంగా నిలిచింది.

– డాక్టర్ అనూప్ రావు చొరవతో నిధుల మంజూరు

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారంతో పాటు, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ అనూప్ రావు ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి. ముఖ్యంగా నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాలు, వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎంపీ నిధులను తీసుకురావడంలో డాక్టర్ అనూప్ రావు కృషి కొనసాగుతోందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే అర్బన్ కాలనీ ప్రజలకు సమావేశాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. స్థానిక ప్రజల అవసరాన్ని గుర్తించి నిధులు మంజూరు చేయించడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



– వార్డు ప్రజలకు మంజూరు పత్రాల అందజేత

మంజూరైన రూ.3 లక్షల నిధులకు సంబంధించిన పత్రాల ప్రతులను స్థానిక కౌన్సిలర్ గూగుల్ శ్రీకాంత్, వార్డు బీజేపీ ఇన్‌చార్జ్ గుద్దేటి రాజేందర్ ద్వారా వార్డు సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

– ప్రతి వార్డుకు అభివృద్ధి నిధులే లక్ష్యం

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు మాట్లాడుతూ... ఎంపీ ధర్మపురి అరవింద్ తెలంగాణ రాష్ట్రంలో ఎంపీ నిధుల వినియోగంలో ముందువరుసలో ఉన్నారని పేర్కొన్నారు.కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డుతో పాటు దేవాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, వివిధ కుల సంఘాలకు అవసర మైన అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధుల ద్వారా సహకారం అందిస్తున్నట్లు వివరించారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం, వాటిని ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం, నిధుల మంజూరుకు కృషి చేయడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.డాక్టర్ అనూప్ రావు నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పన కోసం ఎంపీ ధర్మపురి అరవింద్‌తో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని నాయకులు వెల్లడించారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గిన్నెల శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ, కార్యదర్శులు చెట్లపెల్లి ఓంప్రకాష్, రాధారపు సత్యనారాయణ, బాల్క ప్రేమ్ సాగర్, యువమోర్చా అధ్యక్షులు ధర్మా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు పుటుకం సాయి చరణ్ ఎంపిక..

కరీంనగర్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి)

గంగాధర మండల కేంద్రానికి చెందిన పుటుకం సాయి చరణ్ జాతీయస్థాయి అండర్–19 క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు బిఆర్ఎస్ నాయకుడు పుటుకం రవీంద్రనాథ్ ఠాగూర్ శుక్రవారం తెలిపారు. మహబూబ్ నగర్ జరిగిన రాష్ట్రస్థాయి అండర్–19 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించడంతోపాట ప్రతిభ కనబరచడంతో జాతీయ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో ఈనెల 10వ తేదీన జరగనున్న జాతీయ స్థాయి అండర్–19 క్రికెట్ పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పుటుకం సాయి చరణ్ ను గంగాధర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, గంగాధర మండల ప్రజలు అభినందించారు. ఇక్కడ క్రీడాకారులు కోచ్ గంట విజయ్, డి శ్రీనువాస్,ఉపేందర్, లవ కుమార్, ప్రణయ్, శ్రీనివాస్, వివేక్, హేమంత్, శ్రీకాంత్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.



వాహనం అదుపుతప్పితే.. ప్రమాదం తప్పదా?

అప్రోచ్ రోడ్డుపై పొంచి ఉన్న ప్రమాదం

రైలింగ్ ఏర్పాటు చేయాలని ప్రయాణికుల డిమాండ్

కొడిమ్యాల, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):

కొడిమ్యాల మండల కేంద్రం నుంచి నాచుపల్లి గ్రామానికి వెళ్లే దారిలో నూతనంగా నిర్మించిన వంతెనకు అనుసంధానంగా ఉన్న అప్రోచ్ రోడ్డుకు ఇరువైపులా రక్షణ రైలింగ్ ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాల ముప్పును ఎదుర్కొనే అవకాశం ఉందని, రహదారి అంచుల వద్ద రక్షణ కంచె లేకపోవడం ప్రయాణికుల్లో ఆందోళన కలిగిస్తోంది. అంచుల వద్ద అప్రమత్తత అవసరం ఈ మార్గంలో నిత్యం బస్సులు, ద్విచక్రవాహనాలు, కార్లు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అప్రోచ్ రోడ్డుకు ఇరువైపులా రైలింగ్ లేకపోవడంతో వాహనదారులు ఏమాత్రం నియంత్రణ కోల్పోయినా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో వెలుతురు తక్కువగా ఉన్నప్పుడు, వర్షాలు కురిసే సమయంలో రహదారి అంచులను గుర్తించడం కష్టమవుతుందని చెబుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలి

వంతెన నిర్మాణంతో రాకపోకలకు సౌకర్యం కలిగినా, అప్రోచ్ రోడ్డుకు రక్షణ చర్యలు లేకపోతే ప్రయాణ భద్రత ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అప్రమత్తమై రహదారికి ఇరువైపులా రక్షణ రైలింగ్ ఏర్పాటు చేయాలి.

---చిర్ర చింటు....నాచుపల్లి గ్రామస్తుడు

వేములవాడరాజన్నసన్నిధిలో 2027 నూతనక్యాలెండర్ ఆవిష్కరణ

వేములవాడ,నవంబర్,6:ప్రజాజ్యోతి.

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలోని భీమేశ్వర ఆలయంలో 2027 లవంగ నామ సంవత్సర నూతన క్యాలెండరు ఆలయ అధికారులు, అర్చకుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ప్రతి ఏటా భక్తుల సౌకర్యార్థం రాజన్న సన్నిధి నుంచి క్యాలెండర్ను విడుదల చేస్తున్నట్లు



అధికారులు తెలిపారు. ఈ క్యాలెండర్లో 2027 సంవత్సరానికి సంబంధించిన తిథులు, నక్షత్రాలు, శుభ ముహూర్తాలు, పండుగలు, సెలవు దినాలు తదితర వివరాలు పొందుపరిచినట్లు పేర్కొన్నారు. భక్తులు తమ కుటుంబాల్లో నిర్వహించుకునే వివాహాలు, గృహప్రవేశాలు తదితర శుభకార్యాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవడానికి ఈ క్యాలెండర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ క్యాలెండర్ను కేవలం రూ. 100 ధరకు భక్తులకు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్యాలెండర్ను కొనుగోలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ అధికారులు కోరారు. రాజన్న సన్నిధి నుంచి విడుదలైన ఈ క్యాలెండర్ భక్తుల్లో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు నూతన సంవత్సర ప్రణాళికలకు ఎంతగానో దోహదపడనుంది.

కార్మిక హక్కుల కోసం జీవితాంతం పోరాడిన యోధుడు కామ్రేడ్ మహమ్మద్ మౌలానా అస్తమయం!

- బీడీ కార్మికుల సంక్షేమం కోసం పల్లె నుంచి ఢిల్లీ వరకు అలుపెరుగని పోరాటం
- మౌలానా మృతి కమ్యూనిస్టు పార్టీకి, కార్మిక లోకానికి తీరని లోటు

కోరుట్ల, నవంబర్ 06 ప్రజాజ్యోతి

కార్మికుల హక్కులే లక్ష్యంగా, వారి సంక్షేమమే ధ్యేయంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ సీనియర్ నాయకుడు, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ మహమ్మద్ మౌలానా ఇకలేరు. అనారోగ్యంతో నవంబర్ 6వ తేదీ శుక్రవారం ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో కమ్యూనిస్టు పార్టీ శ్రేణుల్లో, బీడీ కార్మిక సంఘాల్లో విషాదం నెలకొంది. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారి హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మౌలానా మృతి కమ్యూనిస్టు పార్టీకి, కార్మిక వర్గానికి తీరని లోటని సీపీఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

– కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం

బీడీ కార్మికుల సమస్యలు, వారి కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలు, చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం మహమ్మద్ మౌలానా నిరంతరం కృషి చేశారు. కార్మికులకు న్యాయం జరగాలనే లక్ష్యంతో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. అవసరమైన సందర్భాల్లో ఢిల్లీ వరకు వెళ్లి కార్మికుల గొంతుకను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా బీడీ కార్మికులు, కమిషన్ ఏజెంట్లకు జీవన భృతి కల్పించాలని ప్రభుత్వంపై అనేకసార్లు పోరాటాలు నిర్వహించారు. ఆయనతో పాటు కార్మిక సంఘాలు చేసిన ఉద్యమాల



ఫలితంగా జీవన భృతి అమలులోకి రావడానికి కృషి జరిగింది. అలాగే బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) సౌకర్యం కల్పించాలని, పెన్షన్ పెంచాలని నిరంతరం పోరాడారు. కార్మికుల సమస్యలను తన వ్యక్తిగత సమస్యలుగా భావించి, వారి కోసం ఉద్యమించడం ఆయన జీవితంలో ఒక భాగంగా మారిందని చాడ వెంకట్‌రెడ్డి గుర్తుచేశారు.

– పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి, కార్మిక సంఘాల బలోపేతానికి మహమ్మద్ మౌలానా విశేషంగా కృషి చేశారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా, బీడీ కార్మిక సంఘం అధ్యక్షుడిగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ, కార్మిక సంఘాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు.తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా బీడీ ఫెడరేషన్‌తో పాటు ఏఐటీయూసీ, బీడీ కార్మిక సంఘాల బలోపేతానికి తనవంతు కృషి చేశారు. గతంలో కార్మిక ఉద్యమాలను ముందుకు నడిపించిన ప్రభాకర్, కడకుంట్ల గంగారం, మహబూబ్ అలీ, సామల మల్లేశం తదితర నాయకుల అనంతరం సంఘటనా నిర్మాణ బాధ్యతలను కొనసాగించడంలో మౌలానా ముఖ్యమైన పాత్ర పోషించారని నాయకులు గుర్తుచేశారు.



– ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవలు

కార్మిక నాయకుడిగానే కాకుండా ప్రజాప్రతినిధిగా కూడా మౌలానా ప్రజలకు సేవలందించారు. 2000 సంవత్సరంలో భారత కమ్యూనిస్టు పార్టీ తరపున మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై తన వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ప్రజలతో మమేకమై వారి అవసరాలను తెలుసుకుంటూ, సామాన్య ప్రజల పక్షాన నిలబడటం ఆయన ప్రత్యేకతగా నాయకులు పేర్కొన్నారు.

– అనారోగ్యాన్ని సైతం లెక్కచేయని ఉద్యమ జీవితం

గత ఏడాది ఆయన భార్య అమీనా అనారోగ్యంతో మరణించడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. మరోవైపు మౌలానా కూడా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ కార్మికుల హక్కుల కోసం జరిగే ఉద్యమాలు, కార్యక్రమాల్లో పాల్గొంటూ తన బాధ్యతలను కొనసాగించారు. అనారోగ్యం వెంటాడుతున్నా కార్మికుల సమస్యలపై ఆయనకున్న నిబద్ధత ఏమాత్రం తగ్గలేదని నాయకులు గుర్తుచేసుకున్నారు.

– పూలమాలలు వేసి ఘన నివాళులు

మహమ్మద్ మౌలానా మృతి పట్ల చాడ వెంకట్‌రెడ్డి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సంతాప కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత, ఎం.డి. ముక్రం, ఇరుగురాల భూమేశ్వర్, ఎన్నం రాధా, ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు ఏసవేణి గణేష్, ములుగురి హనుమంతు, ఎద్దండి భూమన్న, మహమ్మద్ ఉస్మాన్, రామిల్ల రాంబాబు, అందే వంశీకృష్ణ, రావడం అశోక్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చింత భూమేశ్వర్, వెన్న మహేష్, వెన్న సురేష్, కిరణ్ తదితరులు పాల్గొని మౌలానా సేవలను స్మరించుకుంటూ సంతాపం వ్యక్తం చేశారు.

టీజీపీఎస్సీ పరీక్షా కేంద్రాల్లో పటిష్ట భద్రత

జేఎన్టీయూ, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలను పరిశీలించిన అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్

అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 6, ప్రజాజ్యోతి: టీజీపీఎస్సీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్షలు జరిగేలా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ శుక్రవారం పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలతో పాటు పెద్దపల్లిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను



సమీక్షించారు. కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, సిబ్బంది విధుల నిర్వహణ, పరీక్షల సజావుగా నిర్వహణకు తీసుకున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ముగిసేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

ట్రాన్స్‌జెండర్ల హక్కులకు భరోసా.. వివక్ష, వేధింపులకు తావులేదు

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 6, ప్రజాజ్యోతి:

సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ముఖ్యంగా ట్రాన్స్‌జెండర్లు వివక్ష, అవమానాలు, వేధింపులకు గురికాకుండా చట్టం కల్పించిన రక్షణపై వారికి అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా పరిధిలోని ట్రాన్స్‌జెండర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి హక్కులు, సంక్షేమం, చట్టపరమైన రక్షణపై వివరించారు.

ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం–2019 ప్రకారం ట్రాన్స్‌జెండర్లపై వివక్ష, వేధింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు



ఉంటాయని స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నివాసం తదితర రంగాల్లో వారికి చట్టబద్ధమైన హక్కులు ఉన్నాయని వివరించారు. ఎవరైనా అవమానించినా, వేధించినా లేదా హక్కులకు భంగం కలిగించినా మౌనంగా ఉండకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలోని ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా వారి భద్రత, సంక్షేమానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా హక్కులు, చట్టపరమైన రక్షణపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ట్రాన్స్‌జెండర్ల పట్ల వివక్ష చూపకుండా ప్రతి ఒక్కరూ గౌరవం, సమానత్వ భావనతో వ్యవహరించాలని రమేష్ బాబు సూచించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవళి, షీ టీమ్ ఎస్ఐ లావణ్య, పోలీస్ సిబ్బంది, పెద్దపల్లి భరోసా కేంద్రం ఇన్‌చార్జ్ ఆశిత తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఆది శ్రీనివాస్ . శ్మశానవాటికలో ఉన్న బాధితుడికి ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం

- మున్సిపల్,చైర్మన్,పుల్కం.రాజు ,పూర్తిసహకారం అందిస్తామని భరోసా
- కుమారుడి ప్రాణాల కోసం తల్లి తాపత్రయం.. తక్షణమే స్పందించి అండగా నిలిచిన మున్సిపల్ యంత్రాంగం

వేములవాడ,నవంబర్6:ప్రజాజ్యోతి.

వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతూ, శ్మశానవాటికలో ఆశ్రయం పొందిన దయనీయ ఘటనపై శాసనసభ్యులు ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు.

చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన అమృత గత ఐదేళ్లుగా వేములవాడలో నివాసం ఉంటోంది,తన కుమారుడు తీవ్ర అనారోగ్యంతో ఉండడంతో తీవ్ర ఆవేదనతో కుమారుడితో కలిసి శ్మశానవాటికలో తలదాచుకుంది. ఈ హృదయవిదారక పరిస్థితిపై స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలని మున్సిపల్ పాలకవర్గానికి అధికారులను ఆదేశించారు. ఆయన సూచన మేరకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ కమిషనర్ లోకేష్ తో కలిసి పేషంట్ మరిపల్లి రాకేష్ ను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో మరిపల్లి రాకేష్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడని తెలిపారు. ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న దృష్ట్యా, వారు ఉంటున్న అద్దె ఇల్లు ఖాళీ చేయించడంతో,ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ వ్యక్తిని బయటకు తీసుకురావాల్సిన అత్యంత దయనీయ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కాపాడుకోవడానికి ఆ తల్లి అమృత పడుతున్న ఆవేదనను గమనించి, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమస్యను తెలియజేయగానే ఎమ్మెల్యే తక్షణమే స్పందించారని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రాకేష్‌ను వెంటనే సిరిసిల్ల లోని ఏరియా ఆసుపత్రికి తరలించి, తగిన చికిత్స అందించడం కోసం వైద్యులతో మాట్లాడి ఐసీయూలో చేర్పించడం జరిగిందని ఎమ్మెల్యే సూచనలతో ఏరియా



ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు తక్షణమే స్పందించి రోగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఐసీయూలో మెరుగైన వైద్య చికిత్సను కూడా ప్రారంభించారని వారన్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ కౌన్సిలర్ కొండా రాజశేఖర్, నాయకులు మూడపెల్లి నాగరాజు తదిత రులు ఉన్నారు.ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం తరపున బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని, బాధితుల కుటుంబానికి నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు భరోసా ఇచ్చారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడువులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

♦ బేతుపల్లి చెరువులో చిక్కుకున్నవారిని రాత్రింబవళ్లు శ్రమించి రక్షించిన ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను అభినందించిన సీఎస్ సంజయ్ జాజు

♦ వేసవి కాలం ముగిసే వరకు త్రాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత

♦ విద్యా శాఖ పని తీరు, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగు నీటి సరఫరా తదితర అంశాలపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ తో కలిసి ఐడీఓసీ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. త్రాగునీటి సరఫరా, పీఎంశ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ నిధుల వినియోగం, ఇందిరమ్మ ఇళ్లు, వీబీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రైవేట్ బోర్‌వెల్స్ ను వినియోగించుకోవడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం, కొత్త బోర్లను ఏర్పాటు చేయడం వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పనులను నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో డీపీఓ, మిషన్ భగీరథ ఈఈ, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులతో వారం వారీగా సమీక్ష కమిటీని ఏర్పాటు చేయాలని, మండల స్థాయి కమిటీలను నవంబర్ నెలాఖరులోగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చేతి పంపులు, బోరు పంపులు, బావుల మరమ్మతులను నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని, నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి త్రాగునీటికి సంబంధించిన సమస్యలన్నింటిని పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ వాల్వుల ద్వారా నీటి వృథాను అరికట్టడంతో పాటు అక్రమ నీటి కనెక్షన్లను నివారించాలని సూచించారు.

పీఎం శ్రీ, సమగ్ర శిక్షా అభియాన్ నిధుల వినియోగం: పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, మరమ్మతులు తదితర మౌళిక వసతుల పనులను ప్రాధాన్యతతో చేపట్టాలన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ 2026--27 సంవత్సరానికి సంబంధించిన నిధులను కూడా పూర్తిగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఈ నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి ప్రతి పది రోజులకు ఒకసారి సమీక్షిస్తున్నందున, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలన్నింటి పురోగతిని సీఎం డ్యాష్‌బోర్డులో నమోదు చేయాలని, నిధుల వినియోగంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం నాణ్యతను పరిశీలించాలన్నారు.

వీబీజీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీ పథకం: వీబీజీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి నెలాఖరు నాటికి నిర్దేశించిన పనిదినాల లక్ష్యాన్ని సాధించేలా చర్యలు చేపట్టాలనీ, గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి నాణ్యతతో చేపట్టడంతో పాటు కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.బేతుపల్లి చెరువులో చిక్కుకున్నవారిని కాపాడిన జిల్లా యంత్రాంగం పనితీరును అభినందించిన సీఎస్ బేతుపల్లి చెరువులో చిక్కుకున్నవారిని రాత్రింబవళ్లు శ్రమించి, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సురక్షితంగా రక్షించడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసరఆందోళనకర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఖమ్మం జిల్లా కలెక్టర్ చూపిన చొరవ, నాయకత్వం అందరికీ ఆదర్శమని సీఎస్ ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర సిఎస్ కు వివరిస్తూ ఖమ్మం--దేవరపల్లి జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి 98 శాతం అవార్డులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. మిగిలిన రూ.3 కోట్ల విలువైన అవార్డులకు సంబంధించి టోకెన్లు జనరేట్ అయ్యాయని, చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎస్ సూచనల మేరకు ప్రతి అంశంపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం,పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, పెండింగ్ పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డీవో కె.శ్రీరామ్,డిపిఓ వినోద్ కుమార్,ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, జిల్లాలోని మునిసిపాలిటీ ల కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఖాదర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి నవంబర్06 (ప్రజా జ్యోతి) సీనియర్ పాత్రికేయులు షేక్ ఖాదర్ బాబా వారి సతీమణి ఉషారాణి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె



చెన్నారావు, రావి నాగేశ్వరావు,7వార్డు కౌన్సిలర్ నసీమా షరీఫ్,సూర్య, కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

వరద బాధితులకు అల్పాహారం అందించిన మువ్వా

సత్తుపల్లి నవంబర్06 (ప్రజా జ్యోతి) మురసు తుఫాన్ ప్రభావంతో హనుమాన్ నగర్ లో గల డబల్ బెడ్ రూమ్ ఇండ్లవారు అనేక ఇబ్బందులు పడుతుండటంతో,వారికి కొంత మేరకు ఊరటగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఇరిగేషన్ చైర్మన్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు శుక్రవారం వాళ్ళందర్నీ పరామర్శించి, అల్పాహారాన్ని





అందజేశారు. ప్రతి ఒక్కరితో మాట్లాడి ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని అభయమిచ్చారు. భోజన ఏర్పాట్లు కూడా చేయించారు. ఆయన వెంట ఒకటో వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్, బేతపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్,దొడ్డా కిషోర్,తోట సుజలా రాణి, పొంగులేటి యూత్ ,మువ్వా యూత్ ,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

తాసీల్దారు కార్యాలయం ఎదుట గిరిజన రైతుల ఆందోళన

చంద్రుగొండ నవంబర్ 06 (ప్రజాజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ రెవెన్యూ కార్యాలయం ఎదుట సీలింగ్ భూములు సర్వే చేయాలని సరిహద్దులు నిర్ణయించి పట్టా పుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి గిరిజన రైతులు శుక్రవారం మండల కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు మాట్లాడుతూ..... దామరచర్ల రెవిన్యూ పరిధిలో గల 136 ఎకరాల సీలింగ్ భూముల్లో నేడు అనగా శుక్రవారం సర్వే చేసి 12 మంది రైతులకు సరిహద్దులు గుర్తిస్తామని రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారని, తీరా మేము అక్కడికి వెళ్లేసరికి రెవిన్యూ అధికారులు లేకుండా పలాయన ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రెవిన్యూ



అధికారుల గై ఆదరణ నిరసిస్తూ రెవెన్యూ కార్యాలయం ఎదుట పట్టాలు ఇచ్చేవరకు అర్ధరాత్రి సైతం ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. 170 యాక్ట్ చేయాలని గిరిజన చట్టాల ప్రకారమే సీలింగ్ భూములు పట్టాలి ఇవ్వాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీతాయగడం దామరచర్ల గ్రామాల గిరిజన రైతులు పాల్గొన్నారు.

మురసు తుఫాన్ బీభత్సం మద్దుకూరులో పంటలు నీట మునిగి రైతులు విలవిల

చంద్రుగొండ నవంబర్ 06 (ప్రజాజ్యోతి): మద్దుకూరు గ్రామంలో మురసు తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వల్ల మద్దుకూరు గ్రామంలో వరదలు పోటెత్తాయి. దీంతో గ్రామంలోని రైతుల పంట పొలాలు నీట మునిగి, రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికే వెళ్లినోవా ప్రభావంతో పొలాలు ఎండిపోకుండా మోటర్లు, ఇంజన్ల తోటి నీటిని పెట్టి పంటను కాపాడుకొని అధిక పెట్టుబడులు పెట్టి పంట కోసం ఎదురు చూస్తున్నావేల, ఇలా జరగడం దురదృష్టకరమని రైతులు బోరున విలపిస్తున్నారు. గ్రామానికి చెందిన రైతు పద్ధం కృష్ణకు చెందిన మూడు ఎకరాల పంట పొలం పూర్తిగా నీట మునిగిపోయింది. చేతికొచ్చిన పంట కళ్ల ముందే నాశనమవడంతో ఆ రైతు కన్నీరు



మున్నీరవుతున్నాడు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గ్రామస్తులు రైతులు డిమాండ్ చేస్తున్నారు. నష్టపోయిన పంటలకు తగిన పరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

పర్యావరణహితంగా, సురక్షితంగా ప్రశాంత వాతావరణంలో దీపావళి జరుపుకోవాలి

♦ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ♦ గ్రీన్ క్రాకర్స్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలి

♦ బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ భద్రతా జాగ్రత్తలు పాటించాలి

♦ పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి దీపావళి పండుగను పర్యావరణహితంగా, సురక్షితంగా, సంతోషంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ సందర్భంగా గ్రీన్ క్రాకర్స్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, శబ్ద, వాయు కాలుష్యాన్ని తగ్గించే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.బాణాసంచా కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. టపాసులు కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలని, నైలాన్, పాలిస్టర్ వంటి సింథటిక్ దుస్తులు ధరించకూడదని సూచించారు. భవనాలు, విద్యుత్ తీగలకు దూరంగా ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే బాణాసంచా కాల్చాలని, టపాసులు కాల్చే ప్రదేశంలో ముందస్తుగా ఒక బకెట్ నీరు, ఇసుక, ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.పిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు పెద్దలు తప్పనిసరిగా పక్కనే ఉండి పర్యవేక్షించాలని, బాణాసంచాను జేబుల్లో పెట్టుకోవడం, చేతుల్లో పట్టుకుని తిరగడం చేయకూడదని కలెక్టర్ సూచించారు. వెలగని టపాసులను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయకూడదని,వాటిని నీటితో తడిపి సురక్షితంగా తొలగించాలని పేర్కొన్నారు. ఇళ్లలో, గ్యారేజీల్లో, బాల్కనీల్లో బాణాసంచా కాల్చకూడదని తెలిపారు.ప్రమిదలు, దీపాలను స్థిరమైన ప్రదేశాల్లో, కర్టెన్లు, ప్లాస్టిక్ వస్తువులు, ఇతర మండే వస్తువులకు దూరంగా ఉంచాలని, నిద్రించే ముందు లేదా బయటకు వెళ్లే ముందు వెలుగుతున్న దీపాలను ఆర్పివేయాలని సూచించారు. పెంపుడు జంతువులు, వీధి జంతువుల సమీపంలో పెద్ద శబ్దాలు వచ్చే బాణాసంచా కాల్చకూడదని తెలిపారు.ప్రతి ఒక్కరూ



బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని,ప్రమాదాలకు తావులేకుండా కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితమైన, ఆనందకరమైన దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

పీఎం-కుసుమ్ పథకం ద్వారా ఖమ్మం జిల్లాలో మరో మూడు మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు గ్రిడ్‌కు అనుసంధానం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పీఎం-కుసుమ్ పథకం కింద ఖమ్మం జిల్లాలో మరో మూడు సౌర విద్యుత్ కేంద్రాలను శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి నేడు గ్రిడ్ కు అనుసంధానం చేశారు. సౌర ఉత్పత్తి దిశగా గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని ఈ పథకం కింద ఖమ్మం జిల్లాలో మొత్తం 55 సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు 92 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో దరఖాస్తులు అందినట్లు ఆయన వెల్లడించారు.శుక్రవారం సత్తుపల్లి డివిజన్ పరిధిలోని మూడు గ్రామాలకు చెందిన రైతులు ఏర్పాటు చేసిన ఒక్కొక్క మెగావాట్ సామర్థ్యం కలిగిన మూడు సౌర విద్యుత్ ప్లాంట్లను ప్రారంభోత్సవం చేశారు.

గ్రిడ్‌కు అనుసంధానమైన ప్లాంట్ల వివరాలు

రేజర్ల గ్రామం రైతు గొర్ల అనసూర్య ఏర్పాటు చేసిన 1 మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంట్.ఎర్రగుంట గ్రామం:లిలి రైతు శ్రీ కాసర్ల శ్రీనివాసరావు గారు ఏర్పాటు చేసిన మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంట్.సదాశివునిపాలెం గ్రామం రైతు కాసర్ల రాంబాబు ఏర్పాటు చేసిన ఒకటి మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంట్.ఈ మూడు ప్లాంట్ల ద్వారా అదనంగా 3 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం అందుబాటులోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.దీంతో ఇప్పటివరకు



ఖమ్మం జిల్లాలో పీఎం-కుసుమ్ పథకం కింద మొత్తం 11 సౌర విద్యుత్ ప్లాంట్లు, 16 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో విజయవంతంగా గ్రిడ్‌కు అనుసంధానం చేయబడ్డాయని తెలిపారు.అలాగే రాబోయే నెలల్లో ఒడి ఒడిగా అడుగులు వేస్తూ, మరిన్ని సౌర విద్యుత్ ప్లాంట్లను గ్రిడ్‌కు అనుసంధానం చేసేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు.రాబోయే వేసవి కాలానికి అన్ని ప్లాంట్లు అందుబాటులోకి రావడం వల్ల,వేసవికాలంలో పెరుగనున్న డిమాండ్ తట్టుకోవడం సులభం అవుతుందని తెలిపారు.గ్రిడ్ అనుసంధానానికి ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళిక డిసెంబర్ 2026, 15

ప్లాంట్లు 27 మెగావాట్లు

జనవరి 2027,10 ప్లాంట్లు 20 మెగావాట్లు

మార్చి 2027, 19 ప్లాంట్లు 29 మెగావాట్లు ఈ పథకం



ద్వారా రైతులు తమ వ్యవసాయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తి ద్వారా అదనపు ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని ఆయన వివరించారు. తద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు,పునరుత్పాదక ఇంధన వనరుల ప్రోత్సాహానికి ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలో సౌర విద్యుత్ ఉత్పత్తిని మరింత పెంచడంతో పాటు పీఎం-కుసుమ్ పథకం లక్ష్యాలను సాధించేందుకు టీజీఎన్పీడీసీల్ నిరంతరం కృషి చేస్తోందని ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు. ఈ కార్యక్రమం లో టీజీఎన్ పీడీసీల్ , డివిజనల్ ఇంజనీర్లు రాములు,కిరణ్ చక్రవర్తి ,వెంకటేశ్వర్లు, టీజీ రెడీకో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్ విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మూగజీవంపై కిరాతకం.. గిత్త ఒంట్లో దిగబడిన గొడ్డలి..!

♦ రాత్రి చీకట్లో దాడి.. రక్తపు మడుగులో గిత్త

♦ రైతు కంట నీరు.. వ్యవసాయానికి ఆధారమైన గిత్తకు గాయం

♦ గాంధీ బొమ్మ సెంటర్ లో కలకలం.. భయంతో స్థానికులు

♦ కిరాతకులను కఠినంగా శిక్షించాలని రైతు డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. నవంబర్ 6, (ప్రజాజ్యోతి) : మణుగూరులో మూగజీవంపై జరిగిన కిరాతక దాడి స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గురువారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గిత్తపై గొడ్డలితో దాడి చేసి పరారైనట్లు కొంత సమాచారం. గొడ్డలి గిత్త ఒంట్లోనే దిగబడి ఉండటం చూసి స్థానికులు షాక్ కు గురయ్యారు. రక్తం కారుతూ గిత్త బాధతో విలవిల్లాడుతున్న దృశ్యం అందరినీ కలిచివేసింది. పీకే వన్ సెంటర్ కు చెందిన రైతు వల్లబోయిన రాంబాబుకు చెందిన గిత్తగా గుర్తించారు. వ్యవసాయ అవసరాల కోసం పెంచుకుంటున్న గిత్తకు ఇలా జరగడంతో రైతు కుటుంబం కన్నీరు పెట్టుకుంది. గాంధీ బొమ్మ సెంటర్, పీకే వన్ సెంటర్ పరిసరాల్లో ఈ ఘటన చర్చనీయాంశమైంది. మూగజీవాలపై దాడి చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటన మణుగూరులోని ప్రతి ఒక్కరినీ ఆలోచనలో పడేసింది.



నేరస్థులకు శిక్షలు పడేలా సమర్థవంతమైన ప్రాసిక్యూషన్

46 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి నగదు రివార్డులు

ప్రశంసాపత్రాలు అందజేసిన సీపీ ఎన్.శ్వేత

హన్మకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06, (ప్రజాజ్యోతి): నేరస్థులకు న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడేలా సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత అభినందించారు. వివిధ కేసుల్లో నిందితులకు





రెండేళ్లు, అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్షలు పడేలా కృషి చేసిన మొత్తం 46 మందికి శుక్రవారం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని సమావేశ మందిరంలో నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. రివార్డులు పొందిన వారిలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సి.రాము, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.వెంకటరమణ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పి.రాజేశ్వరి, ఎం.కిరణ్‌కుమార్, కె.రాధా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.మురళీధర్‌రావు, భరోసా కేంద్రం లైజనింగ్ అధికారి సీహెచ్.నీరజ ఉన్నారు. అలాగే పర్యవేక్షణ అధికారులు, లైజనింగ్ అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది, ప్రాసెస్ డ్యూటీ అధికారులు, వివిధ పోలీస్‌స్టేషన్లకు చెందిన అధికారులు, సిబ్బంది ఈ రివార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా సీపీ ఎన్.శ్వేత మాట్లాడుతూ.. కేసుల దర్యాప్తుతో పాటు న్యాయస్థానాల్లో పటిష్ఠమైన సాక్ష్యాధారాలు సమర్పించాలని సూచించారు. సాక్షులతో సమన్వయం చేసుకుంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సహకారంతో కేసులను సమర్థవంతంగా వాదించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేరస్థులకు శిక్షలు పడినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందని, నేరస్థుల్లో చట్టంపై భయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీలు అంకిత్‌కుమార్, ధార కవిత, రాజమహేంద్ర నాయక్ పాల్గొన్నారు.

భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సీటీ స్కాన్ సేవలకు ముందడుగు

భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, నవంబర్ 6 (ప్రజా జ్యోతి): భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు మరో ముందడుగు పడింది. ఆసుపత్రిలో సీటీ స్కాన్ సేవలు



ప్రారంభించేందుకు అవసరమైన భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్ శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని చూపించి, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భద్రాచలం ఏరియా ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమన్నారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంగా ఉన్న భద్రాచలానికి తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రోగులు వైద్యం కోసం వస్తుంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో సీటీ స్కాన్ వంటి ఆధునిక వైద్య పరీక్షల సదుపాయం అందుబాటులోకి వస్తే రోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

ఇది పౌరుల హక్కుల చోరీ

సంక్షేమ పథకాలకు ఓటర్ ఐడీ లింక్

మండిపడ్డ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, నవంబర్ 06(ప్రజాజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆధార్ కార్డుకు బదులుగా ఓటర్ ఐడీ కార్డుతో ముడిపెట్టాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. దీని వెనుక పౌరుల ఓటు హక్కును, ప్రాథమిక హక్కులను కాలరాసి శాశ్వతంగా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండే లోతైన కుట్ర దాగి ఉందని ఆరోపించారు. బీజేపీకే మెజారిటీ వచ్చేలా ఓటర్ల జాబితాను తయారు చేస్తున్నారని, ఇప్పుడు అదే జాబితా ఆధారంగా ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలా వద్దా అనేది నిర్ణయించబోతున్నారని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు అనేది పౌరుల హక్కు అని, పేదవాడి పెన్షన్‌ను ఓటర్ కార్డుకు బానిసగా మార్చలేరని ఆయన తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఈ హక్కుల చోరీని తాము ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వబోమని తేల్చిచెప్పారు. గల్లీకో సంస్థ ఐదు నిమిషాల్లోనే ఆధార్ కార్డులు తయారు చేసి ఇస్తోందని, అందుకే ఆధార్ బదులు బయోమెట్రిక్, ఓటర్ ఐడీ ఆధారంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కేంద్రమంత్రి లలన్‌సింగ్ మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ పంచుకున్నారు. ఇదిలా ఉండగా, దేశంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో కాలుష్యం కోరలు చాస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాలుష్యాన్ని నివారించడానికి, దాదాపు ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన జాతీయ స్వేచ్ఛా వాయు కార్యక్రమానికి తక్షణ సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ విశ్లేషణ ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్య సంక్షోభం మరింత తీవ్రంగా ఉందని మాజీ పర్యావరణ మంత్రి అన్నారు. మరోవైపు, దేశంలోని సాధారణ ప్రజలు ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల), అప్పుల ఊబిలో కూరుకుపోయారని కాంగ్రెస్ ఆరోపించింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో బీజేపీని ఓడించి, పెరుగుతున్న ధరలపై తమ నిరసనను తెలియజేసే బాధ్యత ఇప్పుడు ఆయా రాష్ట్రాల ఓటర్లపైనే ఉందని పేర్కొంది. మోదీ ప్రభుత్వ హయాంలో సామాన్యుల జీవితాలు ద్రవ్యోల్బణం, అప్పుల్లో చిక్కుకుపోయాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. కూరగాయలు, పండ్లు, పప్పులు, వంట నూనె, పాలు, పిండి వంటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల భారంతో పేద, మధ్యతరగతి ప్రజల నడుము విరిగిపోతోందని అన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్ "ఘాతకం"

నాలుగు నెలల "గర్భవతి" ని హతమార్చిన భర్త నరేందర్

భార్యను చంపి గోనె సంచిలో మూటగట్టిన భర్త నరేందర్

నిందితుడు తండ్రి సహకారంతో మృతదేహాన్ని భద్రాచలం తరలింపు

భద్రాచలం వంతెన పై నుంచి మృతదేహాన్ని పడేసిన భర్త , మామ

గజ ఈతగాళ్లతో గాలింపు, బూర్గంపాడు సమీపంలో లభ్యమైన మృతదేహం

త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన ఏఆర్ కానిస్టేబుల్ నరేందర్

భద్రాచలం, నవంబర్ 6 (ప్రజా జ్యోతి): కుటుంబ కలహాలు, అనుమానిత వేధింపుల నేపథ్యంలో ఓ ఏఆర్ కానిస్టేబుల్ 4 నెలలు గర్భవతి అయిన తన భార్యను



హతమార్చి గోనె సంచిలో మూట కట్టి భద్రాచలం గోదావరి నదిలో పడేసిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.... కొత్తగూడెం పట్టణానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ నరేందర్ గత రెండు రోజుల క్రితం తన భార్య భవాని ని 4 నెలలు గర్భవతి అని చూడకుండా, మృగంలా ప్రవర్తించి హత మార్చాడు. ఎవరికి అనుమానం రాకుండా తండ్రి సహకారంతో గోను సంచిలో మూటకట్టి కొత్తగూడెం నుండి ద్విచక్ర వాహనంపై తీసుకొచ్చి భద్రాచలం గోదావరి వంతెన 25వ పిల్లర్ వద్ద నుంచి నదిలో పడేసినట్లు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసుల వద్ద నిందితుడు ఏఆర్ కానిస్టేబుల్ నరేంద్ర పోలీసుల వద్ద తెలిపాడు. వెంటనే అప్రమత్తమైన త్రీ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి గురువారం రాత్రి భద్రాచలం చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించినట్లు తెలుస్తుంది. అనంతరం శుక్రవారం ఉదయం భద్రాచలం స్థానిక గజ ఈతగాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మృతదేహం బూర్గంపాడు సమీపంలో లభ్యమైనట్లు తెలుస్తుంది. పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం



ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు తెలుస్తుంది. కాగా కొత్తగూడెం త్రీ టౌన్ సిఐ ఇంద్రసేన రెడ్డి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఈ



ఘటనలో ఏఆర్ కానిస్టేబుల్ నరేందర్ తన భార్యను తానే హతమార్చినట్లు నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలుస్తుంది.

చావుకు దారి తీసిన "ఇన్‌స్టాగ్రామ్ ప్రేమ" వివాహం

భవాని, నరేందర్‌లకు రెండేళ్ల క్రితం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడినట్లు తెలుస్తుంది. అది ప్రేమగా మారడంతో గుడిలో వివాహం చేసుకున్నట్లు సమాచారం. ఎనిమిది నెలల క్రితం భవాని మగబిడ్డకు జన్మనివ్వగా, పుట్టిన రెండు నెలలకే ఆ శిశువు మరణించినట్లు తెలిసింది. బిడ్డను కోల్పోయిన విషాదంలో ఉన్న భవానిని భర్త ఓదార్చాల్సింది పోయి మానసికంగా, శారీరకంగా వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వేధింపులపై భవాని గతంలో తన భర్త నుండి తనకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె 4 నెలల గర్భవతి, అయినప్పటికీ భర్త మృగంలా మారి ఆమెను హత మార్చాడు.

ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పా టు నిర్ణయం హర్షణీయం

గిరిజనుల హక్కుల పరిరక్ష ణకు ప్రత్యేక కమిషన్ అవ సరం

మాజీ ఎంపీ రాజ్ గోండు సే వాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 6,(ప్రజా జ్యోతి): తెలంగాణలో గిరిజనుల హ క్కుల పరిరక్షణ, స్వయం ప్ర తిపత్తి కోసం ప్రత్యేక ఎస్టీ క మిషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చ డం పట్ల గిరిజనుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పా టు తర్వాత తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ జెయింట్ గా కమిషన్ ఏ ర్పాటు చేసింది. ఇంత వర కు జెయింట్ గానే కొన సా గింది. అయితే తాజాగా గు రువారం జరిగిన మంత్రి వర్గ సమావేశం లో ఎస్సీ, ఎస్టీ కమీషన్ లను వేర్వేరు గా ఏర్పాటు చేయాలని నిర్ణ యం తీసుకుంది. ఇక తెలం గాణ రాష్ట్రంలో ప్రత్యేక ఎ స్టీ కమీషన్ ఏర్పాటు కా నుంది. దీంతో గిరిజన సం ఘాలు హర్షం వ్యక్తం చేస్తు న్నాయి. మాజీ ఎంపీ, రాజ్ గోండు సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూ రావు, ప్రధాన కార్యదర్శి మంగం విషం రావు హర్షం వ్యక్తం చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని రాజ్ గోండు సే వాసమితి స్వాగతిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణలో గిరిజనుల సమస్యల పరి ష్కారం, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సంక్షే మం కోసం ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయా లని తాము గతం నుంచే ప్ర భుత్వాన్ని కోరుతున్నట్లు పే ర్కొన్నారు. రాష్ట్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణ యం ఆదివాసుల హక్కుల పరిరక్షణకు దోహదపడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వయం ప్రతిపత్తి, షెడ్యూల్ ఏరియాల్లో ఆది వాసుల సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని ఆదివాసీ, గిరిజన సమాజం ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటు న్న భూమి, విద్య, ఉద్యోగ, వైద్యం, పోడు భూములు, అటవీ హక్కులు, రాజ్యాంగ పరమైన హక్కులు, సంక్షేమ పథకాల



అమలులోని సమ స్యల పరిష్కారానికి ఎస్టీ క మిషన్ ఉపయోగపడుతుం దని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆది మ గిరిజన తెగలు ఎదు ర్కొంటున్న సమస్యలపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సా రించాలని కోరారు.

ఎస్టీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించాలి:

గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలు, హక్కుల ఉల్లంఘనలు, వివక్ష, ప్రభు త్వ పథకాల అమలులోని లోపాలను పరిశీలించి బాధి తులకు న్యాయం అందిం చే లా ఎస్టీ కమిషన్ పని చేసే విదంగా చట్టబద్ధత కల్పిం చాలని వారు కోరారు. ప్రభు త్వం నియమించే కమిషన్ కు తగిన చట్టబద్ధమైన అధి కారాలు, స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలని, అవసరమైన సిబ్బందిని నియమించి ని ధులు కేటాయించాలని సూ చించారు. ముఖ్యంగా అట వీ అధికారులు, సిబ్బంది వే ధింపులతో అడవులను న మ్ముకుని జీవిస్తున్న ఆదిమ గిరిజనులు అనేక ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని తె లిపారు. ఆదివాసీ గిరిజను లకు ఇబ్బందికరంగా ఉన్న జీవో 49ను రద్దు చేస్తూ వి ధాన నిర్ణయం తీసుకోవాల ని కోరారు.

సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు:

గిరిజనుల చిరకాల ఆకాం క్షకు సానుకూలంగా స్పందిం చిన తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వానికి, ముఖ్యంగా ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రా ష్ట్ర మంత్రిమండలికి రాజ్ గోండు సేవాసమితి తరఫున సోయం బాపూరావు, మం గం విషం రావు కృతజ్ఞతలు తెలిపారు.

4 లేన్ల భారీ స్టీల్ ఆర్ఓబీ

మొదటిపేజీ తరువాయి..

వాహనాల ప్రయాణానికి తక్కువ అంతరాయం కలిగే అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులో గుల్మోహార్ జంక్షన్ వైపు నుంచి రెండు లేన్ల అప్‌ర్యాంప్‌ను కూడా నిర్మించనున్నారు. ప్రాజెక్టు రూపకల్పనలో మరో కీలక మార్పు చేశారు. హైదరాబాద్ యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (హెచ్‌యూఎంటీఏ)తో చర్చల తర్వాత గచ్చిబౌలి–బీహెచ్‌ఈఎల్ వైపు వెళ్లే రహదారిని గుల్మోహార్ పార్క్ జంక్షన్ దాటి పొడిగించేలా బ్లూప్రింట్‌ను సవరించారు. దీనివల్ల గచ్చిబౌలి నుంచి బీహెచ్‌ఈఎల్ వైపు వెళ్లే వాహనాలు నేరుగా ప్రయాణించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం వాహనాల రద్దీతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నల్లగండ్ల ఆర్ఓబీపై ఒత్తిడి కూడా తగ్గనుంది. మరోవైపు.. శేరిలింగంపల్లి ఆర్ఓబీ నుంచి బీహెచ్‌ఈఎల్ వైపు వెళ్లే మార్గంలో తరానగర్ సమీపంలో ట్రాఫిక్ సమస్యను అధికారులు గుర్తించారు. ప్రస్తుతం 60 నుంచి 80 అడుగుల వెడల్పు ఉన్న ఈ రహదారిని ఆమోదించిన రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రకారం 100 అడుగులకు విస్తరించాల్సి ఉంది. ఈ అవసరాలను పరిగణనలోకి తీసుకుని గచ్చిబౌలి వైపు నుంచి వచ్చే 2 లేన్ల అప్‌ర్యాంప్‌ను కూడా పొడిగించేలా అంచనాలను సవరించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల ముఖ్యంగా తెల్లాపూర్ ప్రాంత ప్రజలకు పెద్ద ప్రయోజనం కలగనుంది. గత కొన్నేళ్లుగా వేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్‌లో నివాస సముదాయాలు పెరుగుతుండటంతో గచ్చిబౌలి, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య కూడా అధికమైంది. అయితే లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని అండర్‌పాస్ (ఆర్‌యూబీ) వద్ద నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు అండర్‌పాస్‌లోకి నీరు చేరి రాకపోకలు నిలిచిపోతున్నాయి.



దీంతో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోంది. రైల్వే ట్రాక్ దాటేందుకే అదనంగా 15 నుంచి 20 నిమిషాల సమయం వృథా అవుతోందని స్థానికులు వాపోతున్నారు. కొత్త ఆర్ఓబీ అందుబాటులోకి వస్తే వర్షపు నీటితో అండర్‌పాస్ మూసుకుపోయే సమస్య నుంచి ఉపశమనం లభించనుంది. జంక్షన్ల అభివృద్ధితో కలిపి ఈ ప్రాజెక్టుకు రూ.308 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో ఆర్ఓబీ నిర్మాణ పనులకు సంబంధించి హెచ్‌ఈఎస్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు రూ.133.36 కోట్లతో టెండర్ ఆమోదించినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టు పూర్తయితే లింగంపల్లి, తెల్లాపూర్, నల్లగండ్ల, గచ్చిబౌలి, బీహెచ్‌ఈఎల్ ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, స్థానిక నివాసితులకు ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు పశ్చిమ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ తగ్గేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

ఓటర్ల జాబితాలో పేరు రాని వారికి మరో ఛాన్స్

మొదటిపేజీ తరువాయి..

చేర్చుకునేందుకు మరో అవకాశం ఇచ్చింది. తుది ఓటర్ల జాబితాలో నమోదు చేసుకునే అవకాశాన్ని అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా కోల్పోకుండా చూడాలని అదే సమయంలో డూప్లికేట్ ఓట్లు చేరకుండా పకడ్బందీ పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయా రాష్ట్రాల ఎన్నికల అధికారులను కమిషన్ ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా ఢిల్లీ, మహారాష్ట్ర, హరియాణా, ఝార్ఖండ్, నాగాలాండ్ మొత్తం ఏడు రాష్ట్రాల్లోని ఓటర్లకు ఈ నిర్ణయం వర్తిస్తుందని ప్రకటించింది. గతంలో ఈ రాష్ట్రాల్లోని ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసినప్పటికీ, అవి తిరిగి సకాలంలో అందకపోవడం వల్ల వారి పేర్లు ముసాయిదా జాబితా నుంచి తొలగించారు. అయితే, అలాంటి వారందరికీ తుది ఓటర్ల జాబితాలో చోటు కల్పించేలా సదుపాయాలు చేయాలని ఈసీ తాజా ఆదేశాలు జారీ చేసింది. జాబితాలో లేని ఓటర్లను గుర్తించి, వారిని తిరిగి చేర్చుకునే ప్రక్రియలో భాగంగా బూత్ వారీగా సేకరించిన ఓటర్ల లిస్టులను, వారు జాబితాలో లేకపోవడానికి గల ప్రాథమిక కారణాలతో సహా ఆయా పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శిస్తారు. అంతేకాకుండా, ఈ జాబితాలను ఆయా రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల అధికారిక వెబ్‌సైట్లలో కూడా అప్‌లోడ్ చేయనున్నారు. తొలగించిన ఓటర్లకు కొత్త ఎన్యూమరేషన్ పత్రాలను అందించాలని, అలాగే బూత్ స్థాయి అధికారుల ద్వారా, ఇంటింటికీ వెళ్లి, వాట్సాప్, ఈ-మెయిల్, నామీ ద్వారా సాధ్యమైనంత వరకు అన్ని ప్రయత్నాలు చేసి వారిని సంప్రదించాలని కమిషన్ అధికారులను ఆదేశించింది. ఒకవేళ ఓటర్లు తమ పాత నివాసంలోనే ఉంటూ, కేవలం ఫారం అందకపోవడం వల్ల పేరు పోతే, వారు నింపిన ఎన్యూమరేషన్ ఫారంతో పాటు, గతంలో ఎందుకు సమర్పించలేకపోయామో తెలియజేస్తూ ఒక లేఖ (స్టేట్‌మెంట్) ఇస్తే సరిపోతుంది. అదేవిధంగా, రాష్ట్రంలోనే వేరే ప్రాంతానికి ఇల్లు మారిన వారు అడ్రస్ మార్పు కోసం ప్రత్యేకంగా ఫారం-8 నింపాల్సిన అవసరం లేదు. ఎన్యూమరేషన్ ఫారంతో పాటు తమ కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గం వివరాలు, అడ్రస్ ప్రూఫ్ తప్పనిసరిగా సమర్పించాలి. ఇక, ఇల్లు లేని నిరాశ్రయులైన ఓటర్ల వద్ద ఎలాంటి చిరునామా పత్రాలు లేనట్లయితే, బూత్ స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో జరిపే పరిశీలన నివేదికనే నివాస ధ్రువీకరణ పత్రంగా అంగీకరిస్తారు. ఈ అప్లికేషన్లన్నింటినీ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారని ఈసీ పేర్కొంది. మరోవైపు, ఈసీ నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ స్పందిచారు. ఈసీ నిర్ణయాన్ని 'యూ-టర్న్'గా అభివర్ణించారు. ఓటు చోరీకి ఎస్ఐఆర్ సరికొత్త రూపమని, ఇప్పుడు ఆ దొంగ పట్టుబడటంతో, ఈసీఐ, ప్రధాని-హోం మంత్రి ద్వయం తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాగా, ఎస్ఐఆర్ ప్రక్రియపై గత కొద్దిరోజులుగా ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ, దాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. బీజేపీ ఆదేశాల మేరకు కోట్లాది మంది అర్హులైన పౌరుల పేర్లను ఓటర్ల జాబితాల నుంచి ఈసీ తొలగిస్తోందని ఆరోపించాయి. అయితే, ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు ఈసీ గట్టిగానే బదలిచ్చింది. ఎస్ఐఆర్ ప్రక్రియను సుప్రీంకోర్టు కూడా ధ్రువీకరించిందని, చట్టబద్ధంగానే ఈ ప్రక్రియ జరుగుతోందని ఎన్నికల సంఘం తన చర్యలను సమర్థించుకుంది.

సోకులకు నిధులుంటాయి..

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్‌ను ప్రశ్నించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.రేవంత్ తెచ్చిన కరువని ఆరోపించారు. దేవాదులలో ఎన్ని గంటలు మోటార్లు నడిపారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ నీళ్లు విడిచిపెడితే చంద్రబాబు ఆ నీళ్లను వినియోగించుకున్నారని విమర్శించారు. రైతు భరోసా పడ్డట్టు ఫేక్ మెసేజులు పంపిన రేవంత్ రెడ్డి ఫేక్ మెసేజ్, ఫేక్ మాటలకు కేరాఫ్‌గా మారారని దుయ్యబట్టారు. ఫేక్ మెసేజ్ లు పంపిన వారిని గుర్తించి అరెస్ట్ చేయాలని కోరారు. సీఎం రేవంత్ కు ప్రజలు హోలిడే ఇచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని జోస్యం చెప్పారు. కరువును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని, కరువు మండలాల ప్రకటనలో ఇష్టరాజ్యాంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట కరువు మండలాల ప్రకటన చేయలేదని విమర్శించారు. రేవంత్ పాలనకు సున్నా మార్కులు ఇవ్వొచ్చని అన్నారు.కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటలు కరెంట్ వస్తే రేవంత్ వచ్చాక 12 గంటల కరెంట్ కూడా ఇవ్వలేదని వెల్లడించారు. మెదక్ జిల్లా అంటేనే సీఎం రేవంత్ కి చిన్న చూపని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో సింగూరు ప్రాజెక్టులో తాగునీటి సమస్య ఏర్పడిందని,సంగారెడ్డి జిల్లాలో కేంద్ర సంస్థలకు నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదని, బీరు కంపెనీలకు మాత్రం దర్జాగా నీళ్లు ఇస్తున్నారని మండిపడ్డారు. నిన్నటి క్యాబినెట్‌లో రైతు అంశాలపై చర్చిస్తారని అనుకున్నామని,, గ్లోబల్ సమ్మిట్, ఫ్యూచర్ సిటీ పై దృష్టి సారించి రైతులను విస్మరించారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక బోర్, మోటార్ వేయిద్దామంటే ఒక ఎమ్మెల్యే దగ్గర, కలెక్టర్ దగ్గర రూపాయి నిధి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల సింగూరును ఖాళీ చేసి ఎండబెట్టారని ఆరోపించారు. వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలవుతున్నా కనీసం ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని హరీశ్ రావు ఎదుట వాపోయారు. రైతుబంధు పథకం కింద పూర్తిస్థాయిలో సాయం అందలేదని, కేవలం ఒక్క ఎకరానికే డబ్బులు వేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతు రుణమాఫీ కూడా బోగస్ అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామంలో పది మందిలో కనీసం ఒక్కరికైనా రుణమాఫీ కాలేదని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ ఇతగబచ్చిన హామీలను నమ్మి మోసపోయామని, మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే తమ కష్టాలు తీరుతాయని హరీశ్ రావు వద్ద పేర్కొన్నట్లు బీఆర్ఎస్ వెల్లడించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు రైతులకు ధైర్యం చెప్పారు. రైతులు అధైర్యపడవద్దని, రానున్న రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి మెడలు వంచి రైతుల సమస్యలను పరిష్కరించేలా పోరాడతామని భరోసా ఇచ్చారు. ఎండిపోయిన ప్రతి ఎకరానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రైతుబంధు నిధులను విడుదల చేయడంతోపాటు రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హరీశ్ రావు స్పష్టం చేశారు.

దీపావళి కానుకలతోనూ కాలుష్యం పెరుగుతోంది..

న్యూఢిల్లీ, నవంబర్ 06(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుతున్న వేళ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీపావళి సందర్భంగా కానుకలు ఇచ్చిపుచ్చుకునే సంప్రదాయం కూడా వాహన కాలుష్యానికి కారణమవుతోందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. ఏటా కాలుష్య సమస్యను ఎదుర్కొంటున్న ఢిల్లీలో పరిస్థితులు మారాలంటే ప్రజల ఆలోచనా విధానం, జీవనశైలిలో మార్పు రావాలని సూచించారు. ముఖ్యంగా సంపన్నులు దీపావళి కానుకల సంప్రదాయాన్ని సామాజిక హోదా, ప్రతిష్ఠకు చిహ్నంగా మార్చేశారని వ్యాఖ్యానించారు. ఢిల్లీ కాలుష్యంపై శుక్రవారం విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. కానుకలు ఇచ్చిపుచ్చుకునే సంస్కృతి వల్ల వాహనాల రాకపోకలు పెరిగి కాలుష్యం ఎక్కువవుతోందని పేర్కొన్నారు. మన అసలైన సంప్రదాయం ఏమిటో, ఏ పద్ధతులు పాటించాలో ప్రజలు గుర్తించాలని అన్నారు. దీపావళి కానుకల పంపిణీని తగ్గించడం కూడా కాలుష్య నియంత్రణకు అవసరమైన సాంస్కృతిక మార్పుల్లో భాగమని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఢిల్లీలో గాలి నాణ్యత మరింత దిగజారింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) గణాంకాల ప్రకారం శుక్రవారం నగర సగటు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 389గా నమోదైంది. పలు ప్రాంతాల్లో ఇది 400 దాటింది. దీంతో గాలి నాణ్యత తీవ్ర కేటగిరీకి చేరువైంది. దీపావళి నవంబర్ 8న జరగనున్న నేపథ్యంలో మార్కెట్లు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోతున్నాయి. పండుగ కానుకల కొనుగోళ్లు, పంపిణీతో వాహనాల రద్దీ పెరుగుతోందని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలోకి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వాహనాలు వస్తుండటంతో వాటి కాలుష్య ఉద్గారాలను పర్యవేక్షించడం కష్టమవుతోందని సీజేఐ పేర్కొన్నారు. ఒక వాహనం కేవలం రెండు గంటల పాటు నగరంలో తిరిగినా కాలుష్యానికి కారణమవుతుందని అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967